ఫోన్ : 564397 & 564398
తంతి : BAPALALCO

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment – హైదరాబాదు – బుధవారం – 21-5-1986 – సంపుటం : 73 – సంచిక : 48 – పుటలు : 8 – వెల : 70 పైసలు – ★ HYDERABAD EDITION



రాజీవ్ హత్య కుట్రకేసులో భారత హైకమిషన్ పాత్ర?

లండన్, మే 20

గత అక్టోబరులో ఇక్కడ భారత ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని హత్య చేయడానికి కుట్రపన్నిన నలుగురు తీవ్రవాదులకు భారత హైకమిషన్ వర్గాల ద్వారా శ్రీ రాజీవ్ పర్యటనరహస్యవివరాలు తెలిశాయని "సైన్స్" పత్రిక వెల్లడించింది. ఆ నలుగురు తీవ్రవాదులమీద ప్రస్తుతం ఇక్కడ విచారణ జరుగుతోంది.

తీవ్రవాదులు శ్రీరాజీవ్‌ను హత్యచేస్తే 60వేల పౌండ్లు ఇస్తామంటూ ఇద్దరు పోలీసులను తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేశారని కేసు విచారణలో వున్న లీసెస్టర్ మెజిస్ట్రేటు కోర్టుకు వివేదించాడు. తీవ్రవాదులమీద కేసు విచారణ ఈ కోర్టులో సోమవారం ప్రారంభమైంది. తమ ఇద్దరు బ్రిటిష్ పోలీసులు బరిష్ రివల్యూషన్ ఆర్మీకి చెందిన వారమని చెప్పుకుంటే తీవ్రవాదులు నమ్మి మోసపోయారు.

నలుగురు తీవ్రవాదులు జర్నైల్‌సింగ్ దవ్వాలా మహేందర్‌సింగ్, వర్మాల్సింగ్, మర్వాహా, హర్మీందర్‌సింగ్ రాయ్‌లమీద ఇద్దరు పోలీసుల సహాయంతో శ్రీ రాజీవ్ గాంధీ హత్యకు కుట్ర పన్నినట్లు కేసు నమోదు చేశారు.

భారత్ దిగ్భ్రాంతి

శ్రీ రాజీవ్‌గాంధీ పర్యటన వివరాలు భారత్ హైకమిషన్ ద్వారా తీవ్రవాదులకు అందినట్లు కేసులో ఆరోపించిన విషయాన్ని బ్రిటిషు ప్రభుత్వం న్యూఢిల్లీకి తెలుపనందుకు భారత ప్రభుత్వ విదేశీవ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఆశ్చర్యం వ్యక్తంచేశారు.

పంజాబ్‌లో మరో ఇద్దరి వధ

చండీగఢ్, మే 20

గుర్దాస్‌పూర్‌జిల్లాలో తీవ్రవాదులు సోమవారంనాడు ఐదిమందులను చంపిన విషయం తెలిసిందే

వేలం నోటీసు

తేది. 31-5-1986

నందిని ఫైనాన్స్ ప్రైవేట్ లిమి.

నం. 6-3-665/8/1, కంగుట్టి. హైదరాబాదు-4. ఫోన్ నం. 223633

లారీ నం. ATK 275

లోన్ లేకాండ్ మోడల్ 1981

మ్యూటర్ నం. ABY 2571

మోడల్ 1982.

మోటార్ సైకిల్ నం. ADL 3134

మోడల్ 1977

పైన తనవరలిన వాహనములు మంచి కండిషన్‌లో వున్నవి. వేలము 31-5-86 నాడు 2 గం.లకు పైన వివరించిన విధి నామాలో జరుగును. తమకు ఎవరైన అసక్తి గల వారు వేలంలో పాల్గొనగలరు. వివరాలకు పైన వివరించిన విధినామాకు వచ్చి సంప్రదింపగలరు.

నందిని ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్,

ఎ. రామిరెడ్డి,

మేనేజింగ్ డైరెక్టర్.

పోయిన విగ్రహంతోసహా దొంగలు పట్టివేత

బొంబాయి, మే 20

ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తిలో గల ఒక దేవాలయం నుండి వజ్ర విగ్రహాన్ని దొంగిలించిన నేరారోపణపై బొంబాయి రైల్వే పోలీసులు ఆంధ్రలోని కడప జిల్లాకు చెందిన యువకులను నిర్బంధించారు.

రవికుమార్ వెంకటనారాయణరెడ్డి (22) జయచంద్ర వెంకటనారాయణ రెడ్డి (24)లు గత నెలలో ఒక పెట్టెతో హైదరాబాదు మెయిలులో బొంబాయిలోని విక్టోరియా టెర్మినస్ రైల్వేస్టేషన్ వద్ద ఎక్కుతూండగా పోలీసులకు అనుమానం వచ్చి వేసిన ప్రశ్నలకు వారినుండి సరైన సమాధానం రాలేదు.

అలవంతంగా ఆ పెట్టెను తెరవి దానిలో బంగారుపూత వేయబడి 2060 ఎత్తు 12.5 గ్రా బరువుగలదు 50000 విలువైన విగ్రహంవట్టబడింది, వైర్‌లెస్ ద్వారా అందజేసిన సమాచారం వల్ల ఆంధ్రప్రదేశ్ పోలీసులు బొంబాయి వచ్చి 1984 సెప్టెంబరులో తమవద్ద నమోదైన దొంగతనం కేసుకు సంబంధించిన విగ్రహమని దాని గుర్తించారు.

ఆ యిద్దరు దుండగులను విగ్రహాన్ని ఆంధ్ర పోలీసుల స్వాధీనం చేశారు.

నేపాల్ మాజీ ప్రధాని శ్రీ చంద్ ఎన్నిక

ఖాట్మండు, మే 18:

నేపాల్ మాజీ ప్రధాని శ్రీ లోకేంద్ర బహదూర్‌చంద్ రైతాడి నియోజక స్థానంనుంచి జాతీయ పంచాయత్‌కు ఎన్నికయ్యారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు మార్చి 20 న శ్రీ చంద్ తమ సీటుకు రాజీనామా చేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. విల్సన్ రాసిన పుస్తకాన్ని గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్‌జోషి రాజ్‌భవన్‌లో ఆవిష్కరిస్తున్న దృశ్యం.

యువతి సజీవ ఖననం: విద్యార్థి విపరీత బుద్ధి

బోస్టన్, మే 20:

ఒక యువకుడు తన పెరడులో తన స్నేహితురాలిని కొట్టి ఆ తర్వాత ఆమె వణీవంగా వుండగానే ఖననం చేసినట్టు అరోపణరాగా ఆమెను పోలీసులు వెలికితీసి చూస్తే అప్పటికి 10 నిమిషాలు గోతిలో పూడ్చి పెట్టబడి వున్నా ఆమెలో ప్రాణం వున్నట్టు తమగొన్నారు. కాని ఆమెను ఆస్పత్రికి తరలిస్తూ వుండగా దారిలోనే ప్రాణాలు కోల్పోయింది.

ఆ యువకుడిపై హత్యకేసు నమోదు జేసి కోర్టులో కేసు పెట్టారు.

ఆమె వున్నారో అనేక కోర్టులనుండి విరిగివున్నట్లు తమగొన్నారు. పీసా మాస్లిత అనే ఆ యువతి వయస్సు 20 రిలర్డ్ ప్రీబర్గ్ అనే యీ దుండగుడి పాల్పడిన విద్యార్థి వయస్సు 21.

అర్జి యీ ఎంబిలుకికి జామీను నిరాకరించి విచారణంలో వుండటకు ఆదేశించాడు. అతని మానసికత్వ సంబంధమైన అనుమానాలను పరీక్షించబడుటకు కూడా న్యాయమూర్తి ఆదేశించాడు.

రాజీవ్ హత్య కుట్ర: విచారణ ప్రారంభం

లండన్, మే 20

గత అక్టోబర్‌లో భారత ప్రధాని శ్రీ రాజీవ్ పర్యటన సందర్భంగా ఆయన హత్య చేయటానికి కుట్రపన్నిన నలుగురు నిందితులపై లీసెస్టర్‌లో విచారణ ప్రారంభమైంది.

లీసెస్టర్ నివాసి జర్నైల్ సింగ్ రాణా, సుఖ్వీందర్ సింగ్ గిల్, పరమజిత్ సింగ్ మాత్వా, హర్మీందర్ సింగ్ రాయ్‌ల పై హత్యకుట్ర ఆరోపణలున్నాయి.

ఇద్దరు పోలీసులు తాము శ్రీరాజీవ్‌ను హత్యచేస్తామని చెప్పి వీరిని వలలో వేసి కొనటంతో యీ కుట్ర బయటపడింది.

నిషేధితమైన బరిష్ రిపబ్లికన్ ఆర్మీ సభ్యులమని చెప్పుకున్న యీ పోలీసులు శ్రీ రాజీవ్‌ను హత్య చేయటానికి 60 వేల పౌండ్లు కోరారు. తరువాత వారు 100 వేల పౌండ్లు కోరారు. దానితో రాణా మొత్తాన్ని హిరాణన్ దూపంలో యిస్తామని చెప్పారని ప్రాసిక్యూషన్ ఆరోపించింది.

శ్రీ రాజీవ్ లండన్ పర్యటనకు మూడు రోజులముందు అక్టోబర్ 11వ తేదీన యీ నలుగురిని అరెస్టు చేశారు. వీరి పై విచారణ తెలియవలసి ఉంది.

ఆత్మకూరు అగ్నిప్రమాద బాధితులకు ప్రధానిసాయం

పాట్నా, మే 20 :

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లాలో ఉన్న ఆత్మకూర్‌లో ఇటీవల అగ్నిప్రమాదానికి గురయిన 120 కుటుంబాలకు ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ రు. 60 వేల ఆర్థికసహాయాన్ని మంజూరుచేశారు.

బీహార్ గవర్నర్ శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యచేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని ప్రధాని జాతీయ సహాయనిధి నుంచి ఈమొత్తాన్ని మంజూరు చేశారు.

మునిసిపల్ ఇంజనీరు మృతి

కదిరి, మే 20:

స్థానిక మునిసిపల్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ బషీర్‌హుసేన్ గుండెపోటుతో కాదిపట్రిలో తనివిపోయారు. మునిసిపల్ సిబ్బంది ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. (కం)

యూనిపారంలకు టెండర్లు కోరటం అన్యాయం

అనంతపురం, మే 20

పాఠశాల విద్యార్థుల యూనిఫారంల కోసం టెండర్లు పిలవటం కోఆపరేటివ్ రాష్ట్ర హ్యాండ్‌లూమ్ వర్కర్స్ సంఘ కార్యనిర్వహణాధ్యక్షుడు శ్రీ బిట్టా రాజగోపాల్ వివరించారు.

1, 2 తరగతుల బాలబాలికల యూనిఫారంల నిమిత్తం 36 లక్షల అడుగుల కోసం, 30 లక్షల మీటర్ల వస్త్రం కోసం టెండర్లు పిలిచారని ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని సహకార సూలు మిల్లులలో 8 కోట్లు విలువైన సూలు దారం గోదాములలో నిలవ వుండిపోయిందని ఆయన అన్నారు. గుంటకల్లు సహకార సూలుమిల్లు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొని వత్తి కొనుగోలు శక్తికోల్పోయింది. 1500 మంది కార్మికులకు లే ఆఫ్ ప్రకటించి రోజుకు 40 వేల నష్టానికి గురవుతోందని ఆయన వివరించారు.

పరిశ్రమ మూత పడకుండా వుండటానికిగాను కొంత సూలును ఆప్కో సంస్థకు, కొంత అంతర్గాం సహకార సేవా మిల్లుకు సరఫరా చేయించాలని శ్రీ రాజగోపాల్ కోరారు.

కరీంనగర్ జిల్లా అంతర్గాం సహకార సేవామిల్లు మూతపడింది. దాదాపు 300 మంది బర్మా కాందిశీకులైన కార్మికులు బజారు పాలైనారని ఆయన తెలిపారు.

పాఠశాల విద్యార్థుల యూనిఫారంల తుత్పత్తిని అంతర్గాం మిల్లుకు ఒప్పగించి తగిన తర్ఫీదుతోటాలని శ్రీరాజగోపాల్ ముఖ్యమంత్రి శ్రీ రామారావుకు విజ్ఞప్తి చేశారు.

చెర్నోబిల్ ప్రమాదం: లక్షమందిపై అణు ధార్మిక ప్రభావం

లాస్‌ఏంజిల్స్, మే 20

చెర్నోబిల్ అణువిద్యుత్ కేంద్రంలో సంభవించిన ప్రమాదం కారణంగా అణు ధార్మికశక్తికి గురై దీర్ఘకాలం బాధలకు గురిఅయ్యే రష్యన్‌ల సంఖ్య అడుగుపైగా వుంటుందని అమెరికన్ నిపుణుడు రాబర్ట్ గేల్ అన్నాడు.

ఏప్రిల్ 26న సంభవించిన ప్రమాదంలో దాదాపు 300మంది రేడియేషన్‌కు తగినంతగా గురిఅయ్యారని వారిలో 11మంది తీవ్రరీతి తనివిపోయారని ఆయన అన్నాడు.

ఎముకల నిపుణుడుగా ప్రసిద్ధి చెందిన డా॥ గేల్ రష్యాలో కొంతమందికి చికిత్స చేయటంలో సాయపడి యిక్కడికి తిరిగి వచ్చాడు. ప్రమాదకారణంగా వెలువడిన అణుధార్మిక శక్తిప్రభావానికి గురి అయిన వారి సంఖ్య 50 వేలనుంచి లక్ష దాకా వుండవచ్చని ఆయన అన్నాడు.

వీరందరిపైనా అణుధార్మికశక్తి ప్రభావం కొంతకాలమాన బయటపడి దీర్ఘకాలం పాటు వారిని బాధింపగలదని డా॥ గేల్ అన్నాడు.

డా॥ గేల్ అమెరికా తిరిగి వచ్చిన తరువాత వెల్లడించిన అభిప్రాయాలు ఆయన మాస్కోలో వుండగా వెల్లడించిన అభిప్రాయాలకువిన్నంగావున్నాయి.

ప్రమాద స్థలానికి 30 కిలోమీటర్ల పరిధికి అవల వున్నవారిపై అణుధార్మిక శక్తి ప్రభావం ప్రసరించటం చాలా అరుదైన విషయమని డా॥ గేల్ మాస్కోలో వుండగా అన్నాడు.

నిజాంకాలంనాటి మరుగుదొడ్డి

యూఖుల్‌పురా, మే 20

ఈడీఐఆర్ ఎస్టేట్‌లో నిజాంకాలంనాటి మరుగుదొడ్డిని మళ్లీ కొత్తగా నిర్మించకపోవడంతో అది అధ్వాన్నంగా తయారై స్థానిక ప్రజలకు ఎన్నో ఇబ్బందులు కల్గిస్తోంది. అప్పట్లో ప్రైవేటేతరు లేని కారణాన మలాన్ని ఎత్తటే కష్టపడు తీసేసి శుభ్రపరిచే పద్ధతి కొనసాగుతుండేది.

ఇప్పటికీ ఆ ఎస్టేట్‌లో అదే పద్ధతి కొనసాగుతున్నది.

అప్పటివలె కాక ప్రస్తుతం మునిసిపల్ కాలువవారు 15 రోజులకు వచ్చి మలాన్ని తీసి ఆ మరుగుదొడ్డి పెద్దపెనకబాగంలో వేస్తున్నారు. ప్రస్తుతం అది కుప్పలుగా పేరుకు పోయింది.

ఇప్పటివరకు ఈ ఎస్టేట్‌లో అండర్ గ్రౌండు డ్రైనేజి లేని కారణాన ఎస్టేట్‌లో అన్ని ఇళ్ళలోని మురికి నీరు రోడ్డుపై పారుతున్నది. ఇదే కాకుండ ఎన్నో మడిగెలు కూడా అద్దెకిచ్చి వారాలు గడించే సొసైటివాడు కనీస కొనకర్యాలు కూడ అందించడం లేక నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని కొందరు కూరగాయలు అమ్ముకునేవారు తమ ఆవేదనను వ్యక్తపరిచారు.

కూరగాయలు విలువ చేసుకోనేందుకు గోదాములు కూడా లేని కారణాన వీరు పడే బాధలు అన్నివిధాలా ఇబ్బందులకు గురి కావలసి వస్తున్నదని, ఇదే కాకుండ ఎన్నో మడిగెలు కూడా అద్దెకిచ్చి వారాలు గడించే సొసైటివాడు కనీస కొనకర్యాలు కూడ అందించడం లేక నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని కొందరు కూరగాయలు అమ్ముకునేవారు తమ ఆవేదనను వ్యక్తపరిచారు. (కం)

ఎ పి పి ఎస్ సి మెయిన్ పరీక్ష

హైదరాబాద్, మే 20:

1985 సంవత్సరం 17న జరిగిన గ్రూప్-2 ఎ ప్రాథమిక పరీక్ష ఆధారంగా మెయిన్ ఎగ్జామినేషన్‌కు సెలక్టయినవారికి రాష్ట్ర సర్వీస్ కమీషన్ దరఖాస్తులు వారి వారి చిరునామాలకు పోస్టు ద్వారా పంపుతుంది. వాటిని పూర్తి చేసి కమీషన్ ఆఫీసుకి జూన్ 30 నాటికి చేరేట్టు పంపాలి. దరఖాస్తులు ఆఫీసు కౌంటరు వద్ద అమ్మబడు. దరఖాస్తులు జూన్ 30లోగా రాకపోతే వాటి అఫీసుకి వచ్చి దరఖాస్తులు కొనుక్కోవాలి. వచ్చినప్పుడు ప్రాథమికపరీక్ష హాలు టిక్కెటు తేవాలి.

300బస్తాల బొగ్గుస్వాధీనం

దేవరకొండ, మే 20:

అక్రమ రవాణా నిమిత్తం ఉద్దేశించిన రూ. 8 వేల విలువైన బొగ్గును స్వాధీనం తీసుకున్నట్లు దేవరకొండ అటవీ క్షేత్రాధికారి శ్రీ ఎం. కనకయ్య తెలిపారు.

కుందంపేట మండలంలోని అటవీ ప్రాంతంలోని కొండలు, లోయలలో చెట్లను కొందరు నరికి, కాల్చి బొగ్గును అక్రమ రవాణా తీస్తున్నారని ఆయన చెప్పారు. (కం)

కమ్యూనిటీ హాలుకు నిధులు

తెలుగు గ్రామీణ క్రాంతి పథకం క్రింద ఉప్పల పాపన్నపల్లి గ్రామంలో కమ్యూనిటీహాలు, కుటుంబాయి పల్లి గ్రామంలో పశువు మందిర నిర్మాణాలకు డి 28 వేలు మంజూరు అయినాయని ధర్మపురం మండల రెవెన్యూ అధికారి శ్రీ వెంకటరెడ్డి తెలిపారు. (వి)

రాజీవ్ హత్య కుట్ర: విచారణ ప్రారంభం

లండన్, మే 20

గత అక్టోబర్‌లో భారత ప్రధాని శ్రీ రాజీవ్ పర్యటన సందర్భంగా ఆయన హత్య చేయటానికి కుట్రపన్నిన నలుగురు నిందితులపై లీసెస్టర్‌లో విచారణ ప్రారంభమైంది.

లీసెస్టర్ నివాసి జర్నైల్ సింగ్ రాణా, సుఖ్వీందర్ సింగ్ గిల్, పరమజిత్ సింగ్ మాత్వా, హర్మీందర్ సింగ్ రాయ్‌ల పై హత్యకుట్ర ఆరోపణలున్నాయి.

ఇద్దరు పోలీసులు తాము శ్రీరాజీవ్‌ను హత్యచేస్తామని చెప్పి వీరిని వలలో వేసి కొనటంతో యీ కుట్ర బయటపడింది.

నిషేధితమైన బరిష్ రిపబ్లికన్ ఆర్మీ సభ్యులమని చెప్పుకున్న యీ పోలీసులు శ్రీ రాజీవ్‌ను హత్య చేయటానికి 60 వేల పౌండ్లు కోరారు. తరువాత వారు 100 వేల పౌండ్లు కోరారు. దానితో రాణా ఆ మొత్తాన్ని హిరాణన్ రూపంలో యిస్తామని చెప్పారని ప్రాసిక్యూషను ఆరోపించింది.

శ్రీ రాజీవ్ లండన్ పర్యటనకు మూడు రోజులముందు అక్టోబర్ 11వ తేదీన యీ నలుగురిని అరెస్టు చేశారు. వీరి పై విచారణ తెలియవలసి ఉంది.



కర్నూలు ఆస్పత్రిలో ప్రారంభోత్సవంలో ముగిసిన కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం.

అగ్రశ్రేణి శాస్త్రజ్ఞులలో అయిదుగురు భారతీయులు

ఇండియాలో జన్మించిన అయిదుగురు శాస్త్రజ్ఞులు 1985 సైన్స్‌పై టెక్నాలజీకి కొత్త విషయాలు కనిపెట్టి పందుంది అగ్రగాములు జాబితాలో చేర్చింది. వీరు శాస్త్రరంగం విప్లవంలో అగ్రగాములు. వీరు మన దేశవ్యవస్థరూపానికి కారకులు. వీరు కొత్తకొత్త విషయాలను కనిపెట్టగల సామర్థ్యంగలవారు అని ఈ పత్రిక రాసింది.

ఈ జాబితాలవి భారతీయుల్లో మొదటి వారు, మొత్తం జాబితాలో మూడవ స్థానంలో ఉన్నవారు నరేంద్ర కర్నార్కర్, ఆయన అమెరికన్ టెలిఫోన్ అండ్ టెలిగ్రాఫ్ (ఎ.టి అండ్ టి)బెల్ లాబొరేటరీ గణిత శాస్త్రజ్ఞుడు, 29 ఏళ్ళ కర్మార్కర్ చాలా సంక్లిష్టమైన లెక్కలను ఇస్తూనున్న పద్ధతుల కన్నా వంద లాదిరెట్ల వేగంతో పరిష్కరించ గల్గే విధానం కనిపెట్టారు, ఇది విజ్ఞానగనమ్మే కళకళ్యం గావిది.

తన మెదడులో మెరిసిన అనేక ఆలోచనల సహాయంతో గణిత శాస్త్రాన్ని ఉపయోగించి ఈ పద్ధతిని కనిపెట్టానని కర్మార్కర్ చెప్పాడు. కర్మార్కర్ తనిపెట్టిన పద్ధతిని ఎ. టి. అండ్ టి బెల్ లాబొరేటరీలో ఇప్పటికే అనుసరిస్తున్నారని ఈ సంస్థ పరిశోధన విభాగం ఉపాధ్యక్షుడు అర్నో పెంజియాస్ చెప్పాడు. ఇది విజయం ఒక విప్లవం అని అయన అన్నాడు.

భారతీయుల జాబితాలో రెండోవాడు. మొత్తం జాబితాలో పదవవాడు 49 ఏళ్ళ జె. కె. అగర్‌వాల్. ఆయన అస్టిన్‌లోని టెక్సాస్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ ఇంజనీరు.

జీవకణాలను కంప్యూటర్ సహాయంతో విశ్లేషించ గలిగినందుకు ఆయనకు ఈ గౌరవం దక్కింది. జీవధాతువుల్ని శీతలీకరించి ఆ తర్వాత అవసరమైనప్పుడు వాడుకునే పద్ధతి ఎర్రకణాలు మొదలైన వాటికి బాగా ఉపయోగపడుతోంది. కాని సంక్లిష్టమైన ఇతర అవయవాలకు ఈవిధానం అందిరావటంలేదు. శీతలీకరణల్లో నష్టమయ్యే జీవకణాలుగూర్చి దీనికి కారణం ఏమిటి అన్న విషయం కనిపెట్టడానికి ఇంతవరకు ఒక పద్ధతి లేదు. మొట్ట మొదటిసారి అగర్‌వాల్ దీన్ని కాలువగా ప్రవహించి ఈ మరుగు దొడ్డి ముందుకు వస్తుంది.

ఈ విషయం దాడివరకు మునిసిపల్ కాలువ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు గత నాల్గు సంవత్సరాలుగా ఎన్నిసార్లు విన్న వించినా లాభం లేకపోయిందని అక్కడ పౌరులు తెలిపారు.

ఇన్చార్జైన అధికారులు మని ప్రారంభించి మన్నట్లయితే త్వరలోనే అంటోళన చేపట్టగలమని స్థానికులు హెచ్చరించారు.

రాళ్ళపల్లి కృష్ణ, ప్రకాశరావు, నరేంద్ర, అగర్వాల్, సుభద్ర— ఇండియాలో జన్మించిన ఈ అయిదుగురు శాస్త్రవేత్తలు—కొత్త విషయాలను కనిపెట్టే 100 మంది అగ్రగాముల జాబితాకెక్కారు... వారి ప్రతిభాసామర్థ్యాలను వివరించే వ్యాసం ఇది—

వద్దతి ప్రకారమైతే కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో నిపుణుడైన వ్యక్తి ఈ సమీకరణాలను తయారుచేయడానికి అడుగుంది ఎవిమిది వారాలు పట్టింది. ప్రకాశరావు, ఇతరులు కనిపెట్టిన పద్ధతివల్ల కొన్ని గంటల్లోనే అవుతుంది.

ఈ జాబితాలో ఉన్న అయిదో శాస్త్రజ్ఞుడు రాళ్ళపల్లి కృష్ణ. ఆయన అడ్వాన్స్‌డ్ మైక్రో డివైస్‌లో పనిచేస్తాడు. ఆయన మరో ఇద్దరితో కలిసి చాలా వేగంగా పనిచేసే కంప్రెషన్ / ఎక్స్‌పాన్షన్ డాటా ప్రాసెసర్ చిప్ తయారుచేశాడు. దీన్ని ఎ ఎం 7370 పి. ఇ. టి. అంటాడు.

ఈ పాదనం పిక్చర్‌లను, వచనాలను వివిధ ఆకారాలను నిలవచేయడానికి ఉపయోగించే పనవద్దతుల్ని ఉపయోగిస్తుంది. కాని వీటిని నిలవచేయడానికి కావాల్సిన సలాన్ని, కాలాన్ని తగ్గిస్తుంది. ఈకొత్త వద్దతి ప్రకారం అవసరమైన సమాచారం నిలవ ఉండనవసరంలేదు.

ఉదాహరణకు స్క్రీన్‌పై చేసిన చేవరులో అకారాలమధ్య ఉండే ఖాళీస్థలాన్ని మిగహాయించి అసమాచారాన్ని నిలవచేస్తుంది. దీనివల్ల నిలవచేయాల్సిన సమాచారం కుంచించుకుపోతుంది. వత్రాలను నిలవ చేసి ఉంచడానికి తక్కువ స్మరణశక్తి తక్కువచోటు అవసరమవుతుంది. కాబట్టి డబ్బుకూడా అదా అవుతుంది. సి. ఇ. పి. వల్ల రాగ్యత్తులనే ఆఫీసు ఇప్పుడే సాకారం తగ్గిస్తుంది.

అయితే మరో ఇద్దరు భారతీయులు కంప్యూటర్ సహాయంతో జీవరీకరించే జీవకణాల్లో మార్పులను కనిపెట్టే వద్దతి కనుగొన్నారు.

సుభద్ర దత్తగుప్త వెస్టింగ్ హౌస్ పరిశోధన అభివృద్ధి విభాగంలో పని చేస్తున్నారు. ఆమె కంప్యూటర్ గుర్తు పెట్టుకోవడానికి పనికివచ్చే పరికరాన్ని కనిపెట్టారు.

ప్రకాశరావు జనరల్ ఎలక్ట్రికల్ కంపెనీలోని పరిశోధన అభివృద్ధి విభాగంలో పనిచేస్తారు. ఆయన మరో ఇద్దరితో కలిసి ఒక ఫ్యాక్టరీ నమూనాను తయారు చేయడానికి కొన్ని వారాలు పట్టేది. జనరల్ ఎలక్ట్రిక్ ఇంజనీర్లు కొత్త కొత్త ఆటోమేటిక్ కర్మాగారాలు ప్రారంభిస్తున్నారు. వీటి నమూనాలను తయారుచేయడానికి వీరికి ఇంతకంటే సులభమైన మార్గం కనిపించలేదు అనిపిస్తోంది. ఈ వద్దతి ప్రకారం ఈ ఫాక్టరీలు ఎలా పనిచేస్తాయో కంప్యూటర్ మీదే తెలుసుకోవచ్చు. పాఠశాలల్లో కూడా దీన్ని ఉపయోగిస్తారు.

పికెట్ నుంచి బెంగుళూరుకు బస్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 20:

సికింద్రాబాద్ పికెట్‌లోని వర్తోత్సవ బస్ స్టేషన్ నుండి రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ఈనెల 21 వతేదీ నుండి బెంగుళూరుకు సూపర్ డీలక్స్ బస్సు నడుపుతుంది.

సికింద్రాబాదులో ఈబస్ రాత్రి 7.30 గంటలకు బయలుదేరి మరునాటి ఉదయం 7-15 గంటలకు బెంగుళూరు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ బస్ బెంగుళూరు రాత్రి 7-30 గంటలకు బయలుదేరి ఆ తర్వాత రోజు ఉదయం 7-15 గంటలకు సికింద్రాబాదు వస్తుంది.

ఈ బస్‌లో బెంగుళూరుకు పెద్దలకు రు 85 లు పిల్లలకు రు 43లు టిక్కెట్టు ధర్జీ వసూలు చేయబడుతుందని రోడ్ రవాణా సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.

సంఘాలు-ఎన్నికలు

అలేరు పట్టణ తాపీమేస్త్రీల సంఘం కార్యవర్గ పక్షాన. అధ్యక్షుడు-పాశికంటి సిద్ధేశ్వర్, ఉపాధ్యక్షుడు-పి. సత్యనారాయణ, కార్యదర్శి-కాందా నరహరి, ఉపకార్యదర్శి: పి. భాస్కర్, కోశాధికారి-విప్ప సత్యనారాయణ (కం)

మాదన్నపేట మండీలో కనీస సౌకర్యాలులేవు

యాఖుత్‌పురా, మే 20

యాఖుత్‌పురా నియోజక వర్గంలోని మాదన్నపేట కూరగాయల మండీలో కనీస కొనకర్యాలు లేక గ్రామాల నుండి కూరగాయలు అమ్మడానికి వచ్చే వ్యవసాయదారులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు.

ఈ మండీలో దాదాపు 5 వందల మంది వివిధ గ్రామాల నుండి కూరగాయలు అమ్మడానికి వస్తున్నామని కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తులు చెప్పు తున్నారు.

మాకు ఈ మండీలో త్రాగేందుకు నీటి సూత్రాలు, మరుగుదొడ్లు, విద్యుచ్ఛక్తి సరఫరా అనేవి జీవని ఇది సొసైటి చేతులో ఉండడం ద్వారా అటు ప్రభుత్వం కూడా ఏమి చేయలేక పోతోందని చెప్పుతున్నారు అటవి వ్యాపారస్తులు.

ఈ మండీలో 50 పెద్ద దుకాణాలు, 60 చిన్న దుకాణాలు కూరగాయలు చాలా ఇబ్బందులకు గురి కావలసి వస్తున్నదని, ఇదే కాకుండ మార్కెట్ యార్డులకు తోడుగా ఎన్నో మడిగెలు కూడా అద్దెకిచ్చి లాభాలు గడించే సొసైటివాడు కనీస కొనకర్యాలు కూడ అందించడం లేక నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని కొందరు కూరగాయలు అమ్ముకునేవారు తమ ఆవేదనను వ్యక్తపరిచారు. (కం)

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును తమిళనాడు గవర్నర్ శ్రీ ఎస్.ఎల్.వి. ఖురానా సందర్శించిన దృశ్యం.

దక్షిణ మధ్య రైల్వే

19.4.1986వ తేదీన పుల్లం పేట స్టేషన్ వద్ద 4 నం. 14డౌన్ మద్రాసు-బొంబాయి జనతా ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన సంఘటన.

నష్టపరిహారంకోసం క్లెయిముల దాఖలు

పై ప్రమాదం కారణంగా మరణించినందుకుగాని, లేదా వ్యక్తిగతంగా గాయపడినగాని, లేదా జంతువులు లేదా ప్రయాణికుడు తీసికొనిపోతున్న వస్తువు పోయిన సందర్భంలో నష్టపరిహారంకొరకే క్లెయిములు భారతీయ రైల్వేలచట్టంలో: సెక్షన్ 82-Cక్రింద జిల్లాజడ్జీకంటే-ఎస్ ఆఫీసియో క్లెయిమ్స్ కమిషనర్, తదనవారికి 19-7-1986 నాడు లేదా అంతకు ముందుగా రిజిస్టర్డు పోస్టు ద్వారా గాని, లేదా స్వయంగాగాని, లేదా అధికార ప్రతినిధి ద్వారా గాని అందజేయవచ్చు.

1950 రైల్వే ప్రమాదాల(నష్టపరిహారం)రూల్సులోని 11 వ నిబంధనకు అనుగుణంగా దరఖాస్తునందు యీ క్రింది వివరాలు పొందుపర్చాల్సివుంటుంది.

ఎ) నష్టపరిహారంకోరే వ్యక్తి పైన చెప్పిన ప్రమాదంనమునకు గురియైన రైలులో ప్రయాణిస్తున్న అసలు ప్రయాణికుడేనా.

బి) అటువంటి వ్యక్తికి తగిలిన గాయాల స్వభావం.

సి) ఒకవేళ మరణించిన పక్షంలో, మరణించిన వ్యక్తి వివరాలు-మరణించిన తేదీ, క్లెయిమ్ చేసే వ్యక్తిగల బాంధవ్యం.

డి) గాయపడిన/మరణించిన వ్యక్తి వయసు మరియు నెంపరి ఆధారాలు

ఇ) పై ప్రమాదవశాత్తు పోయిన లేదా పాడయిన లేదా తరగిపోయిన జంతువులు లేదా వస్తువుల వివరాలు.

ఎఫ్) కోరుతున్న నష్టపరిహారం మొత్తం. దరఖాస్తు పరిగా సంతకం చేసి, దూస్లి సీటులో పంపవలెను.

దరఖాస్తులో తెలిపిన విషయాలన్ని తనకు తెలిసినంతవరకు వాస్తవాలని, ఒక సర్టిఫికేటును దరఖాస్తు దాతుడు సంతకం చేసి జతపర్చవలెను.

చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్,

No. PUB/103/86-87 దక్షిణ మధ్యరైల్వే, సికింద్రాబాద్-500371

నవ మాసపత్రిక కలువబాల తప్పక చదవండి

అంధ్రప్రదేశ్ ప్రభుత్వము

కె-ఎ నమూనా

ట్రాన్స్‌పోర్టు రోడ్స్ మరియు బిల్డింగ్స్ (పోర్టు) డిపార్టుమెంట్,

మె. నెం. 378/12/86 తేది. 25-2-1986

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 2-20 ఎకరాల విస్తీర్ణమ గల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే కొత్తమ్యూనిసిపల్ నివాసపు యొక్క నివాస గృహములు నిమిత్తం అవసరమై ఉంటుంది. భూసేకరణ చట్టంలో 3.7.నిబంధనల క్రింద తగిలిన కర్తవ్యాలనునిర్వర్తించేందుకు రాజస్వ మండలాధికారి కామారెడ్డి నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వులను జారీచేయవలసిందిగా ఆదేశించడమనుకుంటాని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6వ భాగం క్రింద ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17 వ నిబంధన మరియు 6(1)/(2)వ ఉప నిబంధనల క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 9 వ నిబంధన (1)వ ఉప నిబంధనలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు ముగిసిన మీదట/తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమిని ప్లానును రాజస్వ మండలాధికారి కామారెడ్డి కార్యాలయంలో ఉంచడమైనది. దానిని కార్యాలయ పని వేళలో ఏ సమయంలోనయినా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : నిజామాబాదు మండలం : కామారెడ్డి గ్రామము : కామారెడ్డి

భూమి విధానము	సర్వే నెం	రకపు	పనికిరానిది/ పనికివచ్చేది	భూమి ఆక్రమదారుని పేరు
పహిణి	814/3	2-02	పనికివచ్చేది	1) మందగోని పద్ద బాలయ్య 2) మందగోని పద్ద బాగియ్య 3) మందగోని పద్ద రాజయ్య 4) మందగోని పద్ద రాములు 5) మందగోని పద్ద అంజయ్య 6) మందగోనిపద్ద శంకరయ్య తండ్రి బాలరాజయ్య
పహిణి	815/2	0-18	"	1) మందచెన్న ఎల్లయ్య తండ్రి ఎల్లయ్య
	మొత్తము	2-20		

(సం) యస్. హనుమంతరావు,

జాయింట్ సెక్రటరీ టు గవర్నమెంట్

తెలుగు సమాచారం R No. 1599/Ad1/C2/86

ప్రాసిక్యూషన్ డైరెక్టరేట్

అనంతపురం, మే 20:

ప్రభుత్వ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకాలలో సహాయపడటానికి గాను డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్‌ను నియమించనున్నట్లు రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ సర్వారెడ్డి తెలిపారు.

సంక్షేమ పథకాల అమలుకు వ్యతిరేకంగా కోర్టులకు వెళ్లి, స్టేలు పొందటాన్ని అరికట్టటానికి తద్వారా అలహీన వర్గాల వారికి సహాయపడటానికి న్యాయ సంస్కరణలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సంస్కరణలవల్ల హరిజన, గిరిజన, బలహీనవర్గాల వారికోసం మరింత మెరుగుగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయవచ్చునని శ్రీ గౌడ చెప్పారు.

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సంబంధాలను బలపరచటం చేయటానికి గాను అన్ని జిల్లాలలో న్యాయ సంబంధాల అధికారులు పదవులను సృష్టించనున్నట్లు మంత్రి వెల్లడించారు. న్యాయ సంస్కరణల ప్రతిపాదనలను చర్చించటానికి బిల్ ఉన్నతస్థాయి సదస్సు నిర్వహిస్తామని ఆయన చెప్పారు.

ఇ. ఎస్. ఐ. తో యిబ్బందులు

హిందూపురం, మే 20:

స్థానిక ఇ. ఎస్. ఐ. డిస్పెన్సరీలో కార్మికులకు సరియైన వైద్య సదుపాయాలు లభించటంలేదని, కార్మికులు ఇ. ఎస్. ఐకి డబ్బు చెల్లిస్తూ, ప్రయివేట్ డాక్టర్ల వద్దకు వెళ్ళవలసి వస్తోందని కార్మిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇక్కడి కార్మికులందరికీ ఒకే డిస్పెన్సరీ వుండటంతో, సర్జన్‌కు పనిభారం ఎక్కువై తగిన వైద్య సదుపాయాలు అందివ్వలేక పోతున్నారని తెలిపారు. అదనంగా రెండు స్పిన్నింగ్ మిల్లుల కార్మికులకు కూడా యిదే డిస్పెన్సరీలో చేస్తుండటంతో, పనిభారం మరింత ఎక్కువైంది. స్పిన్నింగ్ మిల్లుల కార్మికులకు వైద్యం చేయడానికి సర్జన్ పనిభారం భారని కార్మిక నాయకులు అల్లాబక్షీ తెలిపారు. అదనంగా పెరిగిన కార్మికుల సంఖ్యను దృష్టిలోపెట్టుకొని, కోట్నూరులో స్థాపించ తలపెట్టిన కొత్త ఇ. ఎస్. ఐ. డిస్పెన్సరీని వెంటనే ప్రారంభించాలని కార్మికులంతా ఇ. ఎస్. ఐ. కార్పొరేషన్‌కు విజ్ఞప్తి చేశారు. (కం)

లారీ దగ్ధం

దేవరకొండ, మే 20:

నేరేడుచర్ల నుండి కందాలపల్లికి గడ్డి తీసుకువెడుతున్న లారీ కొండ మల్లెపల్లి గ్రామ సమీపంలో దగ్ధమైపోయి రు 50 వేల నష్టం వాటిల్లింది. (కం)

బంగ్లాదేశ్ శరణార్థులు

అగర్తల, మే 20:

ఎప్రిల్ 30 వ తేది నుండి ఒక్కసారిగా కొండ ప్రాంతాల నుండి త్రిపురలో ప్రవేశించిన గిరిజన శరణార్థులందరిని తిరిగి వెనక్కి తీసుకోవడానికి బంగ్లాదేశ్ అంగీకరించింది. కొత్తగా మళ్ళీ ఎవరూ బారత్‌లో ప్రవేశించకుండా చూస్తామని కూడా బంగ్లాదేశ్ హామీ ఇచ్చింది.

దక్షిణ త్రిపురలోని సబ్రూమ్ పట్టణంలో ఉభయ దేశాల ప్రతినిధులు సమావేశమైనప్పుడు బంగ్లాదేశ్ రైఫిల్స్ సెక్టర్ కమాండర్ కర్నల్ ఎస్. హాస్సన్ బి.ఎస్.ఎఫ్ (డి.ఐ.జి-త్రిపుర) శ్రీ బి. ఎస్. భట్టాచార్యకు ఈ హామీ ఇచ్చారు.

మల్లయుద్ధంలో ప్రపంచచాంపియన్ ప్రీతి

న్యూఢిల్లీ, మే 20

మన మధ్యనేవున్న ప్రతిభావంతులను గురించి మనం తెలుసుకోక పోవటం మామూలే. అలాగే ప్రీతి అరోరాను గురించి కూడా మనలో చాలా మందికి ఎరుక లేదు. ఆమె మల్లయుద్ధంలో రెండుపార్శ్వ ప్రపంచ చాంపియన్ అని ఎంతమందికి తెలుసు చెప్పండి?

ఢిల్లీ పోలీసుదళంలో పనిచేస్తున్న 25 సంవత్సరాల యువతి ప్రీతి అరోరా, ఆమె మొదటిసారి 1983లో కొస్టారికాలో జరిగిన ప్రపంచ మహిళా మల్లయుద్ధ పోటీలలో "చాంపియన్ షిప్"ను గెలుచుకుంది. అంతేకాదు. గత నవంబరులో మెక్సికోలో జరిగిన చాంపియన్ షిప్పును కాపాడుకుంది కూడాను.

ఎవరీ ప్రీతి?

సంప్రదాయ కుటుంబంలో జన్మించిన ప్రీతికి చిన్నప్పటి నుండి క్రీడలంటే చాలా యిష్టం. కాని ఆడపిల్లే కదా అంటే పరిమితం అని భావించే కుటుంబంలో జన్మించిన ప్రీతి క్రీడల పట్ల తనకున్న ఆసక్తిని విజయవంతమైన సాధించటానికి చాలా అడంకాలు ఎదురయ్యాయి.

చివరకు ఆమె తల్లిదండ్రులు ఆమె యిష్టాన్ని గమనించి ప్రోత్సాహం యిచ్చారు. మొదటిసారి ఆమె సైకిలు పోటీలలో విజయాన్ని పొందారు. రాయపూర్ టోపెన్ సైక్లింగ్ పోటీలలో 1981లో తొలిసారి ఆమె విజేత అయింది. తరువాత రెండేళ్ళు ఆమె ఆ స్థానాన్ని నిలబెట్టుకున్నారు.

మధ్యప్రదేశ్‌లో అనేక సైకిలు యాత్రలను నిర్వహించి ప్రశంసలు పొందింది. యువకులతో పోటీగా ఆమె అనేక స్కూటర్, పడవ పందాలలో పాల్గొన్నది. ప్రముఖ స్థానాలను పొందింది కూడా.

1981 లో రాయపూర్ కళాశాలలో చదివేటప్పుడు ఆమెను జూడో, కరాటే విద్యలు ఆకర్షించాయి. రాకేశ్ శర్మ అనే కోచ్ ఆధ్వర్యంలో ఆమె వాటిని అభ్యసించటం ప్రారంభించింది.

మల్లయుద్ధంలో ప్రవేశం

ఆమె మృదు దాహువులలోని అమిత బలాన్ని గుర్తించిన విజయ్ హిందుస్థాని ఆమె దృష్టిని మల్లయుద్ధం వైపు మళ్ళించాడు. విజయ్ కూడా జాతీయ స్థాయిలో ప్రముఖ మల్లయోధుడు. ప్రీతి ఆయన ప్రతిపాదనకు అంగీకరించి ఆయన వద్దనే మల్ల విద్యకు శ్రీకారం చుట్టింది.

విజయ పరంపర

కొద్ది నెలల అభ్యాసంతోనే ఆమె మధ్యప్రదేశ్ ఛాంపియన్ కాగలిగింది. 1981లో బిలాయికి చెందిన మంజిత్ కౌర్‌ను ఓడించి ఆమె ఆ స్థానాన్ని పొందింది.

అమరావతిలో జరిగిన జాతీయ పోటీలలో అయిదవ స్థానాన్ని, తరువాత ఏడు, నాల్గవ స్థానాన్ని పొందింది. చివరకు తీవ్ర సాధనతో 1983 లో రాష్ట్రలింగ్‌లో జరిగిన మహిళల జాతీయ మల్లయుద్ధ పోటీలలో జాతీయ చాంపియన్ కాగలిగింది. దానివల్ల ఆమె కోస్టారికా పోటీలకు వెళ్ళే అవకాశం లభించింది.

1983లో కోస్టారికాలో జరిగిన పైనల్స్‌కు ముందు ఆమె చేతులు చచ్చుబడినట్లు అయిపోయాయట. పోటీ నుండి విరమించుకోవాలనుకుంటూండగా కొద్దివిముషాలకు ముందు ఆమె దాహువులకు అమితబలం వచ్చినట్లయిందట. అంతే! కొద్ది విముషాలలో ఆమె ప్రపంచ చాంపియన్‌షిప్పును కైవసం చేసుకుంది. ఫ్రాన్సుకు చెందిన లూసీ మెక్‌నమారాను ఓడించి ఆమె ప్రపంచ విజేత అయింది.

నిరాశా తరంగాలు

మహిళల మల్లయుద్ధంలో ప్రీతి అరోరా ప్రపంచ చాంపియన్ అయినా దేశంలో రావలసినంత గుర్తింపు రావటం లేదనే నిరాశా తరంగాలు ఆమెలో చెలరేగుతున్నాయి. అది సహజమే కదా!

ఆమెకు లభించినవల్లా కొండడు ప్రముఖుల నుండి అభినందన లేఖలు మాత్రమే. ఇతర రంగాలలో జాతీయ, ఆసియా స్థాయిలో ప్రతిభ కనపరచిన వారికి అనేక ప్రోత్సాహకాలు లభిస్తుండగా ప్రీతి అరోరాకు అనేవీ కనుమరుగు మేరలో గోచరించటంలేదు. ఆమెకు మిగిలిందల్లా ప్రపంచ చాంపియన్ షిప్పు మాత్రమే, మనకన్నా కృతజ్ఞులెరగండి ప్రపంచంలో!

ఇందిర హంతకులకు జీతమ్మలానీ వకాల్తాపై బి.జె.పి. లో కలతలు

న్యూఢిల్లీ మే 20

పూర్వప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని హత్యచేసిన వారి పక్షాన ఢిల్లీ హైకోర్టులో వాదించటానికి భారతీయ జనతాపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ రామ్ జేఠ్‌మలానీ ముందుకు వచ్చినందుకు విరసనగా బిజెపి ఢిల్లీ విభాగం అధ్యక్షుడు శ్రీ మదన్‌లాల్ ఖురానా తనపార్టీ పదవికి రాజీనామా ఇవ్వగలనని హెచ్చరించారు.

పార్టీ అధ్యక్షుడు శ్రీ లాల్‌కృష్ణ అద్వానీకి ప్రాసిన లేఖలో శ్రీ ఖురానా తనపార్టీ పదవిని వదులుకోదలచినట్లు చెప్పారని తెలియవచ్చింది.

ఇందిరాగాంధి హత్యకేసులో నిందితులు సజ్జన్‌సింగ్, కేహర్‌సింగ్ పక్షాన వాదించగలనని శ్రీ జేఠ్‌మలాని ప్రకటించటంపై బి.జె.పి.లో వివాదం చెలరేగింది.

ఇంతకుముందు ఇదేవిధమైన వరిస్థితులు తలఎత్తినప్పుడు పార్టీ పదవిలో వున్న వ్యక్తి తన పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది.

పోలీసు కాల్పులలో దొంగ మృతి

తాడిపత్రి, మే 20:

తాడిపత్రి తాలూకాలోని జుగ్గయాదికి రహదారిలో నిటూరు గ్రామంవద్ద రోడ్డుపై రాళ్లు పేర్చి దోపిడీకి ప్రయత్నించిన వారిపై పోలీసులు జరిపిన కాల్పులలో ఒక దోపిడీ దారు మరణించాడని ఇన్‌చార్జి ఎస్. ఐ. శ్రీ సత్యనారాయణరావు తెలిపారు. (కం)

కావలెను

హైదరాబాదు - సికిందరాబాదు జంటనగరాలలో ముఖ్యమైన సెంటర్ల వద్ద ఆంధ్రపత్రిక ప్రచురణలు అమ్మకము చేయుటకు సేల్సు బాయిస్ (Sales Boys) కావలెను. ఆసక్తి గలవారు మేనేజరును స్వయముగా సంప్రదించగలరు.

మేనేజరు
ఆంధ్రపత్రిక

కావలెను! WANTED!!

[అభ్యర్థులనుండి ధరఖాస్తులు కోరబడుచున్నవి]

* ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా ప్రతిమండల కేంద్రములోను మరియు అన్ని ముఖ్య వ్యాపార ప్రదేశాలలోనూ...జిల్లా కేంద్రములలోనూ — * సెంటు రూ. 625/-జీతం మరియు రూ. 425/- F. T. A. పై పనిచేయుటకు సేల్స్ ప్రమోటర్లు, సేల్స్ రిప్రజెంటేటివ్‌లు కావలెను, 10 వ తరగతి ఫెయిలు లేదా పాసు మరియు ఆపై ఇంటర్‌మీడియెట్ లేదా ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగినవారై, 18 నుండి 45 సం.లోపు వయసు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులనుండి విలాసకరం జరుగును. అవసరమయిన సంఖ్యలో అభ్యర్థులు పరాసరి బియమింపబడెదరు. 15 రోజులోగా మీ పూర్తి బయోడేటాతో (మీ పూర్తి పేరు, ప్రస్తుతవిద్యనామా, వయసు మర్కులు విద్యార్హతలు) దరఖాస్తు చేయండి. సమాధానము కొరకు 0-90 పైసల పోస్టల్ స్టాంపులు జతపరచండి. గడువు ముగిసిన తరువాత అందిన దరఖాస్తులు స్వీకరింపబడవు.

THE MANAGER.
ADVTG. AGENCY.,
POST BOX NO: 17, GUDUR-NL-524101 (AP)

సేల్స్ ప్రమోటర్లు కావాలి

ప్రముఖ దినపత్రిక, తదితర ప్రచురణలకు విరివిగా చందాదారులని చేర్పించటానికి ఈ క్రింది జిల్లా కేంద్రాలను కార్యస్థానాలుగా వుంచుకొని జిల్లా అంతటా పనిచేసేందుకు అనుభవము, ఉత్సాహము, విస్తృతంగా పర్యటించేందుకు ఓపిక వున్నవారు సేల్సు ప్రమోటర్లుగా కావాలి.

కర్నూలు, * కడప, * అనంతపురం, కరీంనగరు, * వరంగల్లు, * నల్గొండ

ఆకర్షణీయమైన జీతంతోపాటు ప్రోత్సాహక వేతనం (ఇన్‌సెంటివ్) కూడా వుంటుంది.

అభ్యర్థి తన పూర్తి బయోడేటాను పాస్‌పోర్టు సైజు ఫోటో జతపర్చి బాక్సు నెం. 899 ఆంధ్రపత్రిక హైదరాబాద్‌కు 10 రోజుల లోగా పంపవచ్చును.

రెండు దశాబ్దములుగా విద్యారంగంలో అద్భుత ఫలితాలను సాధించి, హాస్టల్ సౌకర్యాలలో అనుభవము గడించి, ఆంధ్రప్రదేశ్‌లో అగ్రశ్రేణి విద్యాసంస్థగా పరులొందిన శ్రీ వాణీనికేతన్ వారి ఆధ్వర్యమున రూపొందింపబడి మొదటి బ్యాచ్ రిజల్టు 100% ఆదిస్తున్న ఆంధ్ర విద్యాసంస్థ! పునః ప్రారంభం 2-6-86

శ్రీవాణీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి
సూర్యారావుపేట * విజయవాడ.2
PHONES: 77873 Res: 75229

S.S.C., MATRIC మెరిట్‌లో స్థానాన్ని బాలురకు మాత్రమే SIP, M.P., C.E.C., గ్రూపులతో (రెండు సెట్లు! (అందరూ హాస్టలే!) ● మెడికల్, ఇంజనీరింగ్, C.A., ఎంట్రెన్సు పరీక్షలకు అనువైన శిక్షణ!! ● హాస్టల్ గ్రాడ్యుయేట్ వార్డెన్లచే హాస్టలులో శిక్షణ!! ● అడ్మిషన్ ఫారం, ప్రాస్పెక్టస్ రూ.5/-లు M.O. చేసి పొందవచ్చును ● పూర్తి చేసిన అడ్మిషన్లు పంపుటకు ఆఖరుతేది 10-6-86 ● అడ్మిషన్లు ప్రవేశపరీక్ష 12-6-86 (అన్నగ్రూపులకు)

WANTED

● అన్నిసబ్జెక్టులు పోస్టుగ్రాడ్యుయేట్ నుండి ఉన్నవారుండి లెక్చరర్లు కావలసియున్నారు. కోరుచున్నారు. లెక్చరర్ జీతం (సమర్థతనుబట్టి) 1000/-లు., వార్డెన్‌కు రూ.500/-లు (తమతో హాస్టలు, భోజనసౌకర్యతో) అడ్మిషన్లు 1-6-86 లోపుగా వెరవబడును.

ప్రిన్సిపాల్
E.B. సత్యం M.A.
RETIRED HEAD OF THE DEPARTMENT OF ENGLISH
LOYOLA COLLEGE VIJAYAWADA

డైరెక్టర్
కానేరు రామచంద్రరావు B.A.

గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషికి ఈ 17 న విశాఖలో పౌర సన్మానం జరిగింది. మేయర్ శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి గవర్నర్‌ను దుశ్శాలువతో సన్మానిస్తున్న దృశ్యం.

ఎన్టీఆర్‌కు ఖాళీకుండల స్వాగతం యోచన

వరంగల్, మే 20:

ఈనెల 21 వ తేదీన జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలైన ఏటూరు నాగారం, భద్రాచలం తదితర ప్రాంతాలలో పర్యటించనున్న ముఖ్యమంత్రి శ్రీ రామారావుకు ఖాళీ కుండలతో స్వాగతం చెప్పాలని కొన్ని ప్రతిపక్షాలు యోచిస్తున్నాయి.

జిల్లాలో నెలకొన్న తీవ్రమైన మంచినీటి కొరతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావటానికే యీ ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది.

అంతేకాక యిటీవల పోలీసులు వర్షగ్రామంలో జరిపిన కాల్పుల పట్ల విరసన తెలపాలని ఆ గ్రామస్థులు ఒత్తిడి చేస్తున్నట్లు కూడా తెలుస్తోంది. జిల్లాలో పెరుగుతున్న పోలీసు అరాచకాల పట్ల విరసన తెలపాలని భావిస్తున్న తీవ్రవాదులు విరసనను ఏ విధంగా తెలపాలి అనే నివయాన్ని అలోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది.

శ్రీ రామారావు పర్యటించనున్న ప్రాంతాలలో బందోబస్తు ఏర్పాట్లను గురించి జిల్లాపరిషత్ శ్రీ యతిరాజారావు కలెక్టర్, యితర పోలీసు అధికారులతో చర్చించి ఆయా ప్రాంతాలను పంపుతారు.

నెలరోజుల క్రితం శ్రీమతి రాజారావు మరొక మంత్రి శ్రీ కె. రామచంద్రరావుతో కలిసి గిరిజన ప్రాంతాలలో పర్యటించి, అనేక అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు చేయటానికి వెళ్ళినప్పుడు విరసన ప్రదర్శనలు, ఖాళీకుండల ప్రదర్శనలు స్వాగతమిచ్చాయి. వాటినిదృష్టిలో పెంచుకుని శ్రీ రామారావు పర్యటనకు ఏ విధమైన యేర్పాట్లు చేయాలో ఆయన జిల్లా అధికారులకు వివరించినట్లు తెలిసింది.

గతంలో విరసన ప్రదర్శనలను తట్టుకొనలేని మంత్రులిద్దరూ తమ పర్యటనను అర్ధాంతరంగా పొద్దుపోయిన తరువాతకు వాయిదా వేసుకుని, రాత్రిపూట అధికారుల సమక్షంలో ప్రజలెవరూ లేకుండానే శంకుస్థాపనలు చేసి వెళ్ళిపోయారు. (వి)

తిరుపతి తిరుమల

మధ్యాహ్నం 12-00గం. మూకుమ్మడి అధ్యాపకుల శిక్షణ, 12-45 తిరిగి 4కి యు. జి. సి. కార్యక్రమం. సాయంకాలం 6-30కి డా. సుబ్బారావుతో ఇంటర్‌వ్యూ వాద్య సంగీతం. వరి నేద్యంలో ఆధునిక పనిముట్లు భద్రావల శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవం. వార్తలు, దాస్యారిసింగ్ జోషిలో ఇంటర్‌వ్యూ. చిత్రహార్, జాతీయ కార్యక్రమం.

జాతీయ కార్యక్రమాలు

8-40 వమాదారీ, చోటీఖేడీ, ఇంగ్లీషులో వార్తలు. నడుస్తున్న చరిత్ర, హిందీ సీరియల్, జాతీయ సమైక్యత.

మే 16-31 సంచిక

కలువపూలు

ముఖచిత్రం

*రకరకాల పుష్పాల జడలు

కథలు: తూర్పు పడమర, శివమ్ము జాలికథ, అసలు రహస్యం, కుంపటి సుఖం, తప్పెవరిది

సీరియల్స్: ఉషోదయం, స్వర్గం చేజారిందా, ఓ నీరజ కథ

వ్యాసాలు, శీర్షికలు: * ఆడవారిసమస్యలకు అంతం ఎప్పుడు? * మహిళా పోలీస్ స్టేషన్లు * రకరకాలజడలు * తొలిభారతీయ మహిళలు * అందంగా ఉండటం కష్టమేమి కాదు * జెంబాల జెవులపిల్లి * యోగం మోక్ష సాధనం * త్యాగమూర్తికి సాటులు పెరిగే మగాళ్లు * నగలమీద మోజు * అందరూ మీకు తెలుసా? * మనిషి విశాదం * పేరిలో ఏముంది * కృష్ణవేణి * ధారావాహిక వడియాలు - కూరగాయ వడియాలు మొ.

వాణీ సంగీతలో ప్రేమానుబంధం (పెద్ద కథ) నడి బాపుబలో ప్రత్యేక ఇంటర్వ్యూ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నమూనా 2-ఏ

ట్రాన్స్‌పోర్టు రోడ్స్ మరియు బిల్డింగ్స్ (పోర్టు) డిపార్టుమెంట్,

జి.ఓ.ఆర్.టి నెం. 154 తేది. 25-2-1986

ఈ క్రింది షెడ్యూలులో విర్దిష్టపరిచిన నిజామాబాదు జిల్లా, కామారెడ్డి మండలము, కామారెడ్డి గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పెరికమ్యూనిటీహాల్ నిర్మించి వివాహ గృహములు కట్టడము నిమిత్తము అవసరమయినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టము) 1923 లో 38 వ చట్టము ద్వారా సవరించిన విధముగా ఉంటే 1894 భూ సేకరణ చట్టములోని 4 వ విభాగపు (1) వ ఉప విభాగములోని నిబంధనల మేరకు ఆ విషయము గురించి అందుకు సంబంధించిన వారందరి ఎదుట నిమిత్తము ఇందుమూలముగా నోటీసు యివ్వడమయినది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టములోని 4 వ విభాగపు (2) వ ఉప విభాగం ద్వారా లభ్యమయిన అధికారాలను వినియోగించేందుకు రాజస్వమండలాధికారి కామారెడ్డి గారికి అయన నియోగించి, పనివారికి ఇందుమూలముగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టములోని 17 వ విభాగపు (4) వ ఉప విభాగము క్రింద ఈ విషయంలో సత్వరమే చర్య తీసుకోవలసిన అవసరం వున్న దృష్ట్యా, ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టములోని 5 ఎ విభాగపు నిబంధనలు ఈ నివయానికి వర్తించరాదని ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : నిజామాబాదు మండలం : కామారెడ్డి గ్రామము : కామారెడ్డి

భూమి విధానము	సర్వే నెం	రకము	పనికిరానిది/ పనికివచ్చేది	భూమి అక్రమదారుని పేరు
జప్తి	814/3	2-02	పనికివచ్చేది	1) మందగోలి వడ్డ బాలయ్య 2) మందగోలి వడ్డ నాగయ్య 3) మందగోలి వడ్డ రాజయ్య 4) మందగోలి వడ్డ కామలు 5) మందగోలి వడ్డ అంజయ్య 6) మందగోలివడ్డ శంకరయ్య తండ్రి బాల్‌రాజయ్య
జప్తి	815/2	0-18	"	1) మందచెన్న ఎల్లయ్య తండ్రి ఎల్లయ్య
	మొత్తము	2-20		

(సం) యస్. హనుమంతరావు,
జాయింట్ సెక్రటరీ టు గవర్నమెంటు.

తెలుగు సమాచారం R.No. 1599/Ad1/C2/86

నందిగామ తాలూకాకు కె.ఎల్.రావే భగవంతుడు

హైదరాబాదు, మే 20

భగవంతుడే రూపంలో ఉంటాడో తెలియదు కాని కృష్ణాజిల్లా నందిగామతాలూకా ప్రజలకు మాత్రం డాక్టర్ కె.ఎల్.రావు భగవంతుడే అని అయన మృతిపట్ల సంతాపాన్ని ప్రకటిస్తూ హోంమంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు నేడు జోహార్లు అర్పించారు.

డాక్టర్ కె. ఎల్. రావుకు, అత్యంత పన్నిహితంగా తాము మెలిగామని అయన మరణం తమను తీవ్రంగా కాలిచివేసిందని అయన అన్నారు.

తినడానికి తిండిలేని కృష్ణాజిల్లా మెట్ట తాలూకాలకు తిండి (నీటి పారుదల నికర్యం) కాంతి (విద్యుచ్ఛక్తి) నిరహదారి సౌకర్యాలను అయన కలుగజేశారని ఆ ప్రాంతం ప్రజలు అయనను తప్ప మరెవరిని గుర్తు పెట్టుకోలేరని అయన చెప్పారు.

డాక్టర్ రావు మృతికి జిల్లా మెట్ట తాలూకా నాయకులేకాక ప్రజలు కూడా విచారం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. కృష్ణాడెల్టాను రక్షించడానికి పురాణంతల ప్రాజెక్టు అలోచనకు కూడా అయన రూపకల్పన చేశారని శ్రీ నాగేశ్వరరావు అన్నారు.

కె.ఎల్. రావు మృతి: దత్తాత్రేయ విచారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 20

ప్రఖ్యాత ఇంజనీరు, ప్రముఖ పరిపాలనాదక్షుడు డాక్టర్ కె. ఎల్. రావు మృతిపట్ల భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ బండారు దత్తాత్రేయ తీవ్ర సంతాపం వ్యక్తపరిచారు.

గంగ-కావేరి నదులను కలిపే పథకాన్ని పెంటనే చేపట్టడం ద్వారా డాక్టర్ రావు ఆశయ సిద్ధికి నవలం చేయడం తక్షణ కర్తవ్యమని శ్రీ దత్తాత్రేయ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని బి.జె.పి. పక్షాన ఆయన వ్యక్తపరిచారు.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972.

ఒడులెయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం. వైశాఖ మాస శు. ద్వాదశి : బుధవారం

1986వ సం. మే 21 : బుధవారం. శు. ద్వాదశి : వ 12-37, చిత్త : రా. 11-04, వర్జ్యం : వ. 8-25 మొ॥ 9.53 వరకు. తె వర్జం : 4-05 మొ॥ 5.31 వరకు.

1986 వ సం. మే 22 : గురువారం. శు. త్రయోదశి : వ. 9-31, స్వాతి: రా. 8-33. వర్జ్యం : రా. 1-29 మొదలు 2.54 వరకు.

శ్రీ క్షయనామ సం. వైశాఖమాస శు. ద్వాదశి : 21-5-1986 బుధవారం

వ్యవధి మించిపోతోంది....

శ్రీమతి ఇందిరాగాంధి హత్య చేయబడిన మరు క్షణంలో శ్రీ ఆర్. వెంకట్రామన్ "ప్రపంచ అలీన ఉద్యమానికి ఇది ఒక గొడ్డలిపెట్టు" అని అన్నారు. ఇది చాలా నిగూఢమైన సత్యం.

చైనా అమెరికాల మధ్యగల అక్షణ కేవలం రాజకీయమే శ్రీ వి. కె. కృష్ణమీనన్‌గారు చనిపోయేదాకా భారతదేశం కమ్యూనిస్టు చైనాకు మద్దతు ఇవ్వాలని వాదించేది; శ్రీమతి గాంధీ తీయన్ని ఒక అగ్ని పర్వతంగా వర్ణించేది శ్రీ మీనన్‌కు తన దేశ ప్రజల రాజకీయ విజ్ఞత ఎలుగుబంటిదో తెలుసు ఈ పర్యవేక్షణలోనే శ్రీ నెహ్రూ భారత దేశ అలీన ఉద్యమానికి నాంది పలికేరు. దీనివలన ఎదుర్కొన్న సమస్యలివి : వెనకటికి సరిహద్దు తగాదా పెట్టుకొని అస్సాం దాకా చైనా దురాక్రమణ చేసింది. అదే వంక పెట్టుకొని అమెరికా సాయుధ నౌకాదళం బంగాళాఖాతంలో ప్రవేశించింది; చరిత్ర పునరావృత్తం ఏ రూపాల్లోనో అవుతునే ఉంది. ఉదాహరణకి నేటి మన అలీనా ఉద్యమాన్ని ఆకాశంలో ఎగిరే విమానంతో పోల్చేదు ; అది హైజాక్ చెయ్యబడవచ్చు ; లేదా అంతరిక్షంలోనే పేలిపోవ్చు; పాకిస్తాన్ సైనిక నియంత ప్రేరణతో మనదేశంలోగల విచ్ఛిన్న కర శక్తులు ప్రళయ తాండవం చేస్తున్నాయి. ఈలోగా పాకిస్తాన్ అలీన ఉద్యమ సభలకు హాజరౌతున్నది. వారి రాజకీయ కుటిలత్వం పరాకాష్ఠ చెందినది 3 సం. నుంచి స్థిరంగా ఉన్న శిఖరాలకి ఒక్క మాట మేం భారతీయులం కామా అనే వికారం ఎందుకు పుట్టింది: వీరికి బౌద్ధ ధర్మములో గల అహింసా సిద్ధాంతాలను ధర్మ సన్నాగాలుగా చెప్పాలా ? వారి సమస్య అలా ఉండగా- సింహళంలో గల తమిళుల గతి : అదినుంచి సింహళానికి భారతదేశం పొరుగుకిట్టదు, భారతదేశం అంటే పులి, పులి, అని ప్రపంచ దేశాలను పిలుస్తూనే ఉంది; భౌగోళికమైన సన్నిహిత్యాన్ని విస్మరిస్తుంది. కేంద్రం ఎంతటి సహృద్భావాన్ని వ్యక్తం చేసినానమ్మండు; దేశమంటే మట్టికాదోయ్ అని తమిళులు శ్రీలంక అభివృద్ధికి పాటుపడ్డారు. అలాంటిది నేడు సింహళంలో తమిళుల వధ దైనందిన కార్యక్రమం; శ్రీలంక ప్రభుత్వం భారతజాతిని ముఖ్యంగా తమిళులను నిర్మూలించాలని ప్రయత్నంలో ఉంది ; ఈ లక్ష్యంతోనే ఏ రాజకీయ పరిష్కారమేనా దోహదం చెయ్యాలన్నది జయవర్ధనే ఆశయం. రాజాజీ బ్రతికి వుంటే వివరాన్ని స్పష్టంగా చెప్పగల్గేవారు.

ఇంకా అధికారంలో గల ఎ. డి. ఎమ్. కె. పార్టీ తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా. సూటిగా. వ్యవధి మించకుండా, కేంద్రం తీసికోగల దర్య లేమిటో వ్యక్తం చెయ్యాలి. ప్రస్తుతానికి సింహళం నుంచి వచ్చిన తమిళ కాందిశీకులు రాష్ట్ర ప్రభుత్వానికి గడ్డు సమస్య అని పరిపెట్టుకున్నాడు; ఈ స్తబ్ధత తమిళనాడుకే కాదు, దేశ భద్రతకూ మంచిదికాదు; ఎ. డి. ఎమ్ కె. కేంద్రంలో పన్నిహితంగా ఉన్నదీ అంటే- తమిళులు తమిళనాడులోనే ఉండాలన్న వాదనతో ఏకీభవిస్తున్నట్లు కన్పడుతుంది; ఇది హాస్యాస్పదం; మొన్ననే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపి ప్రజా స్వామ్య ప్రాథమిక సూత్రాలను ప్రయోగాత్మకంగా దజువు చేశాడు. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం వాడు ఈ మేరకు అలీన విధానం వీగిపోయిందిగా ; రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఈ అలీన విధానం మంచిదా కాదా అన్నది తక్కిన దేశ ప్రజలు కూడా నిర్ణయిస్తాడు. విదేశమైన సింహళంతో కేంద్రం బహిరంగా వ్యవహరించాలి అంటే ప్రస్తుత ఎ డి ఎమ్.కె. వైఖరి అవరోధమే ;

దేశభద్రత దృష్ట్యా కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం స్వేచ్ఛనివ్వాలి అంటే ముఖ్యమంత్రి రాజీనామా చెయ్యాలి, ఆ అవకాశం ఇచ్చినప్పుడు కేంద్రం సింహళంతో ఏ వివరయంలోనూ రాజీ పడనవసరం లేదు. వ్యవధి మించి పోతున్నది. రేపు కొలంబో హార్బరులో అమెరికను సాయుధ నౌకలు లంగరు వేసుకు కూర్చుంటే తమిళనాడు ప్రభుత్వం కేంద్రానికి చెయ్యవలసిన సిఫార్సులు ఏం లేవు.

—కంభంపాటి సత్యనారాయణ

ప్రాయశ్చిత్తం చేసుకున్న ముఖ్యమంత్రి

—*—

ఒకరి చెప్పులని ఇంకొకరు మోసినా, వాటిని శుభ్రం చేసినా పెద్ద తప్పు ఏమిటని ఎవరయినా అనుకోవచ్చు కాని భారతదేశంలో అనాదిగా పాదరక్షలకి చెప్పుకోదగిన గౌరవం లేకుండా ఉంటోంది. అలయాల లోపలకి వెళ్ళటానికి ముందు కాలి జోళ్ళని తొలగించాలి. కొందరు పెద్దల ముందు చెప్పులు వేసుకోరాదు. [పాదరక్షలలో కూడా "బూట్"లు లేదా 'షూ'లకి వున్న గౌరవం చెప్పులకి లభించదు!] ఒక పంస్కరించబడిన మతంగా గురునానక్ స్థాపించిన సిక్కు మతంలోనూ జోళ్ళమీద చిన్నచూపు వున్నట్టు భావించాలి. పంజాబు ముఖ్యమంత్రి శ్రీ బర్నాలాకి సిక్కు మత గురువులు కొందరు శిక్షవేశారు-జపాలు చదవటం, పారాయణాలు చెయ్యటం, పాదరక్షలు శుభ్రం చెయ్యటం, జరిమానా చెల్లించటం, ప్రసాదం పంచటం-ఆయన పెద్ద తప్పు ఏదో చేసినందుకు గురువులు ఈ శిక్ష విధించలేదు. ఎంత అపద్ధర్మంగా చేసినప్పటికి ముఖ్యమంత్రి పోలీసులని అమృత్‌సర్ బంగారుగుడిలోకి పంపినందుకు ఆయన ప్రాయశ్చిత్తం చేసుకోవాలని వారు నిర్ణయించారన్నమాట. నిత్య జీవితంలో కొన్ని పనులు చెయ్యకతప్పదనుకునేవారు ఏదో పెద్ద పాపం చేశామని అనుకోకుండానే కొన్ని ప్రాయశ్చిత్తాలు తమకితామే విధించుకోవచ్చు. అలాగే వారిమీద ఇతరులు విధించవచ్చు.

శ్రీ బర్నాలా సిక్కు గురువుల శిక్షని శిరసావహిస్తున్నారు. ఒక గురుద్వారా బయట చెప్పులని తుడుస్తున్నారు. రాజకీయాలలో హేళనకి ఎంతయినా స్థానం ఉంటుంది సామాన్యులు పాలకులని వెక్కిరించి కొంత తెరిపి పొందవచ్చు. కాని, శ్రీ బర్నాలా చేస్తున్న పనులు హేళనకి గురికారాదు. గాంధీగారి కాలంలో రాజకీయ నాయకులు స్వార్థంకన్నా సేవకే ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇచ్చేవారు. బాబూరాజేంద్రప్రసాద్ ఒకసారి మహాత్ముడి ఆదేశాలని అనుసరించి హడావుడిగా సహాయ నిరాకరణ ఉద్యమాన్ని నిలిపి వెయ్యవలిసివచ్చినప్పుడు పాట్నాలో పాయిఖానాల నిర్మాణం పనులు మొదలు పెట్టారు. ఇది ఎంత గొప్ప కార్యక్రమమో వేరే చెప్పనక్కరలేదు. ఇటువంటి పనులు చెయ్యవలిసిన అవసరం ఇంకా ఎంతయినా ఉన్నది. పార్కులు, విగ్రహాలు, మ్యూజియమ్‌లకన్నా పాకీదొడ్లని నెలకొల్పటమే ముఖ్యమేమో అనిపిస్తూ ఉంటుంది. కాంగ్రెసు పార్టీ గాంధీగారి రాకముందు ఒక "పెద్ద మనుష్యుల" వ్యవహారంగా ఉంటే అయన నాయకత్వం కింద అది ఒక గొప్ప ఉద్యమంగా మారిపోయింది. అయన అస్తమయం తరువాత కాంగ్రెసు ధోరణి మారిపోవటం మొదలు పెట్టింది. ఇప్పుడు కాంగ్రెసు పేరు కల పార్టీ నాయకుల "జీవన విధానాలు" అతివైభవంగా ఉన్నాయనటంలో సందేహం లేదు.

మతానికి సంబంధించిన ఆవేశాలు పంజాబు రాజకీయాలని బాగా కలుషితం చేసివేశాయి గాంధీగారు మతం వ్యక్తిగత విషయం అనేవారు. అలాగ కాకుండా అది ఇతరుల మెడలువంచటానికి పనికి వచ్చే శక్తి అయితే ప్రమాదాలు పెరుగుతాయి. కీ॥శే॥ జర్నయిల్‌సింగ్ భింద్రాన్‌వాలేవంటి వారి తీరు భయంకరంగా ఉండవచ్చు. ఎక్కడయినా మత కలహాలు చెలరేగితే ఎందరికో మనస్సు కలత చెందవచ్చు. ఒక ముఖ్యమంత్రి కేవలం ప్రచారం కోసం కాకుండా తమ మతంమీద గౌరవంతో ప్రాయశ్చిత్తం చేసుకోవటం భారత జాతీయోద్యమం యొక్క ప్రభావానికి ఎంతో కొంత లోనయినవారిని ఎందరినో అనుకోని విధంగా కదిలించి వెయ్యవచ్చు.

ఇదంతా ఇలాగ ఉండగా అమృత్‌సర్ ఆలయంలో దౌర్జన్యవాదుల సంగతి ఏమిటన్న ప్రశ్న ఉదయిస్తుంది. భారత దేశంలో చట్టానికి అతీతంగా దేవస్థానాలు ఉండాలన్న వాదం ఏమాత్రం సమర్థించతగినదికాదు. ఇది ఒక లౌకిక దేశం ఇక్కడ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ కొనసాగుతోంది. చట్టానికి అతీతంగా ఉండే మతాభిమానాలకీ, అభిప్రాయ ప్రకటనమీద ఆంక్షలకీ ఇక్కడ అవకాశం ఉండరాదు. 21వ శతాబ్దాన్ని గురించి మాట్లాడేవారు ఎంతతేలికగా తీవ్రమతవాదులకి లొంగిపోతారో తెలుస్తూనే ఉంది. ఇటువంటి వారికన్నా తమ మతం పట్ల గాఢమయిన విశ్వాసం కలవారే లెగించి సంస్కరణలు తీసుకురాగలరని అనిపిస్తుంది.

మనిషి - మద్యము

మద్యపానం ప్రపంచ వ్యాప్తంగా వున్న సాంఘిక, వైద్య పరమయిన సమస్య. బీరు, వైన్, విస్కీ, జిన్, బ్రాందీ, కాపుసారా వోడ్కా వంటి వాటిలో ఎథిల్ ఆల్కహాల్ లేదా ఎథనాల్ అనే పదార్థం వుంటుంది. బీరులో ఆల్కహాలు అయిదాదిశాతం వుంటే వోడ్కాలో 50-60 శాతం వుంటుంది.

మద్యంపుచ్చుకున్న తరువాత అయిదు నిముషాలలో అది రక్తంలో కలిసిపోతుంది 30.90 నిముషాలలో పూర్తిగా రక్తములో చేరి, విషం ఎక్కిస్తుంది. మద్యములో అలవర్ధక పదార్థాలుగాని విటమిన్లు గాని వుండవు. గ్రాము మద్యానికి ఏడు కేలరీల శక్తిమాత్రం లభిస్తుంది.

మద్యం ప్రభావం ఎక్కువ జీర్ణకోశం తత్సంబంధమయిన అవయవాలపై వుంటుందనేదాల మీద గుండెమీదగూడా దీని ప్రభావం వుంటుంది. అతిగా మద్యంపుచ్చుకుంటూ వుంటే మానసికమయిన దుస్థితి ఏర్పడుతుంది. నరాలు దెబ్బతింటాయి. గుండె బలహీన పడుతుంది. కాలేయము బాగా దెబ్బతింటుంది. మద్యం కాలేయంలోనే రసాయనిక పరిణామం చెందుతుంది.

మద్యం కాలేయంలో ప్రవేశించిన తరువాత ఎసిటల్‌డిహైడ్‌గాను, ఎసిటల్ కోఎన్‌జయిమ్-ఎ గాను, కొగ్గుపులుసు వాయువుగాను మార్పు చెందుతుంది. వీటి ప్రభావం కాలేయముపై బాగా ఎక్కువగా వుంటుంది.

రోజుకు 60 నుంచి 80 గ్రాములు మద్యం సేవించే వ్యక్తి కాలేయంలో సిర్రోసిస్(కాలేయంబిగత)ఏర్పడే ప్రమాదం వుంది. రోజుకు160గ్రాములుమించి మద్యం తీసుకునే వారిలో ఇది తప్పనిసరిగా వుంటుంది ఫలానా పరిమాణంలో మద్యం తీసుకుంటే ఆరోగ్యం దెబ్బతినదు అనిఎవరూ చెప్పలేకపోతున్నారు. మద్యపాన ప్రియులలోనూటికి30మందికి కాలేయాలలో "సిర్రోసిస్" ఏర్పడింది మద్యపానం వల్ల కాలేయంలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా వుందని ఇటీవల గుర్తించారు.

మద్యపాన ప్రియులలో కొందరి కాలేయాలలో క్రొవ్వు పేడుకొని పోతుంది. ఒక వ్యక్తి త్రాగుడును కొనసాగించినట్లయితే కాలేయం ఇలా మొదట కొవ్వుతో నిండిపోయి తరువాత "సిర్రోసిస్" ప్రారంభమవుతుంది. జ్వరం వస్తుంది. పొత్తికడుపులో నీరు చేరుతుంది. కామెర్లు వస్తాయి. ఆకలి మందగిస్తుంది. కాలేయం ఉబ్బి పోతుంది. "సిర్రోసిస్" వచ్చినప్పుడు కాలేయపు కణాలు చితికి పోతాయి. దీనితో కాలేయం మామూలుగా చేసే పని చేయలేక పోతుంది. సిర్రోసిస్ అధికమయితే కొద్ది సంవత్సరాలలోనే మరణం భాయం అన్న మాట ;

మంచి తిండి తింటే ఎంత మద్యం పుచ్చుకొన్నా ఎలాంటి దుష్ప్రభావం వుండదని చాలామంది నమ్మకం. మంచి తిండి వుంటే మద్యం ప్రభావం కాలేయంపై ఉండదనడానికి ఆధారం ఏదీ లేదు. ఫలానా మందుబిళ్ళ మ్రింగితే ఎంత త్రాగినా ఫరవాలేదు. కాలేయానికి ఎమీకాదుఅనుకోవడం కూడా పొరబాటే; (డా॥ వి. బాలకృష్ణన్ వ్యాసం ఆధారంగ)

—ఆర్వీ

విశ్వకవి కళాపీఠం—గంగ తీట !

అయ్యా, తెలుగు విశ్వవిద్యాలయం లోని లలిత కళాపీఠం ఇకముందు "విశ్వకవి కళాపీఠం" గా వ్యవహరించబడునని, ఆ విశ్వవిద్యాలయ వాన్సెలరు ప్రకటించినట్లు ఆంధ్రపత్రిక (మే 11) ప్రచురించింది.

ఇది ఏమి వింత! పాయఖానాలకు ("తెలుగు మహిళా జిహెచ్ ప్రదేశం") మాత్రం "తెలుగు" తగిలిస్తూ, కళాపీఠం దగ్గరికి వచ్చేవారికి ఎవరి పేరో పెట్టడమా? నోబెల్ బహుమానం వచ్చేవరికి ఒక కవి విశ్వకవి అయిపోయినవాడా? ఈ తక్కు నోబెల్ ప్రయోజకులు త్రాగుబోతులకూ, వ్యభిచారులకూ వస్తున్నాయి. టాగోరును కించపరచే ప్రయత్నేలేదు. మీ సంస్కృతిని మీదు కాపాడుకోండని టాగోరు చెప్పిన ప్రధాన సందేశం. ఆ సందేశం పాటించక మన ప్రభుత్వం తన అందానుకరణ దోరణిని ప్రదర్శించింది. టాగోరు కళకు యోగ్య తాప్రతం ఇచ్చే భారం వేసుకోను కాని ఇది మాత్రం చెప్పగలను. టాగోరు కంటె గొప్ప లలిత (చిత్రలేఖన) కళాకారుడు మన దామెర్ల రామారావు. ఈయన పేరు పెట్టక. ఆయన పేరు పెట్టడంలో ఔచిత్యమేమిటని నా ప్రశ్న. టాగోరు పలికలలో, ఆయన త్రాసెటప్పుడు అక్షరాలు తప్ప పోతే వాటిని ఊరక కొట్టివేయక అవటనే చిన్న బొమ్మలుగా మార్చేవాడట! ఆయన చిత్రకళ ఆ విధంగా వికసించింది. టాగోరు ఎంత గొప్పవాడయినా, మనవారిని మనం గౌరవించుకోవడం మన విధి. అట్లు కాకపోతే తెలుగు విశ్వవిద్యాలయం ఉండేదిఎందుకు? కేంద్రం అది చేయలేదనీ, అది చెయ్యలేదనీ నిత్యం మొర పెట్టే మన "తెలుగు" గవర్నమెంటు, ఔత్తరాహిల పాడు పత్యాన్ని తమకు లామే మనపై రుద్దుతున్నాడు ఇది మన ఎముకల్లో గూడుకట్టిన దారిద్రక ధాందసత్వం. ఉదా. "తెలుగుగంగ" ఇట్టి మనస్తత్వాన్నే ఇటీవల, దక్షిణభారత ఇతిహాస మండలి అధ్యక్షుడు డా॥ అరవిందన్‌గాడు "గాంజెటిక్ ఇచ్" ("గంగతిట") అన్నాడు. ఎంత ఓజం.

సర్దే శాయితిడుమలరావు, 14-150. కమలానగరు, అనంతపురం-515001.

లేఖలు

అభ్యర్థన

అయ్యా.4వ గ్రూపు ఉద్యోగాల నియామకాన్ని ఎ.పి.ఎస్.ఎస్.సి. ఆధీనం నుంచి తప్పించి, జిల్లా సెలక్షన్ కమిటీలకు అప్పగించి, పై ఉద్యోగాల ఎంపిక కొరకు 26-5-1986 నాడు ప్రాథమిక పరీక్ష నిర్వహించడం మాలాంటి విద్యార్థులకు ఎంతో సంతృప్తికరమైన విషయమే.

కాని, మన జిల్లా సెలక్షన్ సభ్యులు ముఖ్యంగా మన జిల్లా కలెక్టర్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, అలాగే జిల్లా ఎంప్లాయిమెంటు ఆఫీసర్, కొన్ని ముఖ్యమైన వివరాలను దృష్టిలోవుంచుకొని; ఈ ఉద్యోగం భారీను అర్హత చేయగలరని కోరుతున్నాను. ముఖ్యంగా దాదాపు 10 నుంచి 15 సంవత్సరాల పైబడి . జిల్లా ఎంప్లాయిమెంటు ఆఫీసులో సీనియారిటీ కలిగి వున్న నాలాంటి వెనుకబడిన తరగతులలోని చేనేత వృత్తిగల వారికి, అలాగే ఈ ఉద్యోగ ప్రయత్నాలలో చివరికి వయోపరిమితిని కోల్పోయినవారికి కూడ, ప్రత్యేకంగా ఉద్యోగాలు కల్పించి, న్యాయం చేయాలని మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా, దాదాపు 4 సం॥నుంచి ఇంత వరకు, మన జిల్లా ఎంప్లాయిమెంటు వారి నుంచి ఏ ఒక్క ఉద్యోగము కొరకు ఏటుపు రాకపోవడం కూడా చాల విచారకరమైన విషయమే

ఎస్. క్రిష్ణ ఎంప్లాయిమెంటు రిజెం. 355-80.ఎస్.ఎస్ 11-11-1971. గుండుమాల్. (మహబూబునగర్.)

అభినందనీయులు

అయ్యా. 11-5-86 ఆంధ్రపత్రిక ఆదివారం అనుబంధంలో మెక్సికోలో జరుగనున్న "ప్రపంచ కప్‌ఫుట్‌బాల్" పోటీల గురించి చక్కగా వివరించిన శ్రీ ముకరమ్ అభినందనీయులు. మన భారత జట్టు ఈ పోటీలలో పాల్గొనే అర్హత పొందలేకపోయినా, సెమీఫైనల్స్ ఫైనల్స్ పోటీలను నేరుగా ప్రసారం చేయడానికి కృషి చేయుచున్న దూరదర్శన్‌కు నా కృతజ్ఞతలు.

మూడు సార్లు వరుసగా ఈ కప్‌ని గెలుచుకున్న బ్రెజిల్ జట్టు గెలుస్తుందో లేక గత సంవత్సరం విజేత ఇటలీ గెలుస్తుందో లేక మేటి జట్లయిన ఇంగ్లండు, పశ్చిమ జర్మనీ, ఉరుగ్వే,పీటిలో ఈ ప్రతిష్టాకరమైన ఈ ప్రపంచ కప్‌ని ఎట్టు గెలుచుకుంటుందో అని ప్రపంచ "ఫుట్‌బాల్ అభిమానులు"వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.

బి. వి. రామకృష్ణ (మొదటి ఏడాది పాలిటెక్నిక్ ఎల్ ఇ ఇ) ఏలూరు.

తెర వెనుక ఆర్టిస్టు

అయ్యా, మనిషికి, సినిమాకి దగ్గర పోలికలున్నాయి. మనిషిలో ఎన్ని అవయవములున్నవో సినిమాలో కూడా అన్ని అవయవములున్నవి. సినిమా తెరమీద నటులకంటే తెర వెనుక కృషి చేయు సాంకేతిక నిపుణులగూర్చి మీరు ఎప్పుడైనా ఆలోచించారా?

అహోరాత్రములు శ్రమించి పని చేయు దర్శకుడు, ప్లేబాక్, ఫోటోగ్రాఫర్, మేకప్ మేన్, క్యాస్ట్యూమైర్స్, ప్రొడక్షన్ మేనేజరు, సైటర్స్, డ్యాన్సర్స్, ప్రొడక్షన్ బోయిలు వదేపాట్లు ఎప్పుడైనా గమనించారా? తెరమీద కనిపించే ఆర్టిస్టులకన్నా తెర వెనుక కష్టించే ఆర్టిస్టులు ఎందరో వున్నారు. వారి సంక్షిప్త చరిత్రను పత్రికలు టి.వి, సినిమాల ద్వారా పరిచయము ప్రచారము ఇస్తే దాహ్య ప్రపంచానికి ఒక అవగాహన, అభిరుచి ఏర్పడుతుంది. ఎన్నో శీర్షికలు ప్రవేశ పెడుతున్న ఆంధ్రపత్రికవారు ఈ అవకాశం పాఠకులకు అందజేస్తారని ఆశిద్దాం.

బాస్కరరాజు ఎస్., ఏలూరు.

సమ్మె

అయ్యా, ఉపాధ్యాయులు 19 రోజులు సమ్మె చేసిరి. సమ్మె కాలాన్ని 7రోజులు స్పెషల్ లీవు మరియు 12 రోజులఆర్జిత సెలవుగా ప్రభుత్వము సర్దియున్నది. ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవు సంవత్సరానికి 2స్వర రోజులు మాత్రమే, అనగా ఈ సమ్మె వల్ల ఉపాధ్యాయులు 5 సం. వత్సరాలుగా కూడబెట్టుకొన్న ఆర్జిత సెలవు హరించుకొనిపోయింది. ఇది ఉపాధ్యాయులకు చాలా బాధాకరమైన విషయము.

వివిధ ఉత్తర్వులవల్ల ఉపాధ్యాయులు వేసవి సెలవుల్లో పని చేసిరి. వివిధ తరగతుల పరీక్షలను వేసవి సెలవుల్లోనే జరిపిరి. ఇప్పటికి కూడా 10వ తరగతి పరీక్ష పేపర్లు వేసవి సెలవుల్లోనే దిద్దుచున్నాడు. 7వ తరగతి పరీక్షల పేపర్లు కూడా వేసవి సెలవుల్లోనే దిద్ద వలసియున్నది. ఈ విధంగా ఉపాధ్యాయులు వేసవి సెలవుల్లో అంతా పనిచేస్తూనే ఉండవలసి వస్తుంది, ఇది తప్పనిదార్యత.

సమ్మెలు లేని పాలనలు ఉండవు. కావున, 12 రోజుల సమ్మె కాలాన్ని మామూలు సెలవులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించి ఉపాధ్యాయులకు 12 రోజులను అవసరాలకు ఉపయోగపడేట్లు సానుభూతితో ఉత్తరువులు జారీ చేయగలరని కోరుచున్నాను.

జి. పద్మాజీరావు. 7-56. కాడిపత్రి 515 411.

ఉత్తరకాండ

—యమిశల పద్మజాక్షప్రసాదు

15వ సర్గ

విష్టబ్ధం పుష్పకం దృష్ట్వా హ్యాగమం కామగంతృతం
అచింతయ ద్రాక్షసేంద్రః సచివైస్తై సమావృతః 4

ఆగిపోయిన విమానాన్ని అట్టే చూసి రావణుడు మంత్రులతో ఆలోచించాడు. కోరిన చోటకి విరాటంకంగా వెళ్లే యీ పుష్పకం ముందుకి వెళ్ళదేమి?

కిం నిమిత్తం చేష్టయామే నేదం గచ్ఛతి పుష్పకం
పర్వతస్యో పరిష్టస్య కర్మేదం కస్యచిద్భవేత్ 5

నేను కోరినట్టుగా యీ పుష్పకం వెళ్ళదు ఏమి కారణమో? లేక పర్వతం పైన ఎవరో ఉండి దీని గమనం విరోధించారా?

తతోఽబ్రవీత్తదా రామః మారీచో బుద్ధికోవిదః
నేదం నిష్కారణం రాజన్ ! పుష్పకం యన్నగచ్ఛతి 6

అలా చింతగా ఒకింత చింతగా రావణరాజుగా బుద్ధిమంతుడు మారీచుడు అ రాజుకి తగిన మంత్రి అన్నాడు. రాజా! పుష్పకం ముందుకి వెళ్ళ లేదంటే కారణం లేకుండాపోదు, అదేదో వుంది.

(సశేషం)

డెయిలీ సీరియల్

తెరచాటు దీపం

భమిడిపాటి వెంకటేశ్వర్లు

(గత సంచిక తరువాయి)

84 చక్రవర్తి మాటలకు అడ్డు పడ్డాడు. విశ్వనాథ్

"మరీ అంతగా పొగడకండి... స్వార్థం కన్నా త్యాగవత్వమే గొప్పది. అనువమని పెంచడం, పెద్ద చేయటం నాకేమీ కష్టం అనిపించటంలేదు. మొదట్లో యిబ్బందిఅనిపించింది. పద్దుకోటంలోవున్న సరదా తెలనింది. కొన్నాళ్లుఅమ్మ పెంచింది. ఇంటి దగ్గర శిశు కేంద్రంలో మరికొన్నేళ్ళు...ఇప్పుడు స్వతంత్రంగా నిలబడగల్గే స్తోమత అలవడిందితనకు." గర్వంగా చెప్తుంటే కళ్ళు చెమర్చాయి.

"మరి యిప్పుడు మీదు అనువతిలో వున్నాడుగా... అనువమని ఎవరికి అప్పగించాడు ?" ప్రశ్నించాడు చక్రవర్తి.

"చూడండి చక్రవర్తీ... కాలాన్ని ఎవరూ వెనక్కు తిప్పలేదు. జ్ఞాపకాలు గత కాలాన్ని ప్రస్తుతానికి రప్పించగలవు... నా వూహా సుందరి... నా చిత్రాల అభినేత్రి యిన్నేళ్ళ తరువాత తిరిగి నా కంటికి కనిపించింది. అనువమకు జిక్ షాపులో కనిపించింది అ మనాత. మా యింటికి తీసుకెళ్ళింది. మా కోలీగు యింటికెళ్ళి యీ ఎక్సిడెంటు విషయం చెప్పాడు పాపం. మనాం సన్ను చూపేందుకొచ్చి నా అనువమను తనతో పాటు తీసుకెళ్ళింది... ఒకనాడు నేను చేసిన చిన్న పొరపాటు వల్ల... ఆమె నా చేతికి "టిక్ ట్వెంటీ" సీసా యిచ్చింది, నోటికొచ్చిన తిట్లన్నీ తిట్టింది. ఇప్పుడు ఆమెలో ఎంతో మార్పు గమనించాను".

చక్రవర్తి అతని నోటికి బ్రేకు వేసాడు.

"ఎక్కువగా స్ట్రెయిను అవకండి." చక్రవర్తి క్లుప్తంగా అన్నాడు. అతనిలో చిన్న అనుమానం. ఎంత గొప్పకర్త అయినా, తన భార్యను మరో వ్యక్తి దృష్టిలో గొప్పగా వూహించలేడు. ఆలోచనలు ఎంతో దూరం తీసుకెళ్ళసాగాయి. బహుశా యిది మానవసహజమేమో ;

"ఎందుకు తీసుకెళ్ళింది మీ మనాత...అమెకు పిల్లలు లేరా? ఆమె భర్త అనుమానించడా ?" చక్రవర్తి సూటిగా అడిగాడు.

"దేవుడు అన్యాయం చేసాడు ఆమెకు. పాపం సహృదయంతో అర్థం చేసుకునే భర్త నిచ్చినా, సంతానాన్ని ప్రసాదించలేదు... అందుకేనేమో, అనువమని చూడగానే తనతోపాటు తీసుకెళ్ళింది ;" విశ్వనాథ్ చెప్పాడు.

అయిదు నిమిషాల తరువాత చక్రవర్తి వెళ్ళిపోయాడు.

★ ★ ★

"నువ్వు అనువతికెళ్ళి విశ్వనాథ్‌ని చూసావా ? అడిగాడు చక్రవర్తి. అ ప్రశ్న సౌమ్యంగా అడిగినట్లుగా లేదు. అనుమానం, సందేహంతో వున్నట్లుగా వినిపించింది, ఓ క్షణం మనాత కంగారుపడింది.

జరిగిందంతా చెప్పాడు అతను. ఆమె కూడా అలాగే చెప్పింది.

"మనం అనువమని పెంచుకుందామా ?" అడిగాడతను.

ఉలిక్కిపడింది మనాం. ఏం చెప్పాలో తోచలేదు వెంటనే, "ఇప్పుడా ప్రసక్తి దేనికి ?" అందామె.

"మనకెటూ పిల్లలు లేరు. ఇక పుట్టే అవకాశం. అక్క కూడా లేదు. అనువమను యీ విధంగా ఆ దేవుడు పంపాడేమో ?"

మనాతకు తనకొచ్చిన కలగుర్తు కొచ్చింది.

"పెంచటం, చదువు చెప్పించటం వరకే వరాలేదు. కాని పెళ్ళిచేయాలి; ఎలా చేస్తాం? ఎవరు చేసుకుంటారు? ఆ పిల్ల కులం ఏమిటో...ఎవరికి పుట్టిందో... ఎందుకు వదిలేసారో?"

కులం మతం గురించి ఎవరుఆలోచిస్తున్నారు? అయినా నేను విన్న పెళ్ళాడలేదు; మన్నువ్ శీలాన్ని శాశ్వతంపెట్టి, చదువు తెచ్చుకున్నా నేను చేరదీయలేదు; కనీసం ఆ పాప అయినా నీకు దక్కలేదు; ఇప్పుడు అనువమని చేరదీస్తే నష్టం ఏమిటి? చక్రవర్తి మనాత భావాలు గమనిస్తూ చెప్పాడు.

"కాని విశ్వనాథ్ యివ్వడ్డూ!"

"అతని స్తే తీసుకోటం జరుగుతుందా?

మనాత మాట్లాడలేదు.

ఆ రాత్రంతా మనాత అనువమ గురించి, చక్రవర్తి మాటల గురించి ఆలోచిస్తూనే వుంది.

(ఇంకా వుంది)

దినఫలం

21-5-1986 బుధవారం శక సం 1908 - వైశాఖం-31

మేషం — అడుగంగానే సహాయంచేయటం మీకు అలవాటు. అంతా అలాగే ఉంటారని అనుకోరాదు. తీసికొన్న పైకం యివ్వటానికి కూడా కొందరు యిబ్బంది పడతారు.

వృషభం — విలాస వస్తు సేకరణకు అవకాశమున్నది. వస్తువులు వ్యాపారానికి అవసరమైన వ్యవహారం సామకూలం కాగలదు. ధనదాయానికి అవకాశమున్నది. బంధువులు యింటికి రానున్నారు.

మిథునం — అవకాశవాదులను, స్తోత్రపాఠకులను దాపునకు రానీయకండి. విద్యాభివృద్ధికి అవకాశమున్నది. "సీట్లు" సేకరణ యందు విజయులవుతారు.

కర్కాటకం — నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది స్థిరాస్తివి. గూర్చిన వ్యవహారాలు ఒక రేవునకు రాగలవు. అప్రయత్నంగా ధనం అందవచ్చు.

సింహం — కుటుంబ కార్య తత్పరతకు అవకాశమున్నది అనుకొన్న సంబంధం తృటిలో తప్పి పోవటం గమనించారుగా ! జాగ్రత్త పడండి.

కన్య — అన్నివిధాలా మేలైన దినం, ఇంటిపుణ్యకార్యమో ఇతరకార్యమో జరుగుటకు అవకాశమున్నది. రాజకీయంగా మీకు పదవకాశం లభ్యం కాగలదు.

తుల — చాలా రోజుల క్రితం, మీతో మర్షణపడి వెళ్ళినవాడు హఠాత్తుగా యింటికి రానున్నాడు. అస్తి సంబంధాన చెప్పదగిన అవకాశమున్నది.

వృశ్చికం — స్థితియందు అంతో యింతో మేలుంటుంది. వ్యాపార రీత్యా దూరం పుంజుకొంటాడు. అధిక విద్యార్జనకు కొందరకు అవకాశాలున్నాయి.

ధనుస్సు — వ్యవహారం ఏదైనా ఉంటే సానుకూలం కాగల దినం. వ్యాపార విస్తరణ యందు విమర్శలు కాగలవు, గమనించి యత్నించండి.

మకరం — అయినవారి సంబంధాన్ని గూర్చి మీద పడిన భారత్రయం తొలగును. ఇక కార్యం నెరవేర్చుకొనుటయందు విమర్శలు కాగలవు.

కుంభం — ధనదాయమున్నది. మాటకు విలువ పెర

నిర్మాణంలో వున్న చెయ్యేరు ప్రాజెక్టు స్పిల్ వే దృశ్యం

చెయ్యేరు ప్రాజెక్టు స్థలం వద్ద బయటపడిన నీటి గుహలు

చెయ్యేరుప్రాజెక్టు రైతులకుఆశాకిరణం

కడపజిల్లా రాజంపేట పంచాయితీ సమితి ప్రాంతం ఎలాంటి ఎర్రిశమకు గానీ, నీటి ప్రాజెక్టుకు గానీ నోచుకోలేదు. ఈ ప్రాంతీయులలో దాదాపు 85 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి వుంటారు. వీరి వ్యవసాయానికి మూల ఆధారం వాగులు చెరువులు కావడంచేత అది వరుణ దేవుని కటాక్షంమీద ఆధారపడి వుంటుంది. అందుకే ఈ ప్రాంతంలో కడుపు రక్కసిని తడిచూ విలయతాండవం చేస్తూ వుంటుంది.

దయనీయ స్థితిలో వున్న ఈ ప్రాంతపు రైతాంగం స్థితి గతులను చెడుగు పరచాలనే ఉద్దేశంతో మన రాష్ట్రప్రభుత్వం రాజంపేటకు దాదాపు 25 కి.మీ దూరాన్నున్న దాహూదా నదిపై 1976లో రు. 865.63 లక్షల అంచనాతో చెయ్యేడు ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టింది. అప్పటి మన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఏప్రిల్ 20 (1976)న దీనికి శంఖుస్థాపన చేశారు. 1976-77లో మొదటి విడతగా ప్రభుత్వం రు. 20 లక్షలు విడుదల చేయడంతో ప్రాజెక్టుపని ప్రారంభించారు.

రాజంపేట రైతాంగానికి కల్పతరువైన దాహూదా నది చిత్తూరు జిల్లాలోని మదనపల్లెలో పుట్టింది. దీంధ మాండవ్యా నదులు దీని ఉప నదులు. 160 క్యూసెక్కుల శక్తిగల ఈ ప్రాజెక్టు పూర్తయితే థర్డ్ కాలంలో 23.100 ఎకరాలు, రబీ కాలంలో 7700 ఎకరాలు చెడువుల క్రింద 800 ఎకరాలు సాగవుతాయి. దీని కాల్వ పొడవు 23.63 కి.మీ, రాజంపేట మండలంలోని అరెపాడు, మందపల్లి, శ్రీరంగరాజపురం, శేషమాంబపురం, అగ్రహారం, కొత్తపల్లి, హస్తవరం, బహిరాజుపల్లి, మన్నూరు, రాజంపేట, అనంతరాజుపురం, బ్రాహ్మణపల్లి, ఊటుకూరు, మిట్టమీదపల్లి, పుల్లంపేట మండలంలోని గోపవరం, దేవసముద్రం, అనంతయ్యగారిపల్లె, పుత్తనవారి పల్లె, పుల్లంపేట గ్రామాలు ఈ ప్రాజెక్టువల్ల ప్రయోజనం పొందుతాయి.

అదిక పంటల ద్వారా రైతాంగానికి ప్రతి ఏటా రు.858.04 లక్షల ఆదాయం లభిస్తుంది.

1976-77లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కావలసిన అదనపు జలాలు విడుదల చేసే అలుగులపై అడ్డంగా వున్న ఒక పెద్ద కొండను దాదాపు 20 మీటర్లు పొడుగునా త్రవ్వవలసి వచ్చింది. అది త్రవ్విన తర్వాత కొండ అడుగులలో 13 సొరంగాలు బయల్పడ్డాయి. వాటి నిండా నీరున్నాయి. ఆ నీటిని తొలగించడానికై అత్యున్నతమైన సాంకేతిక విలువలున్న మోటార్లను అమర్చి రాత్రింబవళ్ళు నెలలు జులకు పైబడి కృషి చేసినా అందులోని నీరు అరగలేదు, తరగలేదు.

1980 నవంబరు మాసంలో ఇది జరగగా అప్పటికే ఈ ప్రాజెక్టు నిర్మాణానికై రు 3 కోట్లకు పైబడి ఖర్చు చేశారు.

బయల్పడిన సొరంగాలలోని ఊట నీరు తరగని కారణంగా ప్రత్యామ్నాయం అర్థం కాక అధికారులు ఈ విషయాన్ని ఉన్నత స్థాయి సాంకేతిక నిపుణుల సలహా సంఘానికి నివేదించారు. అప్పటి ప్రిన్సిపల్ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ బి.ఎన్. రామన్‌తో పాటు ఉన్నతి స్థాయి సంఘ సభ్యులు ప్రాజెక్టును సందర్శించి,విషయాన్ని పరిశీలించి వెళ్ళారు.

అంతలోగా ప్రజల్లో నిరాశ, నిస్పృహలు చెలరేగాయి. అయితే ఆ తర్వాత ఉన్నత స్థాయి సంఘం దీనికి ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచించింది. ఈ గుహలను నిమ్మెంటు, నీటి మిశ్రమంతో భర్తీ చేసి అలుగులు నిర్మించే దశ మార్పు చేయాలని సిఫారసు చేసింది. ప్రస్తుతం అధికారులు గుహలను పూడ్చే కార్యక్రమంలో నిమగ్నులై ఉన్నారు.

అనేక జాలీల నిమెంటు ఈ గుహలను పూడ్చటానికై వినియోగించవలసిందిగా వస్తోంది.

1976లో రు. 865.63 లక్షల అంచనాతో చేపట్టిన ఈ ప్రాజెక్టు నేటి అంచనా రు. 2582.30 లక్షలు, ఇంత వరకు దీని నిర్మాణానికి రు 971.94 లక్షలు ఖర్చు చేశారు. మొత్తం పని పూర్తి చేయటానికి సాంకేతిక కార్య నిర్వాహక అధికారుల అంచనా ప్రకారం 1986-87 సంవత్సరానికి రు. 450 లక్షలు, 1987-88 సం. రు. 500 లక్షలు 1988-89 సం. 660.36 లక్షలు కావలసి వుంది. 1986-87లో ప్రభుత్వం రు. 125 లక్షలు విడుదల చేసింది.

ప్రాజెక్టు నిర్మాణానికి కావలసిన నిధులను సమకూర్చడానికి నెదర్‌ల్యాండ్ ప్రభుత్వం తమ సంసిద్ధతను వ్యక్తం చేసిందని అధికారులు తెలిపారు. వాటిని ప్రభుత్వం సకాలంలో అందజేయగలిగితే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి జులై 1989 నాటికల్లా నీరు అందివ్వగలమని ప్రాజెక్టు కార్యనిర్వాహక సాంకేతిక అధికారి శ్రీ పై, చంద్రశేఖరరెడ్డి తెలిపారు.

కడపు రక్కసి కోరల మధ్యతడుచూసరమసమవుతూ గుక్కెడు నీటికై తపించిపోతూ రైతాంగం మండిపోతూ సమస్య నుండి విముక్తి పొందే భవిష్యత్తులో పట్టని పైర్లతో నిండి అన్నపూర్ణగా తమ రూపురేఖలు దిద్దుకొనే ఆశాకిరణాలు నేడు అనేకం కన్పిస్తున్నాయి.

-లాల్‌మహ్మద్ యాకూబ్

నకిలీ పింఛన్ల అధికారి

తెనాలి, మే 20: పబ్ కలెక్టరుకార్యాలయం నుండి వచ్చామని గ్రామాల్లోని ప్రజలను మోసగించి వేలాది రూపాయలు దోచుకున్న నకిలీ అధికారి ఉదంతం తెలియ వచ్చింది.

ఒకవ్యక్తి మోరంపూడిపెళ్ళిలక్కడి మాజీ సర్పంచ్‌ని కల్సి పబ్‌కలెక్టరు కార్యాలయం అధికారినని నమ్మించాడు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వితంతు, వికలాంగుల పంక్షేమ, వృద్ధాప్య పెన్షన్‌ల మంజూరుకు ఇక రెండు రోజులలో అప్లికేషన్‌లు పెట్టుకోవాలని లేకపోతే పంపిణీ వరకు వీలులేదని ఈ పెన్షన్‌లకు అర్హులైన వారిని పిలిపించవలసిందిగా ఆ మాజీ సర్పంచ్‌ని నమ్మించాడు.

ఒక గంటలోగా బిలబిలమని జనం పరుగులెత్తుతూ వచ్చారు. ఆ నకిలీఅధికారి వారితో ఇక రెండు రోజులే గడువున్నందున ఒక్కొక్కరు రు 14ఇస్తే అప్లికేషనులు పోటోలు అన్ని వివరాలు కానే చూస్తానని అనటంతో వెంటనే డబ్బులు తెచ్చి అతనికిచ్చారు. సుమారు రు.400 దాకా అక్కడ సంపాదించినట్లు తెలిసింది. అంతేగాక ఆ వ్యక్తి అదే రోజు కొల్లూరు,నెమురుపాడు ఇతర కొన్ని గ్రామాలలో ఇలాగే మోసగించి డబ్బు తీసుకొని వెళ్ళినట్లు ప్రజలు ఆలోచిస్తున్నారు.

ఈ విషయం తెలిసిన అసలు అధికారులు ఆయా ప్రాంతాలకు వెళ్ళి విచారించి ఇదంతా మోసమని అలాంటి పెన్షన్‌లకు పైసా గూడా ఖర్చు పెట్టి నక్కర లేదని అలాంటి వారిని నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. (క)

కనిగిరి తాలూకా అభివృద్ధికి కాశిరెడ్డి కృషి చేయాలి

పామూరు, మే 20: ముఖ్యమంత్రి శ్రీ రామారావు మంత్రిమండలిలో ప్రకాశం జిల్లా కనిగిరి శాసనసభ్యులు శ్రీ ముక్కు కాశిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వడం పామూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు శ్రీ గోళ్ళ చెంచునాయుడు, కనిగిరి, పెద చెర్లోపల్లి మండలాల తెలుగుదేశం అధ్యక్షులు శ్రీ వెంకటరెడ్డి శ్రీ సుబ్బారావు ప్రముఖ రైతు నాయకులు గోసుగుంట రమ, లోనముక్కుల మాల కొండారెడ్డి హర్షం ప్రకటించారు. కనిగిరి తాలూకా వెనుకబడింది. స్వాతంత్ర్యం వచ్చినది. మొదలుకొని ఇప్పటికి రాష్ట్ర మంత్రివర్గంలో కనిగిరి శాసన సభ్యులకు అవకాశం లభించలేదు. ఈ కొరతను శ్రీ కాశిరెడ్డి తీర్చినాడు అని వారు అంటూ, జిల్లా శ్రీ కాశిరెడ్డి అధ్వర్యాన అభివృద్ధి చెందగలదు అనే ఆశాభావం వ్యక్తపరిచారు. (క)

ఏ.సి.బి. అధికార్లచే టవున్ ప్లానింగ్ సూపర్ వైజర్ అరెస్టు

శ్రీకాకుళం, మే 20: అవినీతి నిరోధక శాఖ అధికార్లు శ్రీకాకుళం పురపాలక సంఘంలో టవున్ ప్లానింగ్ సూపర్ వైజర్ కె.వి. రమణను లంచం సంబంధమైన ఆరోపణలపై అరెస్టు చేశారు. అంతకుముందు నరసన్నపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సీతారామన్నను శ్రీకాకుళంలో ఇల్లు కట్టుకోటానికి టవున్ ప్లానింగ్ ఆఫీస్ వారిని సంప్రదించారట. రు. 2 వేల ఇవ్వాలని వారు అడిగారట. ఈ సమాచారంతో ఏ.సి.బి. ఇన్‌స్పెక్టరు శ్రీ శశికుమార్ రాజు దాడిచేసి టవున్ ప్లానింగ్ సూపర్‌వైజరును అరెస్టు చేసినట్లు పేర్కొనబడింది. (క)

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ఇబ్రాహీంపురం నుండి బెజవాడ వెడుతున్న లారీ పైకి పోయినందున మాకవరం దగ్గర విరిసి ఉండగా, వెనుక నుండి మరియొక లారీ దూసుకుపోగా దొరస్వామి (25) అనే కృష్ణలంకకు చెందిన అస్సామి మృతి చెందాడు. వీరిద్దరికి గాయాలు తగిలాయి. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (క)

అమ్మనబ్రోలు ఆరోగ్య కేంద్రం దుస్థితి

అమ్మనబ్రోలు, మే 20: 1967లో ప్రారంభమయిన "అమ్మనబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం" నేడు రోగులకు అవసరాలకు తగినంతగా అభివృద్ధి జరగలేదు. ఈ ఆరోగ్య కేంద్రంక్రింద 12 రెవిన్యూ గ్రామాలు 82 శివాడు గ్రామాలు వున్నాయి.

ఈ కేంద్రంలో 10 మంది ఆరోగ్య సిబ్బంది, ఒక నర్సు కంపౌండరు పామర్తిక మార్గదర్శకులు 51 మంగువున్నారు. మొదట్లో ముగ్గురు డాక్టర్లు వుండేవారు. తర్వాత ఒక లేడీ డాక్టరు, ఒక మేల్ డాక్టరు వుండేవారు. చివరకు గత 2 సంవత్సరాల నుంచి ఒకే ఒక డాక్టరు వుంటున్నారు.

ఈ ఆరోగ్య కేంద్రంలో యిటీవల రోగుల సంఖ్య రోజు రోజుకూ గణనీయంగా తగ్గిపోతోంది. యిందులకు ప్రధాన కారణం యిక్కడి పనిచేసే సిబ్బంది నిర్లక్ష్యం ఈ కేంద్రంలో ఉన్నమందులు కుటుంబ నియంత్రణ చేయించుకున్న వారికే సరిపోవటంలేదు. యిక్కడఉన్న మందులు త్రుప్పుపట్టి విరిగిపోయి వున్నాయి డాక్టర్ ఎప్పుడు వస్తారో, అసలు వారో కూడా అక్కడవున్న సిబ్బందికే తెలియదు.

ఈ కేంద్రంలో లేడీ డాక్టరు పదవి గత 5 సంవత్సరం నుంచి ఖాళీగావుంది, యిక్కడి డాక్టరు క్వార్టరు గత సంవత్సరాలుగా ఖాళీగానే వుంది. ఈ బిల్డింగు కట్టిన తర్వాత యిందులో పట్టుమని నెల రోజులుకూడా ఎవరూ లేరు. పారిశుద్ధ్యం సిబ్బందిలో క్రమశిక్షణ లోపించిన ఈ ఆరోగ్య కేంద్రమును అభివృద్ధి చేయ్యాలని ప్రజలు కోరుతున్నారు. (క)

దీపాలు వెలిగించండి కుక్కల బెడద నివారించండి !

పీలేరు, మే 20: పట్టణంలో క్రాస్ రోడ్డునుంచి, రైల్వేస్టేషన్ రహదారిలో వీధిదీపాలు పూర్తిగా వెలగడంలేదని, కొన్నిచోట్ల పూర్తిగా దీపాలు లేవని స్థానిక ప్రజలు వాపోతున్నారు. సినిమాలకు వచ్చి వెళ్ళే ప్రేక్షకులకు, విద్యార్థులకు ముఖ్యంగా డ్యూటీకి వెళ్ళి తిరిగి యింట్లకు చేరుకునే సిబ్బందికి మరింత యిబ్బందిగా వుందని, వీటికితోడు వీధి కుక్కల బెడద వుందని, ఈ కుక్కలు ఎందరినో కరిచినప్పటికి వంధంయితి వారు లగిన చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు దాదపడుతున్నారు. వెంటనే తగు చర్యలు తీసుకుంటారని ప్రజలు భావిస్తున్నారు. (క)

పశుగ్రాసం కొరత

పీలేరు, మే 20 : చిన్నగొట్టిగల్లు పంచాయితీ సమితి పరిధిలోని అయిదు మండలాలలో పశువుల మేతకు తీవ్రమైన కొరత ఏర్పడింది. పలితంగా కొందరు రైతులు తమ పశువులను కసాయిలకు తరలిస్తున్నట్లు తెలిసింది. పీలేరులో పాలశీతీకరణ కేంద్రం వున్నందున సమితి పరిధిలోని వాణిజ్య వ్యాపారులు పెర్సీ అవుం కొనగోలుకై విరివిగా సబ్సిడీ ఋణాలిచ్చారు. అయితే ప్రస్తుతం ఈ అవులకు మేతకొరత కారణంగా పాల దిగుబడి కూడ తగ్గింది. వీటి మేత కొరకై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వెంటనే ప్రభుత్వం సబ్సిడీ పద్ధతిలో పశుగ్రాసం సరఫరా చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆంధ్రపత్రికే పాఠకులకై చక్కటి అవకాశం!

కళ్యాణవేదిక
ఉచిత సమాచారం

మంచి సాంప్రదాయ కుటుంబానికి చెంది 32 సం॥రల వయస్సు 5 అడుగుల ఎత్తు 10వ తరగతి వరకు చదువు ఎడుపు రంగు గల అందమైన అదుపేల నియోగి బ్రాహ్మణ వధువుకు భారద్వాజ గోత్రం కాని స్థిరమైన ఉద్యోగం చేయుచున్న నియోగి బ్రాహ్మణ వరుడు కావలెను వివరములతో దాక్సు నెం. 2880 ఆంధ్రపత్రిక, విజయవాడ-3.

* * *

బి. ఎ., బియిడి ప్యాసయి(ప్రభుత్వ స్కూలు నందు ఉపాధ్యాయునిగా పని చేస్తున్న 5.11" ఎత్తు2 స్నర లక్షల స్థిరాస్తి కలిగి బ్రహ్మణ కుటుంబమునకు (ద్రావిడులు) చెందిన అందమైనవధువునకు అదే కులమునకుచెందిన కాకాభేదములేదు అందమైన యువతి కావలెను. ఉద్యోగం చేయువారికి ప్రాధాన్యత, వధువివయస్సు 25 సం॥లు, దాక్సు నెం. 2881 ఆంధ్రపత్రిక, విజయవాడ - 3

* * *

తెల్లగా, అందంగా, 30 సం, కలిగి పదవ తరగతి వరకూ చదివిన ఆర్య వైశ్య వధువుకు, 36 సం. లోపు వయసుకలిగిన వుద్యోగము లేదా వ్యాపారము చేయు, ఆర్యవైశ్య యువకుడు వరుడుగా కావలెను. ఫోటో. వివరాలతో సంప్రదించేది, దాక్సు 2882 ఆంధ్రపత్రిక, విజయవాడ-3.

* * *

అబ్బాయి బి.కామ్ పాసై ఒక ప్రయివేటు సంస్థలో నెలకు రు. 1000లు సంపాదిస్తున్నారు. కాపు కులం, స్వగ్రామం బందరు, వయస్సు 30 సం॥లు, ఎత్తు 5అ. 4అం, అదేకులానికి చెందిన బి,యిడి చదివిన అమ్మాయి కావలెను, దాక్సు నెం. 2883, ఆంధ్రపత్రిక, విజయవాడ-3.

* * *

వయస్సు 23 సం. లు చదువు 7వ తరగతి, రంగు ధామనఛాయ, ఎత్తు 5-10" గంటూరు నల్ల చెరువులో 210 వ, గల గల స్వగృహము కలదు. అర్యవైశ్యులు,గోత్రం సూర్యల గోత్రం. మేనమామ గోత్రం మిదునకుల ఉద్యోగము-క్యాషియరు నెలకు 700లు ఆదాయము కలదు, ఈతనికి తగు వధువు కావలను, దాక్సు నెం. 2884 ఆంధ్రపత్రిక. విజయవాడ. 3

* * *

వధువు-27 సం॥ ఆంధ్ర బ్రాహ్మణ వెలనాటి వైదికులము. హరితసగోత్రం. ఎత్తు 5-3 తెలుపురంగు. దూపవతి. బియస్‌సి. బియిడి, యంయస్‌సి, పార్టు-1 హిందీలో "సాహిత్య విశారద్" పాసయి ప్రస్తుతం టీచరుగా పనిచేయుచున్నది. దైవభక్తి ఇంటి వసులందు ఆశక్తి. ఆధునిక భావాలు కలిగియున్నది. తెలుగు హిందీ, మరాఠి ఇంగ్లీషు భాషలు తెలియును. కాలు పట్టింపులేదు. కనిపించడిగ్రీపొంది గవర్నమెంటులోగాని, విద్యా సంస్థలోగాని ఉద్యోగం చేయుచున్న 29నుండి 33లోపు వయసుగల బ్రాహ్మణ అలవాటులేని బ్రాహ్మణ వైదీకి కులమునకు చెందిన వరుడు కావలయును. దాక్సునెం. 2885 ఆంధ్రపత్రిక, విజయవాడ-3

* * *

స్టేట్ బేంకులో కాయమైన ఉద్యోగము కలిగిన అందమైన తెలుగు బ్రాహ్మణ అమ్మాయికి వరుడు కావలెను. వయసు 26 హరితస గోత్రము, చదువు బిఎస్సీ. ఈమె అక్క బి ఎస్సీ. బియిడి వయసు 28 ఉద్యోగ ప్రయత్నంలో వున్నది. పై యిద్దరికి కాయమైన ఉద్యోగము కలిగి ఉన్నత బ్రాహ్మణ యువకుల నుంచి దరకాస్తులు కోరడమైనది, అపక్తి గల వారు దాక్సు నెంబరు 2886లో ఆంధ్రపత్రిక, విజయవాడ-3

ఇది నాలో దృక్పథం

ఏదీ స్త్రీల దైవత్వం?

ఇక్కడ అడదాన్ని పూజేనా చేస్తాడు గాని మనిషిలా మాదరన్నమాట అని పిస్తుంది. ఇళ్లకాలు వల్లె వేస్తూంటే, దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మగవారితో సమానంగా స్త్రీలు పాల్గొన్నారు. జాతీ దెబ్బలు తిన్నారు. జైళ్ళకి వెళ్ళారు. కులం, మతం, సెక్సు బేధం లేకుండా అంత గొప్ప పోరాటంలో భాగస్వామ్యం పొందిన మన స్త్రీలు యిప్పుడెందుకు యిలా వున్నారు? పని జరగడం ముఖ్యం అది స్త్రీలు సాధించినా పురుషులు సాధించినా ఏమిటి తేడా అని నమ్మిన గాంధీజీ జనాభాలో సగానికి పైగా, మగవారిలో అర్ధభాగంగా వున్న స్త్రీల పాలు పంచుకోనిదే ఏ ఉద్యమం విజయవంతం కాదని నమ్మారు గాంధీ, కాని తదుపరి ఏం జరిగింది? వంటలో కరివేపాకులాగా అవసరం తీరాక అడవారిని-భాగస్వామ్యానికి దూరంగా విరబెట్టారు. స్వాతంత్ర్య సమపార్జనలో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్న స్త్రీలకానికి మళ్ళీ అంతా మామూలే. రాజ్యాంగం రూపొందించడంలో పాలు పంచుకున్న స్త్రీలకు సహితం ఆ రాజ్యాంగం అమలులోకి వచ్చాక సరైన గుర్తింపు లేకుండా పోయింది. ఎసెంబ్లీ ఎన్నికలలో, మంత్రి మండలులలో స్త్రీలకు కేటాయింపబడిన సంఖ్య, యిచ్చిన స్థానాలు కూడా హాస్యాస్పదంగానే కన్పిస్తాయి.

స్త్రీలకు పబ్లిక్ రంగంలో స్థానం బొత్తిగా అలంకార ప్రాయంగా మాత్రమే కన్పిస్తుంది. రాజకీయంగా స్త్రీల పిలుపు వారివల్ల లభ్యమయే ఓట్లకు మాత్రమే ఎలిమితం అయిందంటే అది అబద్ధం కాదు. కాని అధికారం చేతికిక్కించుకున్న వారికి యీ విషయం తెలుసు. అందుకే అడపా తడపా - మహోన్నతమైన వ్యక్తిత్వం కల భారత స్త్రీల గొప్పలని ఉటంకించుతూ "ఈ దేశంలో స్త్రీలు భూదేవి సమానులు. వారు ఓర్పుకు మారుపేరు. నిస్వార్థసేవకి పెట్టనికోటలు అంటూ వల్లెవేస్తూ స్త్రీల అసంతృప్తులని అపహాస్యాన్ని పట్టించుకోకుండా చూస్తాడు. ఒకటి అరా మహిళని ఉన్నత పదవిలో వుండనిచ్చి మీకేం చేటు? మీ స్త్రీలు రాజ్యమేలుతున్నారు. అంటాడు. ఒక కోకిల కూస్తే వసంతం వచ్చేసినట్టేనా? ఒక్క మహిళ అత్యున్నత పదవి దక్కించుకుంటే ఆ దేశపు స్త్రీల కంతా అది చిహ్నకాదు. ఇది మహిళాలోకాన్ని ఉన్నతంగా చేయడానికి మరొక మార్గం.

ఈ దేశంలో మాంగల్యానికిచ్చే విలువ అది ధరించే మహిళకి యివ్వడు. ఆశ్చర్యం ఏమిటంటే అది ధరించే మహిళే తనొక వ్యక్తికి మనసావాచా కర్మణా దానినయ్యానని అంతకు మించిన పదవి తన కింకోటి వుందదని పరమానంద పడిపోతుంది. భావితరాలకి రూపుదిద్దే శ్రీ మూర్తి తన వ్యక్తిత్వాన్ని చంపుకోవడమేకాదు... తను కనిపెంచే పిల్లలలోనే తేడా చూపడం అలవాటు చేసుకుంది. మగబిడ్డ కల్గడం ఎంత గొప్పగా భావిస్తోందో అదే బిడ్డ కల్గడం అంత హీనంగా భావిస్తోంది! ఈ దోరణి రెండు మూడు తరాల పెనుక స్త్రీలలో బలీయంగా వుండేదని యిప్పుడులేదని భ్రమ పడకండి. ఇప్పటికి సామాన్య గృహిణి మగ సంతతి కోసమే తపన పడుతూ వుంటుంది. అడ పిల్లని విసుక్కుంటూనే వుంటుంది. దీని కామెని తప్ప పట్టి ప్రయోజనంలేదు. ఈ దేశంలో అడవారి బ్రతుకు తీరుచూస్తూన్న కొద్దీ యీ జీవితం పంచుకుందుకుయింకో అడపిల్లని తేవాలా అన్న బాధే యీ నిర్లక్ష్యానికి కారణంగా చెప్పుకుందుకు బాగుంటుంది.

స్త్రీని పూజార్హురాలిగా చేసి యీ సమాజం పొందే లాభమేమిటి? ఆమె మీద ఉన్న గౌరవ ప్రతిపత్తుల వల్లనే ఆమెనిలా దేవతగా చూస్తున్నాం అనే వారి మాటలు వినడానికి గంభీరంగా, భావతీవ్రతంగానే వుంటాయి. కానీ స్త్రీలని సమాజంలో యిలా అందలం ఎక్కించినట్టు మాట్లాడడం వల్ల యితరులకి చాలా ఉపయోగం వుంది. నిజం చెప్పాలంటే దీని వల్ల చాలా వుపయోగాలున్నాయి.

గృహమే కదా స్వర్గసీమ అంటూ అసలు యింటిపట్టున కూర్చోడం అన్నది అన్ని సుగుణాల కంటే గొప్పసుగుణంగా భావించాలని సూర్యతరగతి అభిప్రాయం. కాని ఇదోగొప్ప సుగుణం ఎలా అవుతుంది? ప్రభుత్వం సమాజం అందించే విభిన్న వ్యాపకాలతో ఏ మాత్రం సంబంధం లేకుండా స్త్రీ పుండ టమే కోరుకోతగ్గ సుగుణమా? ఉద్యోగాన్వేషణలో తలమునకలై వున్న చదువుకున్న స్త్రీల హూటేమిటి? సమాజం అధిత్యక ప్రాముఖ్యం యిచ్చే యీ యింటిపట్టున వుండే సుగుణం వీరిలో పోయినట్టేనా? స్త్రీలు యీ గృహ జీవనం తప్ప కొరుకోతగ్గది లేదా? తరతరాలుగా వస్తున్న సుగుణాలని ఛాలెంజి చేస్తూఅడవాడు జీవన పోరాటానికి సిద్ధమయ్యాడు. ఫలితం? దైవత్వం కోల్పోయాడు? చుట్టూ ప్రపంచం స్త్రీని ఒక సింహాసనంపై కూర్చోబెట్టి అరాధించే వస్తువుగా చేయాలన్న ప్రయత్నాలు స్త్రీ పట్ల గౌరవంతో చేసినవే. ఏకాకితైన, అపహాజమైన స్థానంలో నిలబడి అదొక గౌరవనీయమైన స్థానంగా ఎన్నుకోవాలంటే సాధ్యమా? సమాజ కార్యక్రమాలలో వారి సేవావకాశాలు పూర్తిగా దూరమై పోవా? పోలేదా?

-కె. రామలక్ష్మి

ఆచంటలో తె.దే. శిక్షణా శిబిరం

అన్నవరప్పాడు, మే 20: అవంతి ఇరగవరం, పెరవలి, పోడూరు, పెనుగొండ, మండలాలకు చెందిన తెలుగుదేశం క్రియాశీలక సభ్యులకు శిక్షణ యిచ్చే నిమిత్తం ఆచంట గ్రామంలో శ్రీ రామలింగేశ్వరస్వామి స్థలంలో జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ మన్నే సత్యన్నారాయణమూర్తి (బాబు) శిబిరాన్ని ప్రారంభించారు.

శ్రీమతి పత్తిమజెమ్మ కూడా హాజరయ్యారు, అయిదు రోజులు అయిదు మండలాలకు లోబడిన సుమారు 550 మంది క్రియాశీలక సభ్యులకు శిక్షణ యిచ్చారు. శిక్షణ యిచ్చే నిమిత్తం శ్రీ దామరాజు బాలభాస్కరరావు, శ్రీ గాదిరాజు వెంకట్రాజు ఉపాధ్యాయులుగా పనిచేసి పార్టీ ఆశయాలు వివరించారు. ఈ శిబిరానికి ఆచంట మండల అధ్యక్షులు శ్రీ సరగళ రామకృష్ణంరాజు, పోడూరు మండల అధ్యక్షులు శ్రీ కొల్లు బాబూరావు ఈ శిబిర నిర్వాహక బాధ్యతలు చేపట్టారు. (క)

రేణిగుంట చక్కెర ఫ్యాక్టరీ అభివృద్ధి

తిరుపతి, మే 20 : రేణిగుంటలో శ్రీ వెంకటేశ్వర చక్కెర కర్మాగారాన్ని రు. 30 లక్షలతో అభివృద్ధి చేయాలని, సంకల్పించారు, రాష్ట్ర చక్కెర పరిశ్రమ మంత్రి శ్రీ ఎన్. ఫరూక్, మంగళవారం 13వ తేదీన ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ, చెరకు వుత్పత్తి పెంపుదల దృష్ట్యా ఫాక్టరీని అభివృద్ధి చేయడం తక్షణ అవశ్యకం అయిందని అన్నారు.

అభివృద్ధి జరిగిన మీదట క్రషింగ్ స్థోమత రోజుకు 1500 టన్నులస్థాయికి చేరుకోగలదని అన్నారు.

1977లోఏర్పాటయిన యీరేణిగుంట చక్కెర ఫ్యాక్టరీ ఏటా నష్టంతోనే నడుస్తూ, ఈ సంవత్సరం మాత్రం రు. 92 లక్షల లాభాన్ని ఆర్జించింది. ఫ్యాక్టరీకి మొత్తం ఇంతవరకు నష్టం రు. 350 లక్షలు, రెండు ఏళ్ళలో ఇది భర్తీ కాగలదని భావిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. (క)

ఎ.వి.యం. వారి "మారుతి" షూటింగ్

"నాగదేవత"వంటి చక్కనిచిత్రాన్ని నిర్మించిన నిర్మాతలు ఎ. వి. యం. కుమరన్. ఎ. పి. యం. చబ్బుగంలు సుమన్ కథానాయకుడుగా మాడల చిత్రాన్ని నిర్మించనున్న సంగతి "ఆంధ్రపత్రిక" పాఠకులకు తెలిసిందే; కాగా యీ చిత్రం మే 12న ఎ.వి.యం రెండవఫ్లోర్‌లో షూటింగ్ ప్రారంభమైంది.

"శ్రీ ఆంజనేయ ... ప్రసన్న ఆంజనేయ ... వాయుపుత్ర ..న స్నుకాపాడు

సినిమా వార్తలు

తండ్రీ" అని రెండవఫ్లోర్‌లో నిర్మించిన ఆంజనేయస్వామిగుడి సెట్లో సుమన్ అనదాన్ని ముహూర్తం షాట్‌గా 23సం॥ రముల యువకుడు...తొలిసారిగా యీ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న సుగంధ రమేష్‌రాజ్ చిత్రీకరించాడు.

సుమన్ - రజని జంటగా నటించే ఈ చిత్రంలో ఓ కోతి ప్రధాన పాత్రను పోషిస్తుండగా రాజా, రంగనాథ్, సాక్షి రంగారావు, సుత్తివేలు, వీరభద్రరావు, రాజసులోచన, మాస్టర్ టింగ్ ముఖ్య పాత్రధారులు.

ఆకెళ్ళ సంభాషణలు సమకూర్చుతున్న యీ చిత్రానికి వేటూరి, జాలాది గీత రచయితలు, సంగీతం - చక్రవర్తి కెమెరా- కుమార్; కళ- నాగరాజారావు; కో డైరక్టర్- టి. వి. సరళింగరావు; ప్రొడక్షన్- జాండకృష్ణ సాంకేతిక వర్గం. కథ...స్క్రీన్‌ప్లే - రామనారాయణ; దర్శకత్వం- యం. సుగంధ రమేష్‌రాజ్.

"కటకటాలదేవత" షూటింగ్ ప్రారంభం!

నిరుద్యోగం, వ్యభిచారం,వరకట్నం త్రాగుడు, జూదంలకు బానిసలై బతుకు కట్టుకున్న భార్యలను హింసించే మగవాళ్ళు కళ్ళు తెరిపించే ప్రయత్నంగా నీరజా మూవీస్ సంస్థ పింజల దర్శకత్వంలో "కటకటాల దేవత"చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యీ చిత్రం మే 12 న ఉదయం 10 గంటలకు అరుణాచలం స్టూడియోలో అతి నిరాడంబరంగా షూటింగ్ ప్రారంభమైంది.

"కలలా వస్తాను. కళ్ళు తెరిపిస్తాను
భార్యలను బాధించే
నీలాంటి మూర్ఖుల పాలిట మృత్యు
దేవతను. అవదలోవున్న
అడబాళ్ళను ఆదుకునే సీతమ్మ
దేవతను"

అని "కటకటాల దేవత"గా టైటిల్ పాత్రను పోషిస్తున్న ముచ్చెర్ల అరుణ అనదాన్ని ముహూర్తం షాట్‌గా దర్శకుడు పింజల చిత్రీకరించాడు.

"ఆస్తికత్వం కాదిది... నాస్తికత్వం కాదిది... మహిళల మనుగడకు యిది మహోపదేశం" అనే సందేశాన్నికూడా చెప్పే యీ చిత్రం మే జూన్, ఆగస్టు మాసాల్లో జరిగే షెడ్యూల్స్‌లో చిత్ర నిర్మాణం పూర్తి అవుతుంది. అరుణ ముఖ్యపాత్రను పోషిస్తున్న ఈచిత్రంలో రవివర్మ, వేలు-దేవి, సూతన్‌ప్రసాద్ కాకరాల యింతవరకూ ఎన్నిక కాబడ్డ తారాగణం.

సత్యం, వి, కె. లింగం, కాజా, రంగారావు, కపలాకర్ ముఖ్యసాంకేతిక వర్గమైన ఈ చిత్రాన్ని యస్. వి యస్. ధనరాజ్ సమర్పణలో యం. పిష్నేశ్వరరావు నిర్మిస్తున్నారు. సహ నిర్మాతలు - మీరావతి, రవి. కథ...మాటలు ...స్క్రీన్‌ప్లే... దర్శకత్వం- పింజల.

-జగన్

అచంటలో తె.దే. శిక్షణా శిబిరం

అన్నవరప్పాడు, మే 20 : అవంతి ఇరగవరం, పెరవలి, పోడూరు, పెనుగొండ, మండలాలకు చెందిన తెలుగుదేశం క్రియాశీలక సభ్యులకు శిక్షణ యిచ్చే నిమిత్తం ఆచంట గ్రామంలో శ్రీ

కాశీఎందుకు-కర్నూలు(యమ)దర్మాసుపత్రి ఉండగా

గాడిదల స్వైరవిహారం

కర్నూలు మహానగరం. తెలుగువారి తొలి రాజధాని. రాయలంటే రత్నకుటుంబం. ఆ నగరంయమధర్మరాజుకు నచ్చింది,తనరాజధానిగా చేసుకున్నాడు. ప్రభుత్వ ఆస్పత్రి అతనికి రాజభవన్. ఘోరుకు ప్రాణాలకు తెగించారా! కాశీకి పోవద్దు. కర్నూలు ఆస్పత్రికిరండి. ఆంధ్రుల హరిశ్చంద్ర మూలా అది. ప్రాణాలు మనాయాసంగా పీల్చే నిబ్బంది ఉంది. శవాలను చెత్తలా పారేసే నిబ్బంది ఉంది. ఆ శవాలను పీక్కుతినే కుక్కలూ ఉన్నాయి.

కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో అడుగుపెడితే ఒళ్లు జలదరిస్తుంది: హృదయం కోల్పోతుంది.

ఒక్కముక్కలో ఈ ఆసుపత్రి ప్రత్యేకత చెప్పాలంటే-రోగులకు నిబ్బంది పెడద, శవాలకు కుక్కల బెడద. ఇక్కడిదృశ్యాలు చూస్తుంటే- ఆసుపత్రికి ఆరోగ్యంకోసం వెడతారో, అనారోగ్యంకోసం వెడతారో అని సందేహం వస్తుంది. ఈ ఆసుపత్రిలో అడుగుపెట్టగానే రోగులకు ఉన్న ఇబ్బందులు పెరిగిపోతాయి: రోగులను తీసుకెళ్ళే వారికి కొత్తరోగాలు వస్తాయి.

కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యుడు శ్రీ వి.రాంభూపాల్‌చౌదరి,యువజనకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రకాశ్‌రెడ్డి, కాంగ్రెస్ కోశాధికారి శ్రీ శ్రీనివాస మూర్తి, కౌన్సిలర్ శ్రీ రామకేశవన్, కాంగ్రెస్ కార్యవర్గసభ్యులు శేషంతర రెడ్డి, నాగభూషణరావు ప్రభృతులు ఆదివారంనాడు ఆసుపత్రికివెళ్ళి పరిస్థితి స్వయంగా పరిశీలించారు.

ఇక్కడ బ్రతికిఉన్న రోగులను ఆస్పత్రి నిబ్బంది పీడిస్తుంటే, మృతదేహాలను కుక్కలు పీక్కుతింటున్నాయి. మూడువారాలుగా "మార్చురీ" పనిచేయడంలేదు. తలుపులు, కిటికీలులేకుండా, ఆసుపత్రి మధ్యలో ఉన్నశిథిలమైన గదిలోనికి శవాలను ఆస్పత్రి నిబ్బంది నిర్లక్ష్యంగా విసిరివేస్తున్నారు. ఈ అవకాశాన్ని కుక్కలు పూర్తిగా వినియోగించుకొంటున్నాయి. అని ఆశవాలమధ్య యదేచ్ఛగా ఇదుగుతూ. తమకిష్టమైనవాటినితిని, మరికొన్ని అవయవాలను నోటితో కరచి పట్టుకొని తీసుకుపోతున్నాయి. ఇంత అంపరమెత్తిలచే దృశ్యం ఎక్కడా చూడం అన్నారు శ్రీ రాంభూపాల్ చౌదరి.

మృతదేహాల పరిస్థితే ఇలాఉండనుకొంటే, బ్రతికిఉన్నరోగుల స్థితికూడా అందుకు భిన్నంగాలేదు.

"మామూలు ఇన్వర్కపోతే ఆయాలు మైల బట్టలు ఉతకరు. కొంతబడువు వడకపోతే రోగులున్న వుక్రాలనుండి కదలరు. మంచం ఇవ్వడానికి లంచం, కాన్పుచేసేందుకులంచం,ఆపరికిమందు ఇవ్వడానికి లంచం. అంతా లంచాల మయం అని కొంచెకాలం వంది వాపోతున్నాడ" అని శ్రీ చౌదరి ఎంతో ఆవేదనతో చెప్పారు.

"ప్రాణం ఉండగా ఈఆసుపత్రికి రాను" అని పెద్దపాడుకు చెందిన తెలుగు పెద్ద అడివమదుకు వాపోయింది. వీడు చూలాలయిన శ్రీమతి బంగారమ్మను ఎవరూ పట్టించుకోలేదు. ఆమెను కాన్పు అయ్యేవరకూ చూడనయినా లేదు. జ్వరంవచ్చినందు అడిగితే బయట ఆంగడిలో దొరుకుతాయి" అని చెప్పారట.

ఆస్పత్రి నిబ్బంది పుణ్యమా అని రోగులకు ఒక మేలు జరిగిందని శ్రీ చౌదరి అన్నాడు. వారిమధ్య సహజీవనం అలవడిందని చెప్పాడు. చర్మవ్యాధుల చికిత్సా విభాగాలలో నిబ్బంది మందులు పూయడానికి విరాకరించారట. వీపువంటి స్వయంగా మందు రాసుకోలేనిచోట ఒక రోగి మరో రోగికి మందు రాయడం కామన్ స్వయంగామూలామని అయన చెప్పాడు.

ఇక ఆర్థోపెడిక్స్‌విభాగం అనివీతికి మారుపేరుగా మారిపోతోందన్నాడు. ఈ ఆస్పత్రి సైకుంది క్రింది సరుకూ ఒకేమాదిరిగా ఉందని యీ వార్డులోని రోగులు ముక్తకంఠంతో చెప్పారని అయితే తమ పేర్లు బయట పెట్టవద్దని ప్రతిమాట కున్నారు పీ శ్రీ చౌదరి చెప్పాడు."ఫీజువద్దు" "ఫీస్‌కాని పెట్టు" అని డాక్టరు ఒకరు అన్నారని ఒకరోగి చెప్పాడని తెలిపాడు. డాక్టర్‌కు ఇంటి వద్దు దు 300 చెల్లించి, ఆస్పత్రిలో చేరినట్లు మరో రోగి తెలిపాడు.

అనివీతికి క్రింది నిబ్బందే బాధ్యులనీ, వారిని బదిలీచేసే అధికారం లేక పోవడంవల్ల తాము విస్పహాయులమై పోయామని డాక్టర్లు వాపోతున్నా, ముడువులు ఎవరి హోదాకు తగ్గట్లు వారికి చెల్లింపవలసి ఉంటోందని అన్నారట.

ఆస్పత్రి వార్డులలో శ్రీరాంభూపాల్ చౌదరి

కుక్క నోటిలో ఒక శవం తల

ప్రజలు చెబుతున్నారన్నాడు.

కుక్కల స్వేచ్ఛా విహారం, వందుల విత్తులవిడిదనం, గానంచేస్తూ గాడిదల విహారం, వీటన్నిటి మధ్య రోగుల సహజీవనం-ఆసుపత్రిలో తరచు కనిపించే దృశ్యం

అయితే వార్డులు చాల వరకు పరిశుభ్రంగా ఉంటున్నాయని శ్రీ చౌదరి హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రరావును ఆయన అభినందించాడు కూడా. ఈ ఆసుపత్రిలో మందుల కొరత, మందిపీడు కూడా తీవ్ర సమస్యలుగా ఉన్నాయని శ్రీ చౌదరి చెప్పాడు.

ఈ ఆసుపత్రిలో కృత్రిమ అవయవాల తయారీ కేంద్రాన్ని నెలకొల్పాలని రెండేళ్ళ క్రితం మంత్రిగారు భవనానికి ప్రారంభోత్సవం చేసారు కాని యీ భవనం అప్పుడు వేసిన బోర్డు ఇప్పటికీ అలాగేవుంది. పని జరగడం లేదు అని శ్రీ చౌదరి అన్నాడు.

రంగుమారిన ధాన్యం రైతులే బియ్యంగా మార్చి అమ్ముకోడానికి అనుమతించాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 20 :

కోస్తా ఆంధ్రప్రాంతంలో రంగుమారిన ధాన్యాన్ని రైతులే బియ్యంగా మార్చుకొని తమ ఇష్టం వచ్చినచోట అమ్ముకునేందుకు అనుమతించాలని దుగ్గిరాలకు చెందిన కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ అలపాటి రామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైతులవద్దగల రంగుమారిన ధాన్యాన్ని "రైస్ ఫెడ్" తగినంతగా కొనుగోలు చేయనందున, రైతులు ఆ ధాన్యాన్ని బియ్యంగా మార్చుకొని తమకు ఇష్టం వచ్చినచోట అమ్ముకొనేందుకు వీలు కల్పించే విధంగా ప్రస్తుతంగల నిబంధనలను సడలించాలని శ్రీ రామారావు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్నికోరాడు.

రంగుమారిన ధాన్యాన్ని అంతటినీ రైస్‌ఫెడ్ కొనుగోలు చేయిస్తామనీ, వారంరోజుల్లో అసమాన్య గణనీయమైన స్థాయిలో రంగుమారిన ధాన్యంకొనుగోలు చేస్తుందని ముఖ్యమంత్రి మార్చి 3వ వారంలో శాసనసభలో హామీ ఇచ్చినప్పటికీ ఎనిమిదివారాలు గడిచినా ఇంతవరకు రైస్ ఫెడ్ 30 వేల టన్నులకు మించి ధాన్యాన్ని కొనుగోలు చేయలేదని ఆయన పేర్కొన్నారు.

గతఏడాది డిసెంబర్‌లో పడిన అకాల వర్షాలవల్ల 10 లక్షల టన్నుల ధాన్యం రంగుమారిందని, ప్రస్తుత పరిస్థితులను ఇట్టి రైస్ ఫెడ్ మొత్తంధాన్యాన్ని కొనుగోలు చేసే అర్హ, అవకాశంలేదని తేలిపోయిందని ఆయన అన్నాడు.

ఈ ధాన్యాన్ని రైస్ ఫెడ్ కొనుగోలు చేయకపోతే రైతులు బియ్యంగా మార్చి రాష్ట్రంలోగానీ, ఇతర రాష్ట్రాలలోగానీ అమ్ముకునేందుకు అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి శాసనసభలో ఇచ్చినహామీని శ్రీ ధర్మారావు ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, వెంటనే రైతులు ధాన్యాన్ని బియ్యంగా మలచుకొని, వారి ఇష్టం వచ్చినచోట అమ్ముకొనే అవకాశంకల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాడు.

నిజామాబాద్ ఆటో ఎక్స్‌చేంజి మార్చినాటికి పూర్తి

నిజామాబాద్, మే 20

1987 మార్చినాటికి నిజామాబాద్‌లో ఏర్పాటవుతున్న ఆటోమెటిక్ క్రాస్ బార్ ఎక్స్చేంజ్ పని ప్రారంభిస్తుందని టెలికమ్యూనికేషన్స్ అదనపు జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. శ్రీనివాసన్ చెప్పాడు.

భవన నిర్మాణం పూర్తయి, పరికరాలు అమర్చడం మొదలయిన నాటినుండి రాష్ట్ర టెలి కమ్యూనికేషన్స్ అధికారులు పరీక్షిస్తు పరిశీలిస్తున్నారు. దీనిలో భాగంగానే ఆయన నిజామాబాద్ వచ్చారు

రాయబరేలీలోని భారత టెలిఫోన్ సంస్థ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన క్రాస్‌బార్ ఎక్స్చేంజి పరికరాలతో నిజామాబాద్ ఆటో ఎక్చేంజ్ నిర్మాణ మౌతున్నదని ఇప్పటివరకు 75 శాతం పనిపరికరాలు వచ్చాయని ఇంకా పరికరాలు రావలసి వున్నాయని ఆయన తెలిపాడు. నిర్మాణంపూర్తయినతరువాత 3-4 వేల టెలిఫోన్ల వరకు కనెక్షన్స్ ఇస్తామని ఇప్పటున్న 14 ఎస్.టి.డి. లైన్లను డివిజన్‌లోని అన్ని ప్రాంతాలకు విస్తరించ జేయడంతో పాటు కామారెడ్డి, బోధన్ ఆటోఎక్చేంజీల నిర్మాణం పూర్తి కాగానే వాటిని కూడా కలుపుతామని ఆయన తెలిపాడు.

తెలంగాణా ప్రాంతములో టెలిఫోన్ సంఖ్య రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోల్చితే సగంవరకు వుంటాయని ఆయన తెలిపాడు. వినియోగదారులనుండి వస్తున్న అనేక విన్నపాలను కూడా సాధ్యమైనంతవరకు పరిష్కరిస్తున్నామని ఆయన చెప్పారు. (కం)

కరువు సహాయంలో రాష్ట్రానికి కేంద్రంఅన్యాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 20

రాష్ట్రానికి కరవు సహాయం అందించడంలో కేంద్రం అన్యాయం చేయడం అన్యాయమని రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి నేడు అన్నారు. మహారాష్ట్ర అడగకుండానే కేంద్ర ఖజానా వెళ్ళకుండానే ప్రధాని ఆ రాష్ట్రానికి 50 కోట్ల అడ్వాన్సు ప్రకటించారని, రాష్ట్రానికి మాత్రం ఐన్నటివరకూ ఒక్క రూపాయి కూడా అడ్వాన్సునూ ఇవ్వలేదని ఆయన విలేకరులతో చెప్పాడు.

ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి జూన్ ఆఖరువరకు కరవు సహాయంగా మొత్తం 326 కోట్ల రూపాయలు ఇవ్వాలని రాష్ట్రం కేంద్రాన్ని కోరిందని ఆయన చెప్పారు, రాష్ట్రంలో వర్యటించి వెళ్లిన కేంద్ర ఖజానా నివేదిక సమర్పించినట్లు ఇంకా సమాచారం రాలేదని కేంద్రప్రభుత్వం జూన్‌లో డబ్బు ఇస్తే ఎట్లా ఖర్చు చేయాలని ఆయన ప్రశ్నించాడు.

కేంద్రం ఇవ్వలేదుకదా అని రాష్ట్రం ఊరుకోలేదని రెండు విడతలుగా 25 కోట్ల రూపాయలను కరవు సహాయక కార్యక్రమాలకు విడుదల చేసిందని తెలిపాడు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న కరవు సహాయక కార్యక్రమాలు చూసి కేంద్రప్రభుత్వం చాలా సంతృప్తి చెందినట్లు ఆయన చెప్పాడు.

ఏ పరిస్థితిలోనూ అకరవాపులు సంభవించకుండా చూసేటి గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించాడు. క్రాంతివర్షంకింద ఒక్కొక్కజిల్లాకురెండు కోట్లరూపాయలకు తక్కువలేకుండా కేటాయించామని, గ్రామీణులు కూడా వగం వ్యయంభరిస్తారు. కాబట్టి రెట్టింపు ఉపాధి లభించగలదని చెప్పాడు.

జూన్ 1, 2 తేదీలలో అన్ని జిల్లాల ప్రజాకార్మిక బోర్డుల సమావేశమై కరవు సహాయ కార్యక్రమాలను, గ్రామీణ కార్మికుల ఉపాధి గ్యారంటీ పథకం అమలు మంజూరు చేస్తాయని చెప్పాడు.

జూన్ 3వ తేదీ మంత్రివర్గం సమావేశమై ప్రజాకార్మికబోర్డులు మంజూరుచేసిన పథకాలు ఆమోదిస్తుందని చెప్పాడు.

కరవు పరిస్థితిని పరిశీలించాలని మహారాష్ట్రలాగా మన రాష్ట్రంకూడా ప్రధానిని ఆహ్వానించిందా అని అడిగగా ఆయనను ఆహ్వానించవలసిన పనిలేదని, దేశవ్యాప్తంగా అయన పర్యటించాలి అది ఆయన డ్యూటీ అని మంత్రి వ్యాఖ్యానించాడు. రాష్ట్రాన్ని కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నదని పత్రికలు వస్తున్నవని, రాజస్థాన్‌లోని ఒకజిల్లా తప్ప కరవు విషయంలో అనంతపురం జిల్లాతో దేశంలో పోటీపడే ప్రాంతమే లేదని ఆయన అన్నాడు.

కేంద్రంపై ఒత్తిడి చేసేందుకు పశ్చిమ బెంగాల్ లాగా బంద్ పిలుపు ఇస్తారా అని ప్రశ్నించగా అది పార్టీ స్థాయిలోతీసుకోవలసినవిధానమని చెప్పాడు.

కేంద్రాన్ని విమర్శిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా కరవు సహాయక కార్యక్రమాలు తీసుకోవడం లేదని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శను ప్రస్తావించగా ప్రతిపక్షాల వాటు ఏదో అవాకి కాబట్టి అంటూడు అని ఆయన అన్నాడు. ఒకనెల వ్యవధిలోనే 25 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు చెప్పాడు.

త్వరలో జరిగే దక్షిణాది రాష్ట్రాల మండలి సమావేశంలో ముఖ్యమంత్రి రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం గురించి ప్రస్తావిస్తారని అన్నాడు.

తెలుగుగంగ పథకం నుంచి నెల్లూరు, చిత్తూరు జిల్లాలను మినహాయిస్తే దానికి కేంద్రంనుంచి అనుమతిని, డబ్బు తెస్తానని కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యుడు శ్రీ పై.ఎస్. రాజశేఖరరెడ్డి చేసిన ప్రకటనను ఆయన ప్రస్తావించాడు. ఈ విధంగా మినహాయించాలని కోరకుండా నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు పెన్న, కండలేరు నీరు వాడుకోవాలని పరుసుపెట్టి శ్రీ రాజశేఖరరెడ్డి అనుమతిని, డబ్బును తీసుకొనిరావచ్చని చెప్పాడు.

చిత్తూరుజిల్లా కూడా రాయలసీమలో భాగమేనన్న సంగతి శ్రీ రాజశేఖరరెడ్డి విస్మరిస్తున్నారనీ, కండలేరుమీదుగా చిత్తూరు జిల్లాలో 36 వేల ఎకరాలకు నీరు అందిస్తున్నారని మంత్రి తెలిపాడు.

నిత్యావసర సరుకుల పథకం పంపిణీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 20

నిత్యావసర వస్తువుల పథకం పంపిణీకి మరింత అప్రమత్తంగా కార్యక్రమాలు తీసుకోవలసిందిగా పౌరసరఫరాలశాఖమంత్రి శ్రీ సి.డి.అర్జా రెవెన్యూ విభాగపు గిరిజన సహకార సంస్థ నిబ్బందికి సలహా ఇచ్చారు.

ఎట్టి పరిస్థితులలోనూ నిత్యావసర వస్తువులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మించి అమ్మకూడదని ఆయన స్పష్టంచేశారు.

శ్రీ అర్జా ఇటీవల తూర్పుగోదావరిజిల్లా దేవరపోడవరంలో అధికారులతో నిత్యావసర వస్తువుల పంపిణీలో అధికారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులనుగూర్చి చర్చించారు.

అంతకుముందు తూరంగిలోని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ గిడ్డంగిని, పెదాపురంలోని మార్కెటింగ్ గిడ్డంగిని, జగ్గంపేట, ఏలేశ్వరంలలోని నిత్యావసర వస్తువుల గిడ్డంగులను శ్రీ అర్జా తనిఖీ చేశారు.

ఆయన మర్రివీడు, తిమ్మాపురంలలోని కొనుగోలు కేంద్రాలను, అద్దతీగలలోని గిరిజన సంస్థ గిడ్డంగిని సందర్శించారు.

నిత్యావసరవస్తువుల సప్లైని గూర్చి ఆయన గిరిజనుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి వస్తువులు విక్రయించవద్దని వారిని కోరారు.

ఆర్డినెన్స్‌ను రాజ్యాంగ విరుద్ధంగా కోర్టు ప్రకటనకు లేఖ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 20

విచారణ సంఘాల చట్టం, 1952. లోని 3వ సెక్షన్‌ను సవరిస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించవలసిందిగా శ్రీమతి ఇందిరాగాంధి హత్యకేసులో మరణశిక్ష విధింపబడిన సత్వంత్‌సింగ్‌తరపు న్యాయవాది శ్రీ పి.ఎన్. లేఖి ఢిల్లీ హైకోర్టును కోరాడు.

పార్లమెంటు ముందు శక్కర్ కమీషన్ నివేదికను ఉంచాలని కోరుతూ శ్రీ లేఖి తను ఇంతకుముందు దాఖలు చేసుకున్న రిట్ దరఖాస్తులో మార్పులు చేశాడు. సవరించబడిన రిట్‌లో ఆయన ఈ ఆర్డినెన్స్ రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని సర్వనాశనం చేస్తుందన్నాడు ఇటువంటి నివేదికలను పార్లమెంటు ఎదుట ఉంచక పోవడానికి కేంద్ర ప్రభుత్వం చూపిన కారణాలు అసంగతమైనవిగా ఉన్నాయని ఆయన తెల్పాడు.

శక్కర్ నివేదికను పార్లమెంటు ముందు ఉంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ మాండమస్ రిట్‌నుజారీ చేయాలని శ్రీ లేఖి కోర్టును విజ్ఞప్తి చేశాడు.

న్యాయమూర్తులు బి.ఎస్. కృపాల్ శ్రీ ఎం.కె. దాల్మాలతో కూడిన డివిజన్ బెంచి, మే 14న ఈఆర్డినెన్స్ జారీచేయడినందున శ్రీ లేఖిని అంతకుముందు ఆయన దాఖలు చేసుకున్న దరఖాస్తును వరించుకోవడానికి సోమవారం అనుమతించాడు.

రష్యాకు భారత రాయబారిగా కౌల్

న్యూఢిల్లీ, మే 20 :

మాజీ విదేశాంగ కార్యదర్శి శ్రీ త్రిలోకీనాథ్‌కౌల్ రష్యాకు భారత రాయబారిగా నియమింపబడినట్టు అధికారికంగా ప్రకటింపబడింది.

శ్రీ కౌల్ ఇటీవలి వరకు యునెస్కో కార్యనిర్వాహక మండలి సభ్యుడిగా ఉన్నాడు. ఆయన రాయబారిగా త్వరలో ప్రొఫెసర్ నూరుల్‌హసన్ నుండి బాధ్యత తీసుకోవచ్చును.

రష్యాలో భారత రాయబారిగా పని చేయడం శ్రీ కౌల్‌కు ఇది రెండవసారి. 1960 దశకం ప్రారంభంలో ఆయన మొదటిసారి రష్యాలో భారత రాయబారిగా పనిచేశాడు.

మంచినీటి సమస్యకు వాటర్‌బోర్డు : బాగారెడ్డి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 20

జంటనగరాల్లో మంచినీటి సరఫరా పరిస్థితి రోజు రోజుకు విషమించడం పట్ల శాసన సభలో కాంగ్రెస్ (ఐ) ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఏం. బాగారెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తపరిచాడు.

శ్రీ బాగారెడ్డి మంగళవారం ఉదయం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతు నగరానికి తృప్తికాలేదా గోదావరి నుంచి శాశ్వత ప్రాతిపదికపై నీటి సరఫరా పథకాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసి, కేంద్రం నుండి తగు నిధులు రాబట్టడానికి తమ పలుకుబడిని ఉపయోగించ గలమని అన్నాడు.

రాష్ట్రంలో మంచి నీటి సమస్యల పరిష్కారానికి, వాటర్‌బోర్డు ఏర్పాటు చేయాలని అప్పుడు మాత్రమే ప్రపంచ బాంకు వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి ఆర్థిక సహాయం పొందే వీలు వుంటుందని శ్రీ బాగారెడ్డి సూచించాడు.

జంట నగరాలకు ప్రస్తుతం రోజుకు 33 మిలియన్ గాలన్ల నీటిని మాత్రమే సరఫరా చేస్తున్నారని, ఇది ప్రజల అవసరాల్లో అయిదవ వంతు మాత్రమేనని శ్రీ బాగారెడ్డి తెల్పాడు. నగరాభివృద్ధి సంఘం ఎన్నికల తర్వాత ఒక్క గొట్టపునాని కూడా నిర్మించలేదని, ఈ విషయాన్ని ప్రభుత్వమే అంగీకరించిందని ఆయన చెప్పాడు. భూగర్భజల కాలుష్యం ఘోరంగా అనేక గొట్టపుబావులు త్రవ్వే పీ లు కు ం డా పోయిందని ఆయన అందోళన వెలిబుచ్చాడు.

హుస్సేన్‌సాగర్ పట్టూ విగ్రహాలు ప్రతిష్ఠించడం తంటె, హుస్సేన్ సాగర్‌ను జల కాలుష్యంనుంచి విముక్తి కలిగించడం ముఖ్యమని శ్రీ బాగారెడ్డి పేర్కొన్నాడు. జంటనగరాలకు ప్రస్తుతం మంజీరా, ఉస్మాన్ సాగర్, హిమయత్ సాగర్‌ల నుంచి 88 మిలియన్‌గాలన్ల నీరు సరఫరా నీరు వుందని, 2011 సంవత్సరానికి వుందే జనాభాకు ఇంకా 322 మిలియన్ గాలన్ల నీరు సరఫరా అవసరమని ఆయన చెప్పాడు. 1972లో శ్రీనివాసరావుకమిటి నాగార్జునసాగర్, శ్రీశైలం, ఎగువ కృష్ణాల నుంచి నగరానికి నీటి సరఫరాకు మార్గాలు సూచించిందని, గోదావరి నుంచి బారేజీ నిర్మాణం ద్వారా నీటి సరఫరాకు పెయ్యి కోట్ల ఖర్చు చేయడంకంటె, శ్రీశైలం ఎడమగట్టు కాల్వ ద్వారా నీటి సరఫరా పథకం చేపట్టడం మంచిదని శ్రీ బాగారెడ్డి చెప్పాడు. శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు నుండి నగరానికి జలాలు తీసుకురావడానికి సమగ్ర పరికల్పన జరిపించాలని ఆయన కోరాడు.

శ్రీశైలం రిజర్వాయర్ నుండి పోతిరెడ్డిపాడు మీదుగా గాని, అక్కమ్మచెరువు రెగ్యులేటర్ ద్వారాగాని నగరానికి నీటి సరఫరాకు తక్కువ వ్యయం కానుందని శ్రీ బాగారెడ్డి చెప్పాడు. నగరానికి ఎక్కడ నుంచి నీరు సరఫరా చేయాలనే విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు నిర్ధారణ చేయకపోవడం విచారకరమని ఆయన చెప్పాడు.

గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ గొట్టపు బావులు విపరీతంగా త్రవ్వడం కంటె, భూగర్భ జల మట్టాలను పరిరక్షించడానికి, ఊట చెరువులు ఎక్కువగా త్రవ్వాలని ఆయన సూచించాడు. ఏదైనా నగరానికి శాశ్వత మంచినీటి సరఫరా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం కూడా చేయాలని శ్రీ బాగారెడ్డి సూచించాడు.

అమెరికా అణువిద్యుత్ కేంద్రం నుండి లీకేజి

బోస్టన్ (న్యూయార్క్ రాష్ట్రం)), మే 20

ఇక్కడ సోమవారం నాడు ఇండియన్ పాయింట్ అణువిద్యుత్ కేంద్రం నుండి అణురజం కలిసిన సుమారు 20 లీటర్ల నీరు లీక్ అయినట్టు అధికారులు ప్రకటించారు.

కార్మికులు ఒక టాంకులోని నీటిని మరొక టాంకులోకి తోడుతూ ఉన్నప్పుడు ఈ లీకేజి జరిగినట్టు వారు చెప్పారు. వాల్వులో లోపం వల్ల ఇలా జరిగిందని. అయితే ఈ లీకేజివల్ల ప్రమాదం లేదని తెల్పారు.

ఇదిలాఉండగా వాతావరణ పరిరక్షణ సంస్థ చెర్నోబిల్ దుర్ఘటన అనంతరం అమెరికాలో గాలిలో అణుధార్మికశక్తి స్థాయి కొన్నిచోట్ల తాము మొదట ప్రకటించిన దానికన్నా మూడురెట్లు ఎక్కువగా ఉన్నట్లు సోమవారంనాడు అంగీకరించింది.

అణుధార్మికశక్తిస్థాయి వాస్తవానికి 8 రెట్లు ఎక్కువగా ఉన్నదంటూ అణుశక్తి రేగ్‌లెటరీ కమిషన్ చేసిన ఆరోపణకు సమాధానంగా వాతావరణ పరిరక్షణ సంస్థ అణుధార్మికశక్తిస్థాయి 3రెట్లు ఎక్కువగా ఉన్నదని, అయితే ఇంతకన్నా ఎక్కువ స్థాయిలో ఉన్నదానివల్ల ఆరోగ్యానికి ఎటువంటి ప్రమాదం ఉండదని తెలియజేసింది.

'నాగవిహార్'లో నీలం జన్మదినం

అనంతపురం, మే 20 :

మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి తమ స్వగృహం 'నాగవిహార్'లో 73వ జన్మదినాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నాడు.

ఆయనను రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్, ముఖ్యమంత్రి శ్రీ రామారావు, తమిళనాడు గవర్నరు శ్రీ మోహన్ భండారీ సందర్శించారు.

రాష్ట్రన్యాయశాఖ మంత్రి శ్రీ వన్నెగాడ్, దేవాదాయశాఖ మాజీమంత్రి శ్రీ పి.వి. చౌదరి, మాజీ స్పీకర్ శ్రీ వేమారెడ్డి, స్నేహితులు, బంధువులు శ్రీ రెడ్డిని కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

వెండి బంగారు ధరలు

బొంబాయి, మే 20

వెండి అరంబదర	రూ 4100-00
ముగింపు-ధర	రూ 4064-00
స్టాండర్డ్ బంగారం	రూ 2210-00
ముగింపు ధర	రూ 2206-00
22 కారట్ల బంగారం	రూ 2026-00
ముగింపు ధర	రూ 2021-00

రష్యాకు భారత వైద్య టూరిస్టుప్రతినిధివర్గం

హైదరాబాద్, మే 20 :

ప్రెండ్స్ ఆఫ్ సోవియట్ యూనియన్ సభ్యత్వ తరపున వైద్య టూరిస్టు ప్రతినిధి వర్గం ప్రముఖ వర్తన్ శ్రీ ఎ.కె. దారి ఆధ్వర్యంలో సోవియట్ యూనియన్‌లో 15 రోజులపాటు పర్యటిస్తారు. జూన్ 7వ తేదీన ఢిల్లీ నుంచి బయలు దేరుతారు. 21వ తేదీన తిరిగివస్తారు. ఈ ప్రతినిధి వర్గం రష్యాలో వైద్యశాస్త్రాల అభివృద్ధి కార్యక్రమాలు గురించి అక్కడి వైద్యులతో చర్చిస్తారు. మాస్కో, కీవ్, లెనిన్‌గ్రాడ్, తాష్కెంట్, సోచి నగరాలు సందర్శిస్తారు.

మారని ప్రభుత్వచెక్కులు

నిజామాబాద్, మే 20

నిజామాబాద్ స్టేట్‌బాంక్ ఆఫ్ హైదరాబాద్‌కాలో ప్రభుత్వంయిచ్చిన చెక్కులు మారటం లేదు.

ప్రతి యేటా రిజర్వుబాంకు యీశాఖకు ద 5 కోట్ల చొప్పున రెండుసార్లు యిస్తుందని, అయితే యీ సారి ద 4 కోట్లు మాత్రమే విడుదల చేయటంతో డబ్బు కొరత ఏర్పడిందని. దానివలన ప్రభుత్వ చెక్కులను "అనర్" చేయటంలేదని తెలిసింది.

పనులు చేసిన వారికి యితరబాంకుల ద్వారా యిస్తున్నట్లు తెలియచేస్తున్నారు. బాంకు మేనేజరు శ్రీ నవీన్‌చంద్ర యీ విషయాన్ని అంగీకరిస్తూ ద 2 నుండి ద 3 వేలవరకు చెక్కులను చెల్లిస్తున్నట్లు తెలిపాడు. హైదరాబాద్‌కాలో మిగులుదనంవున్నా కొరత తీర్చటానికి అధికారులు శ్రద్ధవహించటంలేదని అంటున్నారు. (కం)

మెదక్ జిల్లాలో 3 ఏళ్లలో 300 పరిశ్రమలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 20

మెదక్ జిల్లా, నర్సాపూర్ తాలూకా గుమ్మడిదల గ్రామ పరిసరాల్లో వచ్చే మూడేళ్లలో 300 పరిశ్రమలు నెలకొనబోతున్నాయి. స్టేట్‌బాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ పి.జి. కాకోడ్కర్ మంగళవారం సాయంత్రం గుమ్మడిదల గ్రామంలో జరిగిన పారిశ్రామిక వాతావరణం సమావేశంలో మాట్లాడుతూ అన్నారు 25 పరిశ్రమలు నెలకొల్పామని అన్నారు.

వెనుకబడిన ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధికి స్టేట్ బాంకు అందజేస్తున్న సహకారం గురించి శ్రీ కాకోడ్కర్ వివరించి, పారిశ్రామికులు అవసరాలను అదుకొనే విధానాన్ని అవలంబించడం ద్వారా ప్రజల ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తున్నట్లు తెల్పారు.

సభకు చీఫ్ రీజినల్ మేనేజర్ శ్రీ పై. రాధాకృష్ణన్ అధ్యక్షత వహించాడు. రీజినల్ మేనేజర్ శ్రీ ఒ. ద్వారకానాథ్ కూడా పాల్గొన్నారు. దాదాపు నూరుమంది పారిశ్రామికులు హాజరై తాము ఎదుర్కొంటున్న యిబ్బందులను సమస్యలను స్వేచ్ఛగాను, నిర్మొహమాటంగాను వ్యక్తం చేశారు. పారిశ్రామిక వాతావరణం సమస్యలను అభిప్రాయాలను తెల్పుకోడానికి ఈ సమావేశం ఏర్పాటు అయింది.

నీటి బావులకోసం రుణాలు తీసుకొని నీరు అందక అవస్థపడుతున్న కొందరు రైతు సమస్యలను శ్రీ కాకోడ్కర్ దృష్టికి తేగా, సమస్యల గుణదోషాలను బట్టి వాటిని సానుభూతితో పరిష్కరించగలమని ఆయన హామీ ఇచ్చారు.

భూగర్భ జలనిపుణులు బారంగోల్లో ఈ ప్రాం

26 న పాకిస్తాన్ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మాన చర్చ

ఇస్లామాబాద్, మే 20:

పాకిస్తాన్ నేషనల్ ఎసెంబ్లీ స్పీకర్ శ్రీ సయ్యద్ ఫఖ్రి ఇమాంకు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానాన్ని చర్చించడానికి యీ నెల 26 న ప్రత్యేకంగా సమావేశం కావాలని ప్రధాని శ్రీ జూనేజో పార్లమెంటును ఆదేశించారు.

శ్రీ ఇమాం తొలగింపును సమర్థిస్తూ 129 మంది సభ్యుల సంతకాలతో రెండు పిటిషన్లు అందినట్లు పార్లమెంటరీ వర్గాలు తెలిపాయి. మొత్తం 237 మంది సభ్యులుకల పార్లమెంటులో అధికార పాకిస్తాన్ ముస్లింలీగుకు అధిక్యత వుండటంవలన శ్రీ ఇమాం పదవి నిలవదని భావిస్తున్నారు.

ప్రధాని శ్రీ జూనేజోను పదవీచ్యుతిని చేసే లక్ష్యంతో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శ్రీ ఇమాం అంగీకరించడంతో యీ పరిస్థితి వచ్చింది.

దార్-ఎస్ సలామ్‌లో ప్రధాని రాజీవ్. సోనియా గాంధీలకు స్వాగతం పలుకుతున్న పాత చిత్రంలో టాంజానియా అధ్యక్షుడు అలీ హసన్ మిన్ యీ వున్నారు.

పద్య రూపంలో విలక్షణమైన నవల

భారతీయుని ఆంగ్ల రచనకు అమెరికాలో అపూర్వ ఆదరణ

కలకత్తాలో జన్మించిన ఒక భారతీయుడు రాసిన ఆంగ్లనవల అమెరికాలో గొప్పగా విజయం సంతరించింది. విక్రమ్‌సేత్ అనే 34 ఏళ్ళ ఈ యువ రచయిత రాస్ ప్రాబ్లిష్కో నేపథ్యంతో రాసిన "స్వర్ణద్వారం" (ది గోల్డెన్ గేట్) అనే ఈ తొలినవల అత్యంత ప్రాచుర్యం పొందింది. ప్రముఖ పత్రిక "న్యూస్‌వీక్"లో విమర్శకుడు పరాశరం "స్వర్ణద్వారం" నవలకు ఒక పేజీ సమీక్షను అంకితం చేశారు. "స్వర్ణద్వారం" నవలకు ఒక పైపి లాంటిది ఒకదాని వెంబడి ఒకటిగా జడగు ద్యాన్ని వంతలించజేసిన అంశం. ఇది పూర్తిగా పద్యరూపంలో వుండడం. ఈ నవలలోని అంశం, విషయ వస్తువు, పద్య పాదాలలో అవి విరంతరాయమైన అహోరాత్రాన్ని కలిగించాయని "న్యూస్‌వీక్"లో ఈ నవలను సమీక్షించిన విమర్శకుడు రేవిడ్ వీమన్ పేర్కొన్నాడు.

ఈ నవలను "ది న్యూ రిపబ్లిక్" మాగజైన్" కూడా ఎంతగానో శ్లాఘించింది. "ఇది అద్భుతంగా... విశిష్టంగా వున్నదని ఆ పత్రిక రాసింది. అక్స్‌ఫర్డ్‌లో విద్యనభ్యసించిన నవలా రచయిత విక్రమ్‌సేత్ ఒక టికెట్ యాత్రా గ్రంథాన్ని కూడా రచించాడు. అయన ఇప్పుడు కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీలో డాక్టరేట్ కోసం "చైనా ఆర్థిక గణాంక" విషయాలపై అధ్యయనం జరుపుతున్నాడు.

ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంటు టీచర్ల టెస్టు

హైదరాబాద్, మే 20:

పాఠశాలల్లో పని చేస్తున్న సెకండరీ ఎలిమెంటరీ హైయర్‌గ్రేడ్ టీచర్లకు, జూనియర్, స్కూల్ అసిస్టెంట్లకు ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంటు టెస్టు జూన్ 29 వ తేదీన జరుగుతుంది. ఉదయం 10 నుంచి 12.30 వరకు మొదటి పేపరు 2 నుండి 4.30 వరకు రెండో పేపరు పరీక్షలు ఉంటాయి. తక్కిన వివరాలు డి.ఇ.ఓ.లు చెబుతారు.

దొంగసాక్ష్యం చెప్పిన వ్యక్తికి రు.100 జరిమానా

కడప, మే 20

ఒక దొంగతనం కేసులో పోలీసుల తరఫున అబద్ధపు సాక్ష్యం చెప్పిన ఒక వ్యక్తికి, ప్రొద్దుటూరు రెండవ అదనపు ముసిఫ్ మేజిస్ట్రేటు శ్రీ శివప్రసాద్ రు. 100 జరిమానా విధించాడు. తప్పుడు సాక్ష్యం ప్రవేశపెట్టినందుకు, పోలీసు వారిపి గట్టిగా మందలించారు.

మైదుకూరులో ఒక స్త్రీ మేక నుండి బంగారు గొలుసు దొంగిలించాడని నేరారోపణ చేయబడ్డ వసల ఇజ్రాయిల్‌ను కోర్టు విడుదల చేసింది.

కోర్టు జరిపిన విచారణలో నిందితుని పోలీసు కథనం ప్రకారం చెప్పిన ప్రదేశంలో అరెస్టు చేయలేదని తేలిన కారణంగా, ఇజ్రాయిల్‌ను నిర్దోషిగా తీర్మానించి, పోలీసులు తప్పుడు కేసు బనాయించారని అభిప్రాయపడి అతనిని విడుదల చేస్తూ తీర్పు యిచ్చారు. (కం)

సబ్జ విత్తనాలు సిద్ధం

రాజంపేట, మే 20

అధిక దిగుబడి నిచ్చే విత్తనాలు కాలూకా గిడ్డంగుల్లో నిలువచేశామని రాజంపేట వ్యవసాయశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ బేగ్ చెప్పారు. సంకర జాతి మేలిరకం విత్తనాలుకూడా త్వరలోనే గిడ్డంగులకు చేరుతాయన్నారు. రైతులకు ఈ రెండురకాల సబ్జ విత్తనాలను గిడ్డంగులద్వారా సరఫరాచేయగలమన్నారు. (కం)

చిరుతపులి చంపివేత

విశాఖపట్నం, మే 20:

ఆర్మూడు మండలంలోని మురబిర్యాల-కొమ్మనాపల్లి గ్రామాల మధ్య ప్రాంతంలో ఒక చిరుతపులిని చంపివేసినట్లు మురబిర్యాల గ్రామసర్పంచ్ ఎమ్. గంగారెడ్డి తెలిపారు. చిరుతపై దాడి చేసే ప్రయత్నంలో దాని వంతా దెబ్బ తిన్న మురబిర్యాల గ్రామవాసి డి. దశరథమ ఆర్మూరు వైద్యశాలలో చేర్చినట్లు చిరుతపులి కళేబరాన్ని తమ్మర వల్లి రేంజిఫారెస్టు అధికారులకు స్వాధీనం చేసినట్లు శ్రీ గంగారెడ్డి తెలిపారు. (కం)

బ్రిటన్‌లో వలసపోతున్న ఖలిస్తాన్‌వాదులు

లండన్, మే 20

బ్రిటన్‌లో స్వతంత్ర ఖలిస్తాన్ ఉద్యమానికి ప్రాతినిధ్యం వహిస్తున్నామని ప్రకటించుకుంటున్న అనేక పిక్కు సంస్థలలో మౌనం నెలకొన్నది.

ఢిల్లీలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ హోవే జరిపిన సంభాషణలు, న్యూఢిల్లీ సందిలో కల్నల్ గడాఫీపై అమెరికాజేసిన దాడి యీ మౌనానికి కారణం కావచ్చు. ఏది ఏమైనా మార్చిలో బ్రిటిష్ ఎన్నికలు జేసిన సమావేశానికి వెళ్ళామని ఎవరూ అంగీకరించడానికి సిద్ధంగా లేరు.

మార్చి నెలాఖరులో కల్నల్ గడాఫీ సామ్రాజ్యవాది వ్యతిరేక సదస్సుఏర్పాటు చేశాడు. దీనిలో 500 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రతినిధులు వర్క్ షాపులో బ్రిటిష్ ఖలిస్తాన్ ఏర్పరచింది. ఈ ప్రతినిధులలో 40 మంది బ్రిటన్‌లోని నల్లజాతివారు, రాడికల్సు, మహిళా సంఘాల వారు వున్నారు.

వీరిలో లండన్‌లోని పీస్ పోరాటాల కార్యకర్త స్పార్టకస్, హక్కుల్లో సీపర్స్ అసోసియేషన్‌కు చెందిన రెవ్టర్ లూయిస్ సదస్సు లిబియన్ల సందర్శనకు విధులు అందించి పత్రికలకు అందించడం జరిగింది. ఆంతేకాక పాల్గొన్న వారిలో ప్రతి నలుగురిలో ముగ్గురు బ్రిటన్ నివాసులైన పిక్కు లేనని వారు తెలిపారు.

ఖలిస్తాన్ అధ్యక్షునిగా ప్రకటించుకుంటున్న జగజిత్‌సింగ్ చౌహాన్ మద్దతు దారులు కాదు యీ సదస్సుకు హాజరు కాలేదని తీవ్రంగా ఖండిస్తున్నారు.

ఈ సదస్సుకు హాజరైన వారిలో డాన్కాస్టర్‌లో నివసిస్తున్న పాకిస్తానీయుడు సుంకాత్ అన్వాసీ కూడా వున్నాడు. గత సంవత్సరం కొన్ని గ్రామాల వారి సమ్మె సమయంలో బొగ్గుగనుల కార్మికుల జాతీయ సంఘానికి లిబియా ప్రభుత్వానికి మధ్య సంబంధాలు నెలకొల్పినది యీ అన్వాసీనే, బ్రిటన్‌లోని అసియావారల వారికి అన్వాసీకి లిబియా ప్రభుత్వంతోకల సంబంధాలు తెలిసినవే.

1984లో డా॥ చౌహాన్ స్నేహితులు వామపక్ష పిక్కు వర్గాల ద్వారా అన్వాసీని కలుసుకున్నాడు. అయితే తరువాత యీ పిక్కు వర్గాలు వారినవకతతో తమకు సంబంధంలేదని, చౌహాన్‌కు, గడాఫీకి మధ్య తిరిగబాటికి కాము తంగీకరించడ లేదని ప్రకటించాయి. ఈ విషయాలను కూడా డా, చౌహాన్ కేంద్ర కార్యాలయం పర్వంద్యంగా ఖండించింది.

చౌహాన్ వర్గంకన్నా ఖలిస్తాన్ అంతర్జాతీయ యువజన సమాఖ్య కూడా లిబియాతో సంబంధాలు లేవని ఖండితంగా చెప్పింది. ఈ సమాఖ్యకు 40 దేశాలకు మద్దతుదారులు వున్నారు. 1984 లో లండన్‌వాసే ఖలిస్తాన్ ఏర్పరచి ఎస్పీర్ సింగ్ దీనిని నెలకొల్పాడు. భారతీయ అఖిల భారత పిక్కు విద్యార్థి సమాఖ్యతో తనకు నిరంతర సంబంధాలు వున్నాయని యీ సమాఖ్య ప్రకటించుకుంటూ వుంటుంది. ఈ సమాఖ్యకు 20 కాలాలు వుండటమేకాక గురుద్వారా కమిటీలో ప్రాబల్యం కూడా కలిగివుంది.

పంజాబ్ సమస్య సామాజిక కార్యక్రమమని, పిక్కులలో మత ధార్మికభావన సెలకొల్పటమే తమ లక్ష్యమని యీ సమాఖ్య తెలుపుతోంది. లిబియా సమావేశానికి కాము ప్రతినిధులను ఎవరిని పంపలేదని యీ సమాఖ్య ప్రకటించింది.

నేరస్థుల ఒప్పగింత ఏర్పాట్లు మరింత కట్టుదిట్టంగా అమలు జరుగుతాయని భారత ప్రభుత్వం ఆశించటంవల్ల యీ సమాఖ్య ఎక్కువగా విచారిస్తోంది. ప్రజాస్వామ్యంపై వైవిధ్యత జరిగిన సమయంలోనూ, ఆ తర్వాత కొద్దినెలల్లోనూ అలయంలో వున్న కొంతమంది ప్రస్తుతం యీ సమాఖ్య రక్షణలో యాక్కడవుండటమే యీ విచారానికి కారణం.

ఇంతకీ నేరస్థుల ఒప్పగింత విషయంలో రెండు విషయాలను విస్మరిస్తున్నాడు. ఆ రెండింటివల్ల ఉన్నతస్థాయి సమావేశాలు జరిగితగినవి హంగామా లేకుండానే శ్రీ రాజీవ్ కోరుకున్నది నెరవేరవచ్చు. ఒకటి యిప్పటికే బ్రిటన్‌కు భారతతో నేరస్థుల ఒప్పగింత ఒప్పందం వుంది. అయితే అనేక వక్రదృష్టి వివరణల వలన యీ ఒప్పందం దృఢంగా అమలు కావటంలేదు.

రెండవదే అతి ముఖ్యమైనది. గత నెల బ్రిటిష్ ప్రభుత్వం న్యాయవ్యవస్థపై ఒక శ్వేతపత్రాన్ని ప్రచురించింది. దాని వివరణలో నేరస్థుల ఒప్పగింత ప్రతిపాదనలు వున్నాయి. వాటి ప్రకారంవిదేశీప్రభుత్వాలు యాక్ట ముందు బ్రిటిష్ మేజిస్ట్రేటు కోర్టులలో మౌలిక నేరారోపణలను దఖలు చేయవలసిరంలేదు. కిర్టయా లప్పి అడ్‌హాక్ విధానంలో తీసుకుంటాడు.

ప్రస్తుతం నేరస్థుల ఒప్పగింతలో వున్న పెద్ద నిర్బంధం ఏమిటంటే నేరస్థుడిని తమదేశం తీసుకు వెళ్లకముందు తెలిపిన నేరాలకు అదనంగా యితర నేరాలపై విచారణ జరుపమని ఆయా ప్రభుత్వాలు నిర్బంధించాలి. ప్రస్తుత ప్రతిపాదనలలో యీ నిర్బంధాన్ని కూడా తొలగించాడు.

ఈ సదస్యలో బ్రిటన్‌లోని పిక్కు సంస్థలు యింతవరకూ ఖలిస్తాన్ ఉద్యమానికి కాము ప్రాతినిధ్యం వహిస్తున్నామని ప్రకటించుకున్నా, రాజకీయ "ఖలిస్తాన్"వల్ల మూగవోయినట్లున్నాయి.

నర్సిగౌడ్‌నుమంత్రివర్గంలో చేర్చినందుకుఅభినందనలు

కదిరి, మే 20

నర్సిగౌడ్‌ను మంత్రి వర్గంలో చేర్చి కదుపు ప్రాంతమయిన అనంతపురంజిల్లాకు ప్రాతినిధ్యం కల్పించినందుకు, కదిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కె. దిల్దార్ అలి కార్యదర్శి శ్రీ ప్రభాకర నాయుడు, పట్టుదల శ్రీ ఎ. విజయశేఖర్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడిన కులానికి ప్రాముఖ్యం ఇచ్చినందుకు హర్షం వెల్లడించారు.

ఇండ్లస్థలాలు పంపిణీ

కదిరి, మే 20

ముదిగుబ్బమండలంలోని కారేపల్లి పంకేపల్లి గ్రామాలలో 141 మంది బలహీనవర్గాలవారికి కదిరి ఎం.ఎల్.ఎ. శ్రీ సి. అబ్దుల్‌రసూల్ ఇండ్లస్థలాలు పంపిణీచేశారు. త్వరలో వక్కాగృహాలు కూడా నిర్మిస్తామని ఆయన హామీ యిచ్చారు. (కం)

బొంబాయిలో వర్షాలు

బొంబాయి, మే 20

బొంబాయి నగరంలోనూ, కొంకణ ప్రాంతాల్లోనూ రెండు రోజులు వర్షాలు పడ్డాయి. నగరంలో మామూలుగా వర్షాలు జూన్ 2వ వారం నుండి ఆరంభమవుతాయనీ, అయితే ఈసారి అంతకన్నాముందే వర్షాలు పడవచ్చని కొలాబా వాతావరణ కార్యాలయం తెలియచేసింది.

వివాహం

అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ సిహెచ్. గోపాలకృష్ణమూర్తి కుమార్తె చి.ల.సౌందర్యకు, ఆకేళ్ళ వెంకట ముద్రారావు కుమారుడు రాజేంద్రప్రసాద్‌కు విశాఖపట్నం జిల్లా బోడివరంలో వివాహం జరిగింది. (వి)

వనపర్తి సమితిలో అభివృద్ధి పనుల సమీక్ష

మహబూబ్‌నగర్, మే 20:

మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ వనపర్తి సమితి అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష సమావేశంలో పాల్గొని కదుపు సహాయక చర్యలు గ్రామీణ క్రాంతి పథం పనుల అమలు గురించి తెలుసుకున్నారు.

సమితి గ్రామాలలో రు. 33 వేలు ఖర్చయ్యే 73 పనులు క్రాంతి పథం క్రింద చేపట్టామని బీడీవో శ్రీ అబ్దుల్ హాద్ మంత్రికి చెప్పారు. విద్యుత్ కనెక్షన్లు 3350 యివ్వాలని లక్ష్యంగా నిర్ణయించగా 3525 సర్వీసు కనెక్షన్లు యిచ్చామని ఆ శాఖ డివిజనల్ అధికారి తెలిపారు. మహబూబ్‌నగర్, గద్వాలలకు త్వరలోనే నాలుగు గూడ్సు రైళ్లలో వరుల మేత వేయుతుందని గద్వాల వ్యవసాయ శాఖ అసిస్టెంటు డైరెక్టరు చెప్పారు.

వనపర్తి పట్టణ జనాభాకు అదనపు గ్యాలన్ల మంచినీరు అవసరం కాగా ప్రస్తుతం మూడువేల గ్యాలన్లు మాత్రమే సరఫరా అవుతున్నాయని మంత్రికి ఫిర్యాదు చేశారు.

సంఘాలు-ఎన్నికలు

పల్లవి ఆర్ట్ క్రియేట్స్, హైదరాబాద్ నూతన కార్యవర్గ సభ్యులు:

అధ్యక్షుడు: ఎస్. అశోక్. ఉపాధ్యక్షుడు: ఎ. లక్ష్మీదాస్. ప్రధాన కార్యదర్శి: జి. మల్లేశ్. సంయుక్త కార్యదర్శి: కె. టి. శ్యాగిరెడ్డి. అర్గనైజింగ్ కార్యదర్శి: జి. విజయకి. కల్చరల్ కార్యదర్శి: డి. రమేష్. కోశాధికారి: డి. పి. హెచ్. రామమూర్తి.

* * *

జాతీయ చలనచిత్ర మండలి అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ సినిమా కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ బి. మల్లికార్జున్ ఎన్నికయ్యారని, రాష్ట్ర శాసనసభ్యుల కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఆర్. నాయుడు తెలిపారు.

* * *

విర్మల్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు. అధ్యక్షుడు: అంకం రాములు. ఉపాధ్యక్షుడు: ఎ. ఎస్. ఎస్. అలీల్ హమద్, కార్యదర్శి: పత్తి శివప్రసాద్, సంయుక్త కార్యదర్శి: యం. గంగాధర్, అర్గనైజింగ్ కార్యదర్శి: యం. పోశెట్టి. కోశాధికారి: కె. శేఖర్.

* * *

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, బాన్సువాడ్ తాలూకా విభాగం నూతన కార్యవర్గ సభ్యులు. అధ్యక్షుడు: ఎ. హనుమంతు. ఉపాధ్యక్షులు: యం. లక్ష్మయ్య. పయ్యాడ్ నజీర్ అహ్మద్. యం. రాజేశ్వర్. కార్యదర్శి: కె. వాగిధూషణం. సంయుక్త కార్యదర్శులు: ప్రేమానందం. ఎ. భీమయ్య. ఆర్. ఎల్. నర్సింగరావు. జి. నారాయణ. ఆర్థిక కార్యదర్శి: ఎ. లక్ష్మయ్య. ఆర్థిక సహాయ కార్యదర్శి: ఇ. ప్రసాద్. అహ్మద్‌ఖాన్. (కం)

ఉల్లికల్లు రిజర్వాయర్ నిర్మాణానికి విజ్ఞప్తి

కాడిపత్రి, మే 20

కాడిపత్రి తాలూకాలో ఉల్లికల్లు రిజర్వాయర్ యాడికికాల్వల నిర్మాణంచేపట్టవస్తారైతే దాదాపు 50 వేల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కలుగుతుందని తాలూకా రైతు సంఘ అధ్యక్షుడు శ్రీ టి. ఓబుళ నారాయణరెడ్డి అన్నాడు.

ప్రస్తుతం తాలూకాలో 200 అడుగుల బోర్లు వేసినా నీరురావటం లేదని ఆయన చెప్పాడు. ఉల్లికల్లు రిజర్వాయర్ వలన 40 వేల ఎకరాలకు నీటి పారుదల ఏర్పడుతుందని, యాడికి కాల్వవలన 10 వేల ఎకరాలకు నీరు అందుతుందని శ్రీ రెడ్డి అన్నాడు. నీటికి రు.17 కోట్లు మాత్రమే ఖర్చు కాగలదని ఆయన చెప్పాడు.

ప్రభుత్వం యీ పథకాలను చేపట్టి రైతులను ఆదుకోవాలని శ్రీ రెడ్డి కోరాడు. (కం)

కలవకుంట్లలో అగ్ని ప్రమాదం: ఇద్దరి మృతి

బోడుమామిళ్ళ, మే 20

కలవకుంట్ల గ్రామంలో మహిళ వాడిలో బుధవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో రెండు యిళ్లు దగ్ధమైనాయి. ఈ ప్రమాదంలో యిద్దరు వృద్ధమహిళలు మరణించారు. దాదాపు రు. 2 లక్షల ఆస్తినష్టం సంభవించింది.

ఈ వాడలో వివాహం సందర్భంగా తెచ్చిన పెట్రోమాక్సు లైటు పగిలి మంటలు అంటుకుని యీ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. (కం)

కరీంనగర్ జిల్లాకు రు. 1.17 కోట్లు

కరీంనగర్, మే 20

కరీంనగర్ జిల్లాలో కదుపు విధుల క్రింద గతంలో మంజూరైన రు. 49 లక్షలు కాక మరో రు. 1.17 కోట్లు మంజూరైనట్లు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ రాజేశం గౌడ్ తెలిపారు.

జిల్లా ప్రజాపరిషత్ సంఘ సమావేశానంతరం విలేకరులు తెలుపుతూ శ్రీ గౌడ్ యీ విషయం చెప్పారు. చిన్ననీటి వనరులకు రు. 20.5 లక్షలు, పంచాయితీ రాజ్‌శాఖలో చిన్న నీటి పనులకు రు. 16లక్షలు, ఇతర పనులప్రారంభానికి రు. 8 లక్షలు, సామాజిక బావులకుగాను ఆర్థిక సహాయం రు. 4 లక్షలు, పెద్దూరు మండల సంఘానికి వ్యవసాయానికి రు. 4 లక్షలు, పట్టుపరిశ్రమకు రు. 36 లక్షలు, టోర్ బావులకు రు. 9 లక్షలు మంజూరు అయ్యాయి.

ఈ గొట్టపు బావులు వేయటంలో ప్రభుత్వానికి, బోర్లయజమానులకు అంగీకారం కుదరనందున 40 దరఖాస్తులను నిరాకరించి, సమితి ద్వారా వేయటానికి తీర్మానించారు. అయితే యీ బావులకు మీటర్లకు రు. 50 మాత్రమే చెల్లించాలి.

రాష్ట్రంలో యీ పద్ధతి యక్కడే మొదలైంది. ప్రభుత్వ ధనాన్ని దోచుకు తినాలనుచూసేవారి ప్రయత్నాలకు వమాండ లేమని, యీ పద్ధతిని త్వరలో రాష్ట్ర మంతటా అనువరిస్తామని శ్రీ రాజేశం గౌడ్ చెప్పారు. ఈ బావులకోసం ప్రజాపరిషత్ సంఘంలోఉపసంఘాన్ని నియమించినట్లు అయన తెలిపారు. ఈ సంఘంలో ఎం. పి. శ్రీ భూపతి, ఎం.ఎల్.ఏ. లు శ్రీయుతులు అనందరావు, రాంకిషన్‌రావు మల్లయ్య, సమితి అధ్యక్షులు శ్రీ రత్నాకరరావు, శ్రీ పాపారావు సభ్యులు.

చిన్ననీటి పారుదల పనులు

కరీంనగర్‌జిల్లాలో రు. 7.50 కోట్లతో అడు చిన్నతరహా నీటి పారుదల పనులు చేపట్టనున్నట్లు చిన్నతరహా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ హనుమంతరావు తెలిపారు.

తెల్లబాగుమీద రు 80లక్షల వ్యయంతో చిన్న ప్రాజెక్టు నిర్మిస్తామని దీనివలన 200 మంది పేద రైతులకు ప్రయోజనం చేకూరుతుందని శ్రీ రావు చెప్పారు. కోహెడ దగ్గర సింగరాయ ప్రాజెక్టు, పక్కబాగు ప్రాజెక్టు, జాటపల్లి ఎగువ ప్రాజెక్టులవలన 11500 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం ఏర్పడుతుందని అయన వెల్లడించారు. (కం)

హైదరాబాదులో ఇండో జపనీస్ అసోసియేషన్ల సమావేశం

హైదరాబాదు, మే 20

జపాన్ ఫౌండేషన్ దే సంబర్సరంగా యీ సంవత్సరం అక్టోబరు 2 వ తేదీన భారత, జపాన్ దేశాలలో ఇండో-జపనీస్ అసోసియేషన్ల సంయుక్త సమావేశం హైదరాబాద్‌లో జరుగుతుంది.

ఇండో-జపనీస్ ఫ్రెండ్‌షిప్ అర్గనైజేషన్ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో యీ సమావేశాలు జరుగుతాయి.

వ్యోమగాములకు రోదసిలో వ్యాయామం తప్పనిసరి!

సుదీర్ఘ రోదసి యాత్రలలో అధికంగా భారరహిత స్థితికి గురికావడం వల్ల వ్యోమగాముల కండరాలు క్షీణిస్తాయని, దీనిని నివారించాలంటే రోజువారీ యాత్రికులు అంతరిక్షంలో వ్యాయామం తప్పనిసరిగా చేయవలసి వుంటుందని కాలిఫోర్నియా యూనివర్సిటీ పరిశోధకులు పేర్కొన్నారు.

"గురుత్వాకర్షణ ప్రభావానికి, మానవ జాతి అవిర్భావానికి పరస్పర సంబంధం వున్నది. ఎప్పుడైతే గురుత్వాకర్షణ ప్రభావంలేని తప్పకొనిభారరహిత స్థితిలో ప్రవేశిస్తామో... అప్పుడు మన శారీరక వ్యవస్థ ఒక కొత్త మార్పుకు లోనవుతుంది..." అని కాలిఫోర్నియా యూనివర్సిటీ ఫిజియాలజిస్టు కెన్నెత్ బాల్డ్విన్ వివరించారు.

భారరహిత స్థితిలోవ్యోమగామి కండరాలు క్షీణించకుండా నివారించగల వ్యాయామ పద్ధతులను పరిశోధకులు రూపొందించారు. వీటిని "రెసిస్టెన్స్ ఎక్సర్‌సైజ్" లుగా పేర్కొంటున్నారు. ఈ వ్యాయామ పద్ధతులు "మయోసిన్" అనే మజిల్ ప్రోటీన్‌ను ఉత్పత్తి చేయడం ద్వారా కండరాలను కాపాడతాయి. వీటివల్ల భారరహితస్థితిలో ఎముకలు క్షీణించిపోకుండా కాపాడుతాయి.

ప్రధాని శ్రీ రాజీవ్ టాంజానియా పర్యటన సందర్భంగా దార్ ఎస్ సలాంలో అయనకు హృదయపూర్వక స్వాగతం లభించింది. శ్రీ రాజీవ్‌కు ఎడమ ప్రక్క టాంజానియా అధ్యక్షుడు శ్రీ అలి హసన్ మిన్యి వున్నారు.

భారతి

చందా వసూలు అవకాశం!

చందాదారుగా చేరండి!

ఆదా చేయండి రు 11 దాకా

ఏజెంటు ద్వారా భారతి సంవత్సరం చందా రు. 48.

పోస్టు ద్వారా అయితే భారతి సంవత్సరం చందా రు. 51.

కాని మీరు రు 40 ముందుగా ఒకేసారి చెల్లిస్తే మీకు ఒక సంవత్సరం పాటు భారతి అందుతుంది!

అంటే రు. 11 దాకా ఆదా చేసుకోవచ్చునన్న మాట!

సంవత్సర చందా మీ పేరు గాని, మీ అర్థరుతో గాని ఇతరులకు పంపి ప్రార్థన. ఏజెంటుకో గాని చెల్లించవద్దని మనవి.

ఈ క్రింది కూపనును నింపి డిమాండు డ్రాఫ్టుతో గాని, మనీ ఆర్డరుతో గాని జతపరచి పంపాలని మనవి.

మీరు ఉన్నచోట ఏజెంటు ఉంటే ఏజెంటు ద్వారా భారతి సరఫరా చెయ్యబడుతుంది.

ఏజెంటు లేకపోతే భారతి మీకు పోస్టులో అందుతుంది!

చందా మొత్తాన్ని ఇతరులకి ఇవ్వరాదు! నేరుగా ఆంధ్రపత్రికకో చెల్లించాలి!

రు. 40 చందా మొత్తాన్ని ఆంధ్రపత్రికకో (గాంధీనగర్, విజయవాడ)కి మని ఆర్డరు ద్వారాగాని, డిమాండు డ్రాఫ్టు ద్వారాగాని

భారతి

నేను "భారతి" మాస పత్రికకు చందాదారునిగా చేరదలుచుకున్నాను. చందా పైకము రు. 40 డి. డి./ఎం. ఒ. ద్వారా పంపుతున్నాను.

పేరు: _____

చిరునామా: _____

చందాదారుని సంతకం

నియోజకవర్గాన్ని నిర్లక్ష్యంచేయని అమితాబ్; ముఖ్యమంత్రికి టిట్ ఫర్ టాట్

అలహాబాద్, మే 20

లక్షలాదిమంది ప్రేక్షకుల హృదయాలలో "ఏంగ్రీ హీరో"గా స్థానంపంపాదించిన అమితాబ్‌బచ్చన్ అలహాబాద్ నియోజకవర్గంలోరామరామ ప్రాముఖ్యత సంపాదించుకుంటున్నాడు.

అలహాబాద్‌కు దూరంగా వున్న "సుజిని" గ్రామంలో పదేళ్ల విద్యార్థిని తన పాఠశాలముందు నిలబడిన అమితాబ్‌ను విస్మారిన కళ్ళతో, ప్రేమపూర్వకంగా చూస్తూ నిలబడిపోయింది. ఆయన ఎవరో తెలుసా అని అడిగితే "అమితాబ్ బచ్చన్" అని తక్కువ సమాధానం చెప్పింది ఆ బాలిక. "అది సరే ఆయన ఏ విధంగా ప్రఖ్యాతుడు?" అని అడుగగా "ఆయన మా నేత" అంది ఆ పిల్ల. ఆయన సినిమాల్లో కూడా నటిస్తాడుకదా అనగానే ఆ బాలిక "అవును' కానీ నేను ఆయన సినిమాలు చూడలేదు. ఆయన మా నాన్నను ఓటు అడగడానికి వచ్చినప్పుడు చూశాను" అని అజాబాబు యిచ్చింది.

ఒకప్పుడు అమితాబ్‌ను చూడటానికి విరగబడిన జనం యిప్పుడు పలకరించడం. యువతులు యిప్పుడు అమితాబ్ నడచే బాటలో తమ పేరి మమగుగులను పరిచడం లేదు. ఇప్పటికీ నటుడుగా కోట్లాదిమంది హృదయాలలో సుస్థిర స్థానంవున్న అమితాబ్‌కు రాజకీయ నాయకుడికి లభించే స్వాగతం మాత్రమే లభిస్తోంది.

ఆయనకు రాజకీయాలలో దిగటం లాభకరమూ, నష్టమూ కూడాను. ఎందుకంటే ఆయన నియోజకవర్గ ప్రజలు సినిమాలలోవలెనే తమ ప్రతినిధి తమ కోసం "అద్భుతాలు" చేయాలని కోడుకుంటూ వుంటారు. అది ఆయనకు చాలా యిబ్బంది లాభమేమిటంటే నటుడుగా అమితాబ్‌పొందిన ప్రాచుర్యం "పట్లి బాంబు"ను కొల్లగొట్టటం తథ్యం.

తను సంపాదించగలిగినదంతా సంపాదించుకునేదాకా సినిమాలలో నటించడం మానేసిన అమితాబ్ అటటున్నా ఆయనలోని రాజకీయవాది కొంత కాలం తెరమీద దర్శనమిస్తూంటేనే "అలహాబాద్ హీరో"గా నిలబడగలనని పాత చెప్పుకున్నట్లుంది.

అమితాబ్ ప్రతిరెండు నెలలకూఒక సారితన నియోజకవర్గాన్ని సందర్శించి ప్రతినిధిబృందాలను కలుసుకుని, సమస్యలను పరిష్కరించటానికి ప్రయత్నిస్తున్నారు. ఈప్రవర్తన ఆయన "హీరోధోరణి"కి కొంత దెబ్బగానే వుంది. అయితే ఆయన కృషికితగిన ప్రచారం లభించటంలేదు. ప్రచారయంత్రాంగాన్ని ఆయన నిర్మించుకోవలసివుంది.

వెనుక గోతులు

ఇదిలావుండగా అలహాబాద్ కాంగ్రెస్ (ఐ) పార్టీ చీలిపోయి వుంది. అసమ్మతివాదులు అమితాబ్‌కు వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు. కేంద్ర అర్థికమంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ పోదరుడు శ్రీ వంశీధర్ సింగ్ వివరగల అమితాబ్ రాజీనామా చేయాలనికూడా డిమాండ్ చేశారు. అమితాబ్ నియోజకవర్గంనుండి నిర్లక్ష్య వహిస్తున్నారని శ్రీ సింగ్ ఆరోపించారు.

మరొక మాజీ ఎం. ఎల్. ఎ కేంద్రమంత్రి రాజేంద్రకుమారి బాజ్‌పాయ్ కుమారుడు శ్రీ అశోక్ బాజ్‌పాయ్ కూడా తనకు పార్టీటిక్కెట్ నిరాకరించినందుకు కారాలు మిరియాలు నూరుతున్నాడు.

ఈమధ్య అమితాబ్ విద్యుత్తు సంస్థల కార్మిక ప్రాంతంలోర్యటించి కూడా కష్టపడ్డాడు. తన నియోజకవర్గానికి కానుకగా ఆయన సమర్పించిన మస్సు వాయుదూత్ తొలి ప్రయాణంలో తన తల్లికి స్థానం కల్పించటానికి యీ దర్శనం అవసరమైందని తెలిసింది.

తరువాత కలరా హాస్పిటల్ ప్రారంభోత్సవసమయంలో శ్రీ అశోక్ బాజ్‌పాయ్ కూడా వేదికపైకి రావటానికి ప్రయత్నించినవిలలైనాడు. ఇదిలావుండగా ఆయన తల్లి రాజేంద్రకుమారి బాజ్‌పాయ్ క్రమంతప్పకుండా అలహాబాదు నియోజకవర్గంలో పర్యటించి తన కుమారునికి మద్దతుకోసం ప్రచారం చేస్తున్నారని ఒక కాంగ్రెస(ఐ) కార్యకర్త తెలిపాడు.

నిర్మాణ్ ట్రస్ట్

బాజ్‌పాయ్, సింగ్‌ల వ్యవహారం యిలా వుండగా, స్థానిక పార్టీ కార్యకర్తలకు మరొక అసంతృప్తి రగులుతోంది. అమితాబ్ ఢిల్లీ నుండి తన మనుషులను తెచ్చి తమనెత్తిన దుద్దుతున్నారని వారి కోపం.

తన "కష్టార్జితా"న్ని విరాళంగా యిచ్చి అమితాబ్ "నిర్మాణ్ ట్రస్టు" నెలకొల్పారు. అలహాబాద్ సర్వేనుమ నెహ్రూ ట్రస్టును రద్దుచేసిన విషయం వీరు జ్ఞాపకం చేస్తున్నారు.

ఈ విరసన పట్ల వ్యాఖ్యానించటానికి అమితాబ్ నిరాకరించారు. వివిధ వర్గాలు, వ్యక్తుల విరాళాలతో నడపిన నెహ్రూ ట్రస్టు స్థాయికి నిర్మాణ్ ట్రస్టు లక్ష్యం. ఈ ట్రస్టు కాంగ్రెస్ (ఐ)కి పోటీ కాగలదని, తమ ప్రాముఖ్యం తగ్గిపోతుందని కార్యకర్తల భయం. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి పోటీగా భయార్థైందని భావించి శ్రీమతి ఇందిర ఒకప్పటి నెహ్రూ ట్రస్టు రద్దుచేయడానికి పూనుకోలేదు. ఏ విధమైన ధనాన్నివిరాళంగాస్వీకరించాడు, ఒకవేళ నిర్మాణ్ కాంగ్రెస్‌కు ప్రతిశక్తిగా రూపొందితే దానిని రద్దు చేసేస్తాను. పార్టీ హైకమాండ్ అలా భావిస్తే అది విదాకరమైనా నిర్మాణ్ మనిలివేస్తాను" అని అన్నాడు అమితాబ్.

ఏది ఎన్నికైనా యిప్పుడు ఎన్నికలు ప్రకటిస్తే చీలిపోయిన కాంగ్రెస్ (ఐ) అమితాబ్‌కే వత్తాసు పలుకుతుంది. ఆయనకే మనిచేస్తుంది. వారికి ఎప్పుడు ఏ మి చెయ్యాలో బాగా తెలుసు. అమితాబ్ శ్రీ రాజీవ్‌కు సన్నిహితుడు కావటమూ కొంత తోడ్పడుతుంది.

టిట్ ఫర్ టాట్

ఈమధ్య అమితాబ్ చేసిన ఉత్తర ప్రదేశ్ పర్యటనలో ప్రతిపెద్ద సభలో దగర ఒక రాష్ట్ర మంత్రి స్వాగతం చెప్పాడు.

అసలు వంగతి ఏమిటంటే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీవీర్ బహదూర్ సింగ్ పట్ల అమితాబ్ విముఖత క్రక్కుతున్నాడు. ఎందుకంటే అమితాబ్ లక్నోలో మూడు రోజులు బసచేసినా శ్రీ సింగ్‌ను కలుసుకోవటం కష్టమైపోయిందట. తరువాత శ్రీ సింగ్‌ను చూసినా ఆయన యిచ్చిన విందు ఆహ్వానాన్ని అమితాబ్ తిరస్కరించాడు. టిట్ ఫర్ టాట్.

తరువాత తన నియోజకవర్గానికి పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం పాదిందాడుఅమితాబ్, "రెండు నెలలలోనే వచ్చిన సొమ్ము అయిపోయింది. అదీ జిల్లా ప్రణాళిక రు 3 కోట్లకు మించిపోయి ఖర్చయింది" అని అన్నాడు అమితాబ్ బచ్చన్.

బొత్తిగా మొహమాటం మనిషి

అలహాబాద్‌కు కానేమి చేశాడో చెప్పుకోవటానికి అమితాబ్ చాలా యిబ్బంది పడుతున్నాడు మొహమాటం చేత.

బహిరంగసభలో ప్రసంగిస్తూ, తన కృషిని వివరించబోతే ఆయన చాలా యిబ్బంది పడుతున్నారని తెలిసిపోతోంది దూరంనుంచి చూసేవారికి కూడాను. అయితే రాజకీయాలలో స్వంత డబ్బా వాయించుకోవటం తప్పేట్టులేదని ఆయన తెలుసుకుంటున్నాడు. లేకపోతే ఆయనకు వ్యతిరేక ప్రచారం పెరిగిపోతోంది మరి!

"అలహాబాద్ ఎన్నడూ చూడనటువంటి రోడ్లు వేయిస్తాను అని జూన్ నాటికి పూర్తవుతాయి, నగరానికి రెండు వైపులానదులు పారుతున్నా నీటి కొరత ఏర్పడింది. దానిని పరిష్కరించటానికి ప్రయత్నిస్తున్నాడు. ...చిన్నప్పుడు నేను ఆల్బెడ్ హిచ్‌కాక్‌లో ఆడుకున్నాను. అది యిప్పుడు పాడుపడిపోతోంది. దానిని బాగుచేయిస్తాను "ఇలా సాగుతోంది అమితాబ్ ప్రసంగ ధోరణి.

గ్రామాలపట్ల శ్రద్ధ

అలహాబాద్ సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధ వహిస్తున్నట్లు కనిపిస్తున్నా అమితాబ్ తన నియోజకవర్గంలోని 70 శాతం ఓటర్లు నివసిస్తున్న గ్రామాల పట్లనే అధిక శ్రద్ధ చూపుతున్నాడు.

గ్రామాలలో మంచినీటి సమస్య అధికం. అమితాబ్ అక్కడ బోతి వంపులు నెలకొల్పాడు. ఆయన పొరపాటునే బారీనీటి పాడుదల పథకం పని ఆడుగుతోంది.

ఒక ప్రతిపక్ష కార్యకర్త యిలా అన్నాడు కోపంగా "గ్రామస్థులెవరైనా ఏది అడిగినా అమితాబ్ కాదనడు, వాళ్ళకోసం అన్నీ చేసిపెడతాడు."

విశ్వవిద్యాలయ విద్యార్థులు,ఎప్పటి నుంచో ప్రతిపక్షాలనూ సమర్థిస్తున్నవాడు కూడా అమితాబ్ ఇంద్రజాలంలో పడుతున్నాడు. అలాటివాడు ఓటర్లలో 30శాతం వున్నాడు.

మళ్ళీ ఎన్నికల సమయానికి అమితాబ్‌కు సుస్థిరస్థాయి కల్పించటానికి సన్నిహితులు కృషి చేస్తున్నారు సినిమాలలో హీరో ధోరణిలో కాకపోయినా ఆయన మన విజయం సాధించే అవకాశాలు చాలా కనిపిస్తున్నాయి.

ముఖ్యమంత్రి నిరంకుశులు; మంత్రులు అసమర్థులు

వరంగల్లు, మే 20:

ముఖ్యమంత్రి నిరంకుశ విధానం, మంత్రుల అసమర్థత, అభివృద్ధి కార్యక్రమాలలో పార్టీ రాజకీయ నాయకుల జోక్యంతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందని బి. జె. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ బందారు దత్తాత్రేయ విమర్శించారు.

ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులలో పార్టీ కార్యకర్తలను భాగస్వాములను చేయాలని తె. దే. ప్రభుత్వం కాంగ్రెస్(ఐ) ప్రభుత్వం కన్నా ఘోర తప్పిదం చేస్తోందని ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

వరంగల్లు, నెల్లూరు, మహబూబ్‌నగర్, కడపలలో పార్టీ కార్యకర్తలు అధికారులను తమ చెప్పుచేతలలో వుంచుకున్నారని ముఖ్యమంత్రి తె. దే. అధ్యక్షులు ఆదేశాలు లేకుండా అధికారులు పనులు చేయటం లేదని శ్రీ దత్తాత్రేయ ఆరోపించారు.

జిల్లా ప్రణాళికా బోర్డులలో సంఖ్యాధిక్యత నందున్నదీమాతో ప్రజలకు ఉపయోగపడని పనులను చేపడుతున్నారని, ఇష్టం కాకపోతదనే ఉద్దేశ్యంతో ప్రజా సమస్యలపట్ల విరసనతెలిపే హక్కును కాంట్రాక్టర్లకు యిచ్చిన పనులను కూడా అణచివేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజాప్రతినిధుల సూచనలను పట్టించుకోవటం లేదని ఆయన విరసన పూని ఆవేశంతో ఉపన్యాసాలిచ్చే ముఖ్యమంత్రి కొందరు మంత్రివర్గ సహచరులపై అవినీతి ఆరోపణలు స్పష్టంగా వెలుగులోకి వచ్చినా వారిని మంత్రివర్గం నుండి ఎందుకు తొలగించలేదని శ్రీ దత్తాత్రేయ ప్రశ్నించారు.

కడపు ప్రాంతాలలో పర్యటించిన ముఖ్యమంత్రి రాజకీయ ప్రయోజనాల కోసమే గిరిజన ప్రాంతాలలో పర్యటిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రధాన మంత్రి గిరిజన ప్రాంతాలలో పర్యటించినందువల్లనే శ్రీ రామారావుకూడా గిరిజన ప్రాంతాలలో పర్యటిస్తున్నారనేతప్ప గిరిజనులపై ప్రేమతో కాదనిఆయన అన్నారు.

గిరిజనాభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వం సమకూర్చిన నిధులలో 13 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారిదర వత్తకాలకు మళ్లించిందని శ్రీ దత్తాత్రేయ ఆరోపించారు.

గ్రామాలకు తరలిరండి

బి. జె. పి. కి ప్రజల మద్దతు సాధించే నిమిత్తం నెలరోజులపాటు గ్రామాలకు తరలిరండి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని శ్రీ దత్తాత్రేయ అన్నారు.

శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు రెండవదశ, పోతనపాడు ఎగువ కాలువ పథకం, కొడంగల్ ఖరీ పరిశ్రమల స్థాపనకోసం ఆందోళన సాగించే నిమిత్తం ప్రజలను సమీకరిస్తున్నారుని ఆయన వెల్లడించారు.

రాష్ట్ర బి. జె. పి. నాయకులు జట్టు జట్టుగా జిల్లాలోని అన్ని గ్రామాలకు వెళ్లి పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేస్తారని ఆయన వివరించారు. వర్ధన్నపేట, జనగాం, హనుమకొండలలో పదమూడు నిర్వహిస్తామని, చివరగా వరంగల్లునుండి కొనసనల వరకు ఆపెంబ్లీ మార్చ్‌ను నిర్వహిస్తామని శ్రీ దత్తాత్రేయ వివరించారు. (వి)

బ్రిటిష్ చిత్రానికి గోల్డెన్‌పామ్ అవార్డు

కాన్నెస్, మే 20:

39వ కాన్నస్ తలన చిత్రోత్సవాల్లో అత్యున్నతమైన స్వర్ణహస్తం (గోల్డన్ పామ్) అవార్డును బ్రిటిష్‌చిత్రం "ది మిషన్" కైవసం చేసుకున్నది.

ఉత్తమ నటనకు ఇచ్చే అవార్డు బ్రిటన్‌కు చెందిన బాబ్ హాస్కిన్స్‌కు, ఫ్రాన్స్‌కు చెందిన మైకేల్ బ్లాంక్‌కు లభించగా, ఉత్తమ నటికిచ్చే అవార్డు కూడా ఇద్దరికి లభించింది. 'రోసాలక్సెంబర్గ్'లో నటించిన బార్బరాసుకోవామ్‌కు "లవ్ మి టెండర్" అనే బ్రెజిల్ చిత్ర కథానాయక ఫెర్నాండా టొరెస్‌కు లభించింది.

"అప్టర్ అవర్స్" అనే అమెరికా చిత్ర దర్శకుడు మార్టిన్ స్కోర్సెసే ఉత్తమ దర్శకుడిగా ఎంపికయ్యాడు.

లక్కగాజులుచేసే 6 వేలమందినిపుణులు రోజువారీకూలీలుగామగ్గిపోతున్నదారుణం

యాదుల్‌పురా, మే 20

పాత నగరంలోని లాడ్‌బజార్‌లో అమ్మే రాళ్ళు పొదిగిన లక్కగాజులు ఎంతో పేరు పొందాయి. నగరానికి వచ్చే యాత్రికులు వాటిని ప్రత్యేక శ్రద్ధతో కొంటారు. నగరంలో ఈ గాజులు తయారు చేసేవారికి ప్రభుత్వం తగిన సహాయం అందించక పోవడం మూలాన ఈ గాజులు తయారు చేసేవారు దళారుల చేతిలో పడి ఎంతో నష్టపోతున్నారు.

దళారులు మాత్రం బాగా లాభాలు ఆర్జిస్తున్నారు. గాజులు తయారు చేసే దారావు ఆరువేల మందికి రోజువారీ తప్ప మరేమీ మిగలడంలేదు.

గాజులు తయారి నిపుణులంతా ఆర్థికంగా వెనుకబడిన వారేనని, వారికి పరైన ఆర్థిక సహాయం లభించడంలేదని గాజులు తయారుచేసే నిపుణుడు ఒకరు తెలిపారు.

గాజులు తయారుచేసే వారు గత్యంతరం లేక దళారులను ఆశ్రయించి వారివద్ద పని చేస్తున్నట్లు ఆయన తెలిపాడు. గాజులు తయారుచేసేందుకు ఉపయోగించే రాళ్లు (సెమిప్రెషస్ స్టోన్స్) బెల్జియం ఫ్రాన్స్, జపాన్ నుండి దిగుమతి అవుతాయని, వాటి కొనుగోలుకు లైసెన్సు నగరంలో కొంతమంది డబ్బున్న దళారులకే పరిమితమైనందున, సొంతగాజుల పరిశ్రమ పెట్టుకోలేపడానికిఅదికూడ ఒకకారణమని ఆయన తెలిపాడు.

కొనుగోళ్ళ లైసెన్సు ఇస్తే ప్రభుత్వం బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం అందించినట్లయితే దానికి జీవనోపాధిగా పెట్టుకొని ఆడుపేట కుటుంబాలకు దారి చూపించినట్లవుతుందని ఆంధ్రప్రదేశ్ జనతా గాజుల పరిశ్రమ అభివృద్ధి సంస్థ అధ్యక్షులు మంజూర్ అహ్మద్ తెలిపారు.

ఇదేకాకుండ పరిశ్రమ నెలకొల్పేందుకు లైసెన్సు తీయడానికిగాని బ్యాంకుల్లో రుణాలు సంపాదించ డానికిగాని ఆయా ఆఫీసుల్లో ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలశాఖ, పురపాలకశాఖ పేర్పుతూన్న ఇన్‌కమ్ టాక్సు ఆఫీసు, బ్యాంకు ఆఫీసుల చుట్టు తిరిగి తిరిగి లేనిగి పోయామని, ఆయా ఆఫీసుల్లో లేనిపోని నిబంధనలతో ఇబ్బందులను గురి చేస్తున్నారని, దాని మూలాన చాలా మంది సొంతగాజుల పరిశ్రమ పెట్టుకొనేందుకు వెనుకంజ వేస్తున్నారని ఆయన తెలిపారు.

పాత నగరంలో తయారైన ఈగాజులు మనదేశంలో కాకుండ సౌది అరేబియా, పాకిస్తాన్, కెనడా, దుబాయి, అమెరికా స్విట్జర్లాండు, మలేషియా, సింగపూర్, బహరాన్ని వ్యక్తం చేశారు. (కం)

రంగారెడ్డి గ్రామాల్లో బి.జె.పి. ప్రచారం

(ఆంధ్రపత్రికవార్తాప్రతినిధి)

హైదరాబాద్, మే 20

"గ్రామాలకు తరలండి" అనే కార్యక్రమం క్రింద హైదరాబాదు నగరం నుండి 150 మంది బిజెపిపార్టీ కార్యకర్తలు ఈనెల 21 వ తేదీన రంగారెడ్డి జిల్లాలోని గ్రామాలకు వెళుతున్నారు.

ఈ కార్యకర్తలంతా బృందాలుగా రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాలోని గ్రామాలలో పర్యటించి, అక్కడి ప్రజలతో సమావేశాలు పెంచుకొని, పార్టీ విధానాలను నెలరోజులపాటు ప్రచారం చేస్తారని బి.జె.పి నగరశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ జి. ఆర్. కడుబాకర్ తెలిపాడు.

దక్షిణ మండల సాంస్కృతిక కేంద్ర సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రసంగిస్తున్న దృశ్యం. తమిళనాడు గవర్నర్ శ్రీ ఎస్. ఎల్. ఖురానా, కేంద్ర సాంస్కృతిక మంత్రి శ్రీమతి కృష్ణసాహి చిత్రంలో ఉన్నారు.

జగత్‌కు ముఖ్యమంత్రి పదవా? గవర్నర్ పదవా?

న్యూఢిల్లీ, మే 20

కేంద్ర మంత్రివర్గంనుంచి శ్రీ భగవత్‌ను తప్పించడం సంచలనం కలిగించింది. ఆయనకు మరోశాఖ యిచ్చివుండాల్సింది. తప్పించడంకూడా మరింత హుందాగాచేసి వుంటే బాగుండేది.

ఆఫ్రికా పర్యటనలో ప్రధానమంత్రి వెంట ఆయన వెళ్ళారని వార్తలు వెలువడ్డాక అసలు ఆయనను మంత్రివర్గం నుంచే తప్పించారన్నవార్త అందరినీ కుదిపేంది. ఇంతకూ శ్రీ భగవత్ ఏమైనా నేరం చేశారా? ఏదయినా లోపం తనుపించిందా?

శ్రీ భగవత్‌కు వ్యతిరేకంగా ఒకవర్గం పనిచేసినట్లు తెలిసింది. వీహార్‌లో అంతఃకలహాలు ఎక్కువ. వీహార్‌లో భగవత్ సహచరుడు, చిన్నవాడు అయిన సీతారాం కేసరికి ఈయనకు పడలేదు. కేసరి ఆ. కా. కాం. పంపు కార్యనిర్వాహకవర్గంలోవున్నాడు. పైగా యిటీవల పైకివస్తున్న శ్రీ రమేశ్ భండారితో పరిచయం పెరిగింది. ఇద్దరికీ భగవత్ అంటే గిట్టలేదు. పరిస్థితి తీవ్రస్థాయికి చేరుకున్నది. భగవత్ ట్రిపోలి పర్యటనను వారు వ్యతిరేకించారు.

శ్రీ రాజీవ్ తప్పనిసరి పరిస్థితులలో శ్రీ భగవత్‌ను తప్పించినట్లు కనుపిస్తున్నది. ఆయనకు వేరే పదవి యివ్వాలన్న ఆలోచనకూడా కలిగింది. వీహార్ ముఖ్యమంత్రిత్వం యిచ్చే అవకాశం వున్నది. ఎందుకంటే అన్ని కులాలవారికి భగవత్ ఆమోదయోగ్యుడే. విదేశాంగ శాఖనుంచి అర్థాన్నంగా తొలగించడం వారెవరికీ నచ్చలేదు. వీహార్ ప్రస్తుత ముఖ్యమంత్రి ఎక్కువకాలం వుండకపోవచ్చు. అర్జున్ సింగ్ హత్యలు జరియన్ లాలాబాగ్ దురంతాలతో పోల్చుతున్నారు.

ముఖ్యమంత్రి పదవి భగవత్‌కు ఇవ్వని పక్షంలో ఎక్కడయినా గవర్నరు పదవి ఇవ్వవచ్చు. రాయదారి పదవి ఆయనకు ఇష్టంలేదు. ఇంతకూ ఆయన తనకు జరిగిన అన్యాయం గురించి నోరుమెదపడం అంతా కర్మఫలం అనే ధోరణిలోవుండే శ్రీ అడ్వాణ్ నెహ్రూ యిత్ర తన వని విశాల సనాతన హిందూ గృహిణి మనస్తత్వం అయినది.

శ్రీ భగవత్ అమెరికా అనుకూలుడనే ప్రచారం సాగింది. శ్రీ రాజీవ్ అమెరికా యాత్ర అనంతరం ఇది తెలిసింది. అక్కడ రూపొందించిన కార్యక్రమాలు భగవత్ అమలుపరచేవారు.

ఇంతకూ రాజీవ్ అనుమతి తీసుకున్న నిదనే ట్రిపోలి వెళ్ళారా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఇకపోతే యిటీవలి శాఖలవుపసర్వీభజన, మంత్రివర్గ విస్తరణలో కాశ్మీరుకు, పంజాబ్‌కు స్థానం లభించింది. పంజాబ్ విషయంలో ధిలాన్ లేదా ఛాటియాకు రావచ్చుననుకున్నాడు. కాని సిక్కు నుచేద్చుకోవడం ప్రస్తుతం మంచిదని రాజీవ్ భావించారు. బూటాసింగ్‌ను హోంశాఖ నుంచి వ్యవసాయశాఖకు మార్చడం మరో ఆశ్చర్యం కలిగించింది.

అయితే ఈ మార్పుకు అర్థంవున్నది. తంతంగా సాగించవచ్చు. హోంశాఖలో అంతరంగిన భద్రత చాలా ముఖ్యమయినది. హోంనుంచి ఇంకా కొన్ని వ్యవహారాలు ఇదివరకే సంక్షేమశాఖకు మార్చాడు. దానికి శ్రీమతి రాజేంద్రకుమారి బాజ్‌పాయ్ అధ్యక్షం వహిస్తున్నారు. వీటిలో షెడ్యూల్డు కులాలు, తెగలు, మైనారిటీలు చేరివున్నాయి.

బస్‌షెల్టర్ కోసం వినతి

యాకుత్‌పుర, మే 20

మాదన్నపేట్ నుండి కోటికి వెళ్లే 106 నెంబర్ బస్సు రూట్లో మాదన్నపేట్ కాలనీవద్ద బస్సు షెల్టర్ లేక ప్రయాణీకులు ఎండకి ఎండి, వానకు తడుస్తూ బాధ పడుతున్నారు. మాదన్నపేట్ కాలనీవద్ద బస్సు షెల్టర్ వేసి ప్రయాణీకులకు తగు సౌకర్యం చేకూర్చాలని వందలాది అధికారులకు స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. (కం)

రేపే విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం!

రేపటి నుండి ఆదివారం వరకు రోజు 4 ఆటలు

గమనిక:-హీరో, నిర్మాత అయిన శ్రీ మోహన్‌బాబుగారు 22వ తారీఖు జంట నగరాలలోని ఈ చిత్ర ప్రదర్శన శాలలను దర్శింపగలరు. 23 వ తారీఖు వరంగల్, హనుమకొండ, ఖమ్మంలలోని ప్రదర్శన శాలలను దర్శింపగలరు:



దీపక్ ఎ/సి-హైదరాబాదు 11-00	మీరా ఎ/సి-కైరతాబాదు 2-15 6-00	శోభన ఎ/సి-బాలానగర్ 9-00
వెంకటాద్రి ఎ/సి-దిల్‌సుక్‌నగర్ 11-45 3-00 6-45 9-45	శీష్‌మహల్ అమీర్‌పేట	
ప్రభాత్ 70ఎంఎం ఎ/సి-హైదరాబాదు రోజు కు. 1-30 గం.కు	చిత్రాంజలి సికిందరాబాదు 12-00 3-00 6-45 9-45	
రాధిక ఎ/సి-వరంగల్	శ్రీదేవి ఎ/సి-హనుమకొండ	రాఘవమహల్ ఖమ్మం

— సీతిమ ఫిలిం

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 236992, 235867.

23 వ తేది శుక్రవారం విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

శుక్రవారం, శనివారం, ఆదివారం రోజు 4 ఆటలు

సంధ్య 35m m ఎ/సి-హైదరాబాదు	ప్రశాంత్ ఎ/సి-సికిందరాబాదు	మీరా డీలక్స్ కైరతాబాదు
సురేష్ 70mm ఎ/సి-సికాఫల్‌మండి	కోణార్క్ 70mm ఎ/సి-దిల్‌సుక్‌నగర్	సత్యం 70mm ఎ/సి-అమీర్‌పేట
రామ్ థియేటర్ ఎ/సి-లాలాపేట	వెంకటేశ్వర పటాన్‌చెరు	
విక్రాంతి ఎ/సి-జాంబాగ్	జ్యోతి ఎ/సి-రామచంద్రాపురం	కుమార్ 70mm ఎ/సి-కాచిగూడ రోజు 2 ఆటలు
సునీల్ ఎ/సి-వరంగల్లు	వెంకట్రామ ఎ/సి-వరంగల్లు	అశోక్ ఎ/సి-హన్మకొండ
కిన్నెరసాని ఖమ్మం	నటరాజ్ డీలక్స్ బేగంపేట	

అడ్వాన్స్ బుకింగ్: సంధ్య 35 ఎంఎం నందు నుండి ఉ. 11 గం. నుండి 1 గం. వరకు, సా. 4 నుండి 5 గం. వరకు — శ్రీ నవనవల్ ఆర్ట్ పిక్చర్స్.